తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
21 Glorious years
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
విజయవాడ
fb.com/vaartha



PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-1-2018 ఆదివారం సంపుటి :23 సంచిక : 337 పేజీలు :12 వెల : 6.00





సిబిఐ ప్రత్యేక కోర్టుకు లాలూ యాదవ్‌ను హాజరుపరచిన దృశ్యం

# లాలూకు జైలు మూడున్నరేళ్లు

## రూ.5లక్షల జరిమానా

### దాణా స్కాంలో శిక్షలు నిర్ధారించిన సిబిఐ ప్రత్యేక కోర్టు, కేసులో మిగిలిన నిందితులకూ అదే శిక్ష

**రాంచి,జనవరి 6:** దాణా కుంభకోణం కేసులో ఆర్‌జెడి అధినేత మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్‌కు సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం మూడున్నరేళ్ల జైలుశిక్ష, ఐదు లక్షల జరిమానావిధించింది. సిబిఐ ప్రత్యేకోర్టు న్యాయమూర్తి శివ్‌పాల్‌సింగ్ ఎంత మొత్తం శిక్ష వేయాలన్న అంశంపై ఇరుపక్షాలనుంచి వచ్చిన వాదనలను విన్నతర్వాత కేసును డిసెంబరు 23వ తేదీ నుంచి జనవరి 5వ

≫2

# దుర్గమ్మగుడిలో తాంత్రిక పూజలపై సమగ్ర విచారణ

## ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



దేవాదాయ శాఖ కమిషనర్ అనురాధ



బదలీ అయిన ఇఒ సూర్యకుమారి

**విజయవాడ (ఇంద్రకీలాద్రి) జనవరి 6, ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగించిన విజయవాడ కనక దుర్గమ్మగుడిలో జరిగిన తాంత్రిక పూజల వ్యవహారంపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించి ఈ సంఘటనలో పాలనా వైఫల్యాన్ని గుర్తించిన ప్రభుత్వం ఇఓ సూర్యకుమారిపై బదలీవేటు వేసింది. ఆమెను విధులనుండి తొలగించి ఆ బాధ్యతలను దేవాదాయ శాఖ కమిషనర్ అనురాధకు ప్రభుత్వం అప్పగించింది. ఈ సంఘటనపై తిరిగి మళ్ళీ సమగ్ర విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ఘటనపై దేవాదాయ శాఖ, పోలీస్ శాఖలు శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తమ నివేదికలను సమర్పించారు. దేవాలయంలో ఆలయ సాంప్రదాయాలు, విధానాలకు విరుద్ధంగా సంబంధం లేని బయటివ్యక్తులు ఆలయంలోకి ప్రవేశించారని, ఈ వ్యవహారంలో పాలనా వైఫల్యం నెలకొందని నివేదికల ఆధారంగా గుర్తించిన అనంతరం ఆలయ ఇఓ ఏ సూర్యకుమారిపై చర్యలు తీసుకున్నారు.పాలనా లోపంతో పాటు బయటి వ్యక్తులు ఆలయంలోకి ప్రవేశించడం సాంప్రదాయానికి విరుద్ధమని , ఈ మేరకు ఈఓ సూర్యకుమారిని బదిలీ చేశామని ఆశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ప్రకటించారు. బయటి వ్యక్తులు ఆలయంలోకి ప్రవేశించిన సంఘటనపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహంతో వున్నారని, దీనిపై పూర్తి స్థాయి విచారణ తిరిగి సమగ్రంగా చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి తెలిపారు. ఈ మేరకు ఇంకా విచారణ కొనసాగుతుందని ఆయన తెలిపారు.

శనివారం సాయంత్రం విజయవాడలోని సిఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న నగర పోలీస్ కమీషనర్ తమ శాఖ నిర్వహించిన విచారణ నివేదికను తొలుత సమర్పించారు. అనంతరం ప్రభుత్వం నియమించిన నిజనిర్ధారణ కమిటీ చేపట్టిన విచారణ నివేదికను ఆ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, శాఖ కమిషనర్ అనురాధ శాఖా పరంగా నిర్వహించిన నివేదికను ముఖ్యమంత్రికి అందజేశారు. దీనిపై సిఎం వేర్వేరుగా రెండు శాఖలతో సమావేశమై వారు అందజేసిన నివేదికలోని అంశాలను, వాస్తవ పరిస్థితులను వారితో చర్చించారు. వాస్తవాలను తెలుసుకుని దుర్గగుడిలో తాంత్రిక పూజలు జరిగాయా, జరగలేదా అనే విషయాన్ని

≫2



## ఇఒ సూర్యకుమారిపై బదలీ వేటు

## కమిషనర్ అనురాధకు ఇన్‌చార్జి బాధ్యతలు

## బయటి వ్యక్తులు ఆలయంలోకి ప్రవేశంపై సిఎం ఆగ్రహం

## ముఖ్యమంత్రికి నివేదిక సమర్పించిన నిజనిర్ధారణ కమిటీ

# ఎల్లాయ్ పరిశ్రమలో బాయిలర్ పేలుడు ఇద్దరు మృతి

## మరో 7గురికి తీవ్రగాయాలు

**గన్నవరం(కృష్ణా), జనవరి 6, ప్రభాతవార్త :** ఎల్లాయ్ పరిశ్రమలో బాయిలర్ పేలి ఇరువురు మృతి చెందగా, మరో 6గురు తీవ్రంగా గాయపడిన సఘంటన కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, సూరంపల్లి గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం సూరంపల్లి గ్రామపరిధిలోని ఎలీప్ పారిశ్రామిక వాడలో గల జిఎస్.ఎల్లాయిస్ పరిశ్రమలో శనివారంరాత్రి అకస్మాత్తుగా బాయిలర్ ఉష్ణోగ్రత పెరిగిపోవటంతో ఒక్కసారిగా పేలిపోయింది.



ప్రమాదానికి కారణమైన బాయిలర్

దీంతో బాయిలర్‌లోని వేడిగా ఉన్న ద్రవఖనిజం వెదచల్లబడి కార్మికులపై పడింది. ప్రమాద సమయంలో బాయిలర్ సమీపంలో పనులు చేస్తున్న 9మంది కార్మికులపె

≫2



శనివారం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ నూతన భవన సముదాయాల ప్రారంభసభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# విద్యాహబ్‌గా రాష్ట్రం

## ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి

## మార్చి నాటికి ఒడిఎఫ్ రాష్ట్రంగా తయారు చేస్తాం

## విఎస్‌యు అభివృద్ధికి రూ.50 కోట్లు

### పేదరిక నిర్మూలనకు శాశ్వత పరిష్కారం విద్య: సిఎంచంద్రబాబు

**నెల్లూరు(వెంకటాచలం), జనవరి 6 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి కృష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అందుకు రాష్ట్రాన్ని విద్యాహబ్‌గా తయారు చేయటానికి కృషి చేస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయడు తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని కాకుటూరు వద్ద నూతనంగా 26కోట్ల రూపాయలతో నిర్మించిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ నూతన భవన సముదాయాలను శనివారం ఆయన ప్రారంభించారు. పిల్లలు కూడా వినూత్నంగా అలోచనలు చేస్తున్నారు.అలోచననలు ఏఒక్కరికో పరిమితం కాదని సాంకేతికను వినియోగించు కుంటున్న విద్యార్థులు ప్రొఫెసర్‌లు,

≫2

# అధికారులపై అట్రాసిటీ కేసు



కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

## ఎ-1గా సాంఘిక సంక్షేమశాఖ డిడి, ఎ-2గా జిల్లా కలెక్టర్

## పరిహారం చెల్లింపులో తీవ్ర జాప్యం

## డిడి సెక్షన్లు మార్చారన్న ఆరోపణ

## కోర్టును ఆశ్రయించిన యువతి

## ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక కోర్టు ఆదేశాలతో కేసు

**ప్రభాతవార్త ప్రతినిధి, విశాఖపట్నం:** ఓ గిరిజన మహిళ తాను మోసపోయానని తనకు ఆర్థిక సాయం అందించమంటూ కోరిన ఆర్జిపై సాంఘిక సంక్షేమశాఖ డీడీ నిర్లక్ష్యంగా, బాధ్యతా రాహిత్యంగా కొన్ని సెక్షన్లను మార్చుచేసి ఎక్కువ మొత్తంలో రావల్సిన సొమ్మును కేవలం 35వేల రూపాయలకు కుదించి వేయడంతో ఆ ఫైలుకు సంబంధించి జిల్లా కలెక్టర్ కూడా పర్యవేక్షన చేయకుండా సంతకం చేయడంతో ఇద్దరు ఉన్నతస్థాయి అధికారుల మెడకు ఉచ్చు బిగిసింది. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు ఆదేశానుసారం ఎంవిపీ జోన్ పోలీసులు సాంఘీక సంక్షేమ శాఖ డీడీ రమణమూర్తి, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌పై ఎట్రాసిటీ కేసును నమోదు చేశారు. దీనికి సంబంధించి పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఎ-1 డివి రమణమూర్తి, ఏ-2గా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను చేర్చడం జరిగిందన్నారు. దళిత, గిరిజన యువతులు ఏదైనా సంఘటనలో మోసగించబడితే వారికి తక్షణ ఆర్థికసాయం కింద కేవలం మూడు రోజుల్లోనే ఆర్థిక చేయూత లభిస్తుంది. ఈ క్రమంలోనే మోసపోయిన యువతి ప్రేమ పేరిట ఓ వ్యక్తి తనను మోసగించాడని ఎంవీపీ పోలీసు స్టేషన్‌లో 2016లో ఫిర్యాదు చేసింది. ఇందులో భాగంగానే ఆమె ఆర్థికసాయం కోసం సాంఘీక సంక్షేమ శాఖకు ఆర్జీ పెట్టుకుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆమెకు 3.75లక్షల రూపాయలు అందాల్సి ఉంది. సాంఘీక సంక్షేమశాఖ డీడీ డివి రమణమూర్తి, ఫైలును తారు మారు చేసి కేవలం 25వేల రూపాయలు అందేవిధంగా సెక్షన్లను మార్పుచేసి ఆ ఫైలును కలెక్టర్‌కు పంపారు. ఇతర శాఖల నుంచి

≫2



సోషల్ వెల్ఫేర్ డిడి రమణమూర్తి

# తాంత్రిక పూజలు వాస్తవమే: రఘువీరా

**విజయవాడ (ఇంద్రకీలాద్రి), జనవరి 6, ప్రభాతవార్త** దుర్గమ్మ ఆలయంలో డిసెంబర్ 26న అర్ధరాత్రి పూజలు జరిగాయని, వాటిపై బుకాయింపులకు పాల్పడవద్దని జరిగిన అర్ధరాత్రి పూజల వ్యవహారంపై పాలక మండలి నోరు విప్పకూడదని టిడిపి నేతలు హుకుం జారి చేయడం భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు రఘువీరా రెడ్డి ఆరోపిం చారు. జరిగిన ఘటనలో బాధ్యులుగా ఆరోపిస్తున్న ఐఏఎస్ స్థాయి అధికారిపై అసిస్టెంట్ కమీషనర్ విచారణ జరపడం ఏమిటని ఆయన నిలదీశారు. ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. శనివారం ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తులసీ రెడ్డితో కలిసి దుర్గమ్మ ఆలయంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా తెలుగుదేశం ప్రభుత్వం, దేవాదాయ శాఖలు ఎవరిపై చర్యలు తీసుకుంటా

≫2

# గ్రామాలకు 10 స్టార్ రేటింగ్



## రు.6216కోట్లతో మౌలిక సదుపాయాలు

## పల్లెటూరిసేవే పరమాత్మసేవ: మంత్రి లోకేష్

**విజయవాడ సిటీ, జనవరి 6, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి 10 స్టార్ రేటింగ్ ఇవ్వబోతున్నామని రాష్ట్ర ఐటి, పంచాయతీరాజ్‌శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంత్రి శనివారం ప్రజలకు బహిరంగ లేఖ రాసారు. ఈ లేఖలో మంత్రి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. గ్రామాల్లో ప్రతింటికి మరుగుదొడ్డి, విద్యుత్ కనెక్షన్, గ్యాస్ కనెక్షన్, కుళాయి ద్వారా తాగునీరు, డంప్‌యార్డు, రోడ్ల నిర్మాణం, ఫైబర్ నెట్, రు.10వేల ఆదాయం, అందరికి విద్య అనుబంధ విషయాలు, ఆరోగ్యం, పౌష్టికాహారం అనే పది అంశాలపై ప్లాటినం, గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ రేటింగ్ ఇస్తామన్నారు. 2022 నాటికి అన్ని గ్రామాలకు 10స్టార్ రేటింగ్ ఇచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని మంత్రి వివరించారు. మిషన్ అంత్యోదయద్వారా మన రాష్ట్రంలో 33 గ్రామాలు ఉత్తమ గ్రామాలుగా నిలిచాయని గుర్తు చేశారు. 11 స్కోచ్ అవార్డులు పంచాయితీరాజ్ శాఖ కైవసం చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. పల్లెటూరికి సేవచేస్తే పరమాత్ముడికి సేవచేసినట్లేనని మంత్రి అన్నారు. నైపుణంతో సంబంధంలేకుండా ఒక కుటుంబానికి ఏడాదికి 100 రోజుల పనిని కల్పించడమే కాక వారికి సుస్థిర ఆస్తులను ఏర్పాటు చేసి, స్థిర ఆదాయం కల్పించడమే తమ లక్ష్యమన్నారు. దేశానికే ఆదర్శంగా నిలబడి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, నీటి బడ్జెట్, నీటి పారుదల, గ్రీన్ కవర్ వంటి పనులు చేపట్టామన్నారు.

**గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనలో ముందంజ:** గత మూడున్నరేళ్లలో గ్రామ పంచాయితీలను అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్ర విభజన తరువాత గ్రామాల్లో గణనీయమైన అభివృద్ధిని చేశామన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి మొత్తం రు.129.9 కోట్లతో 1628 సొంత భవనాలు నిర్మించాం. ప్రతి గ్రామంలో ఒక ఆధునిక వసతి భవనం నిర్మిస్తున్నామన్నారు. 2014-15 నుండి ఇప్పటివరకు రు.70.45కోట్లతో 4,138 కేంద్రాలను స్త్రీశిశు సంక్షేమశాఖ అనుసంధానించి, రు.38.65 కోట్లతో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంతభవనాలు నిర్మించి దేశంలోనే ముందున్నాం. రు.3,314.5 కోట్ల ఉపాధి హామీ నిధులతో 14,143 కిలీమీటర్ల రోడ్ల నిర్మాణం చేశామన్నారు. 2019కి అన్ని గ్రామాల్లో సిసి రోడ్లను పూర్తి చేయాలనేది లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. 157 గ్రామాల్లో రు.594 కోట్లతో 2,376 కిలీమీటర్ల భూగర్భ డ్రైనేజ్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2018 నాటికి 12,918పంచాయితీల్లో 30 లక్షల ఎల్ఇడి బల్బులు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. 2019 నాటికి అన్ని గ్రామాల్లో వర్మీకంపోస్టు కేంద్రాలు ఏర్పాటు చేసి తద్వారా రు.300 కోట్ల ఆదాయాన్ని గ్రామ పంచాయితీలకు కల్పించాలని లక్ష్యం పెట్టుకుని మరో 4002 కేంద్రాల నిర్మాణాన్ని రు.35.49 కోట్లతో చేపడుతున్నామన్నారు. 2018 నాటికి బహిరంగ మల, మూత్ర రహిత రాష్ట్రంగా ప్రకటించనున్న రాష్ట్రంలో రు.3,200 కోట్లతో 27లక్షల మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టామన్నారు.



## నేటి నుంచే పులికాట్ తీరంలో ఫ్లెమింగో ఫెస్టివల్

**తడ, జనవరి 6 ప్రభాతవార్త:** పులికాట్ సరస్సు తీరంలో ఫ్లెమింగో ఫెస్టివల్-2018కు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం ఉదయం ఈ ఫ్లెమింగో ఫెస్టివల్‌ను నలుగురు రాష్ట్రమంత్రులు ప్రారంభించనున్నారు. 2001 నుంచి ఫ్లెమింగో ఫెస్టివల్ పేరుతో పక్షుల పండుగ జరుపుతున్నారు. ఆంధ్రా, తమిళనాడు రాష్ట్రాల్లో విస్తరించిన పులికాట్ సరస్సు, ఆ సమీపంలోని నేలపట్టు చెరువులకు ప్రతి శీతాకాలంలోను వేలసంఖ్యలో స్వదేశీ, విదేశీ విహంగాలు వలస వస్తున్నాయి. ఈ పక్షుల వీక్షణతో పాటు పులికాట్ సరస్సు ప్రాధాన్యత ప్రపంచానికి తెలియజేయడానికి ఫ్లెమింగో పేరుతో పండగ జరుపుతున్నారు. ప్రారంభంలో ఇది స్థానిక పండగే అయినప్పటికీ క్రమంగా విస్తృత ప్రచారం రావడంతో రాష్ట్రపండుగగా గుర్తించారు.

# అధికారులపై అట్రాసిటీ కేసు

>> వచ్చే ఫైళ్లను క్షుణ పరిశీలన చేసి రెవెన్యూలోని కిందిస్థాయి అధికారులు ఆఫైలును సంతకం కోసం కలెక్టర్‌కు పంపిస్తారు. ఆఫైలుపై జిల్లా కలెక్టర్ సంతకం చేయడంతో సదరు యువతి తనకు న్యాయం జరగలేదని నష్టపరిహారం చెల్లించడంలో జాప్యం చేశారంటూ ఆమె ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టును ఆశ్రయించింది. విచారణ అనంతరం బాధ్యులైన అధికారులపై కేసు నమోదుచేయమంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎంవీపీ పోలీసులు రెండు రోజుల కిందట సాంఘీక సంక్షేమశాఖ డిడిపైన, జిల్లా కలెక్టర్‌పై కేసు నమోదు చేశారు. న్యాయస్థానంపై పూర్తి గౌరవం

## దరఖాస్తును ఎక్కడ ఆలస్యం చేయలేదు: 3 లక్షల 50 వేలు సొమ్ము ఆమె ఖాతాలో జమ : కలెక్టర్

**విశాఖపట్నం, జనవరి 6,ప్రభాతవార్త:** న్యాయస్థానంపై పూర్తి గౌరవం వుందని, ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసుల విషయంలో ఎప్పటికప్పుడు సరైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. జిల్లా విజిలెన్సు అండ్ మానటరింగ్ కమిటీ సమావేశాలకు నిర్ణీత సమయానికి జరుపుతూ, కేసుల విచారణ,పరిష్కారానికి తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సవర రూతు అనే షెడ్యూల్డ్ తెగలకు చెందిన యువతి ఎంవిపి కాలనీ పోలీసు స్టేషన్‌లో క్రైం నెంబర్ 313/2016 ప్రకారం 2016 ఆగస్టు 12న తనను మోసం చేసి వివాహం చేసుకున్న ఆకుల శివ నారాయణమూర్తి అనే యువకుడిపై ఫిర్యాదు చేశారు. పోలీసులు సెక్షన్ 417,420,376,34 ఐపిసి, ఎస్‌సి,ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం ప్రకారం సెక్షన్ 3(1),(ఎస్),3(2)(వి)లు నమోదు చేశారు. సదుపు ఎఫ్ఐఆర్ ప్రతిని జత చేసి అదే ఏడాది ఆగస్టు 26న ఉపసంచాలకుడు సాంఘిక సంక్షేమ శాఖ(విశాఖపట్నం) వారి కార్యాలయంలో రిలీఫ్ సొమ్ము మంజూరు కోసం దరఖాస్తు చేయగా, ఈ దరఖాస్తుపై తదుపరి వివరాల కోసం అదే ఏడాది ఆగస్టు 30న నగర పోలీసు కమిషనర్‌ను కోరారు. వారినుంచి అదే ఏడాది సెప్టెంబర్ 17న వచ్చిన ధృవపత్రం, కేసు వివరాలు పరిశీలించి అదే ఏడాది సెప్టెంబర్ 23న 25 వేల రూపాయలు మంజూరు చేశామని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సొమ్ము చాలదని, ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం ప్రకారం సెక్షన్ల ప్రకారం ఇంకాను ఆర్థిక సహాయం మంజూరు చేశా మని అక్టోబర్ పదిన తెలిపారు. అదే (2016) ఏడాది అక్టోబర్ 17న రూతు సహాయం కోసం తిరిగి దరఖాస్తు చేసుకున్నారు. దీనిని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇచ్చిన న్యాయ సలహ మేరకు అదే ఏడాది పదో తేదిన మరోక 3 లక్షల 50 వేలు మంజూరు చేశామని కలెక్టర్ తెలియజేశారు. మొత్తం సొమ్మును 2017లో ఆమె బ్యాంకు ఖాతాలో జమ చేశారు. ఈమె దరఖాస్తును ఎక్కడ ఆలస్యం చేయలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ విషయంపై డబ్ల్యుపి నెంబరు 37552/2016 కూడా హైకోర్టులో పెండింగ్‌లో వుంది.

# విద్యావాబ్‌గా రాష్ట్రం

>> ఉపాధ్యాయలకే చదువులు చెప్పే స్థాయికి ఎదిగారన్నారు. ప్రతి విద్యార్ధి ఒక్కో పరిశోధనా వేత్తగా తయారు కావాలని సూచించారు. విద్యార్ధులు తరగతి గదులకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పరిశోధనలపై కూడా మేధాశక్తిని పెంచుకోవాలన్నారు. ఒకప్పుడు కళాశాలలు తక్కువగా ఉండేవని విద్యకు అదిక ప్రాధాన్యత ఇవ్వాలన్న అలోచనతో అధికారంలోకి వచ్చిన తరువాత ఐటి, మెడికల్‌లో ప్రాధాన్యం ఇవ్వటంతో అయా రంగాలలో అబివృద్ది సాదించటంతోపాటు మౌళిక వసతులు కల్పనకు కూడ పెద్ద పీఠం వేయటం జరిగిందిన్నారు. అమెరికా సిలికా వ్యాలిలో అత్యధికంగా ఉండేది మన తెలుగువారే కావటం గర్వకారణమన్నారు విద్యార్ధులు 7,8 తరగతలనుంచి వినూత్నంగా అలోచించిటంతోపాటు ప్రశ్నంచే తత్వం నేర్చుకోవలన్నారు. ఉదోగ్యంవిద్య పనులుతోపాటు ప్రతి ఒక్కరు ఆరోగ్యపై కూడ దృష్టికూడ పెట్టాలన్నారు. నిత్యం అర గంటపాటు వ్యాయామం శారీరక శ్రమ చేస్తే వ్యాధులకు దూరంగా ఉండి వైద్య ఖర్చులు తగ్గుతాయన్నారు. రాష్ట్రంలో అక్వా అటో మెబైల్‌రంగాల్లో మరింత పురోగతి సాదిస్తున్నామన్నారు.జల రవాణలో గుజరాత్ తరువాత దేశం రెండువ స్దాన్నంలో ఉందిన్నారు.మార్చి నాటికి రాష్ట్రాని సంపూర్ణ ఓడిఎఫ్‌గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వీసిల నియామకంలో ఎలాంటి సిఫార్సులు లేకుండా కేవలం ప్రతిభనే కోలమానంగా తీసుకోని నియమించినట్లు తెలిపారు.ప్రపంచములో నాలెడ్జ్‌లో మెదటి రాష్ట్రంగా తీర్చిద్దిదుతామని పెర్కొన్నారు.విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ అబివృద్ధికి 50 కోట్లు మంజూరు చేస్తామని సీఎం హామి ఇచ్చారు. నిధుల ఖర్చుకు ప్రత్యేక కమిటి ఏర్పాటు చేసి కమిటి నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు నగర మేయర్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్సీలు వాకాటి నారాయణరెడ్డి, రాజధాని కమిటి సభ్యులు బీదా మస్తానరావు, సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ ధనుంజయ్యరెడ్డి, మాజీ శాసన సభ్యులు బల్లి దుర్గాప్రసాద్, జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు, వీసి వీరయ్య, రిజిస్ట్రార్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లాయ్ పరిశ్రమలో బాయిలర్ పేలుడు

>> ద్రవఖనిజం పడ టంతో వీరి శరీరం కాలిపోయి గాయాల పాలయ్యారు. తీవ్రంగా గాయపడిన వీరిలో ఒకరు ప్రమాదస్థలిలోనే మృతి చెందగా, మరో 8మంది విజయవాడలోని ఓ ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదస్థలిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన అబ్దుల్ ముబారాక్(30), మృతిచెందగా, విజయవాడ పడమటలో నివ శిస్తున్న అమలాపురంకు చెందిన శివశంకర్(38) వైద్యశాలకు తరలిస్తుండగా మృతి చెందాడు. పి. రమేష్, యండి.జబ్బార్, ఉమాశంకర్, రమేష్ నాయక్, బాబాప్రసాద్, సత్యన్నారాయణ, అహ్మద్‌లు గాయపడ్డారు. వీరిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాద సమాచారం అందు కున్న విజయవాడ ఈస్ట్‌జోన్ ఏసిపి వి.విజ యభాస్కర్, గన్నవరం సిఐ కె.శ్రీధర్ కుమార్‌లు సంఘటనస్థలికి చేరుకుని సహాయచర్యలు చేపట్టారు. విజయవాడ నుండి వచ్చిన అగ్నిమాపక శకటాలు ద్రవ ఖనిజంపై నీళ్ళుచల్లి పరిస్థితిని అదుపుచేసాయి.



ప్రమాదంలో క్షతగాత్రులు

# తాంత్రికపూజలు వాస్తవమే

>> రో చెప్పాలన్నారు. పూజలు జరిగిన మాట వాస్తవమని, జరగలేదంటూ బుకాయించవద్దన్నారు. ఆలయంలో అర్ధరాత్రి పూజలు జరిగాయని ఆలయ చైర్మన్ అంగీకరించారని, అధికారులతో మాట్లాడదామంటే భయపడిపోతున్నారని, దుర్గమ్మ సన్నిధిలో అబద్ధాలు చెప్పాలంటే అందరికి భయమేనన్నారు. కానిస్టేబుల్స్‌ను చెప్పకుండా వారి నోటికి తాళాలు వేశారని దుయ్య బట్టారు.

**వివరాలు సేకరించిన రఘువీరా:** అర్ధరాత్రి పూజలు చేసినట్టు వస్తున్న దుమారంపై ఆయన ఆలయంలో పర్యటించారు. ఆలయ ఘాట్ రోడ్డు వద్ద వున్న కామధేను మాత వద్ద నుండి బయల్దేరి ఇంద్రకీలాద్రిపైకి చేరుకున్నారు.

## 'అజ్ఞాతవాసి'కి అదనపు షోలు

**విజయవాడ, జనవరి6 ప్రభాతవార్త:** పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన అజ్ఞాతవాసి సినిమాకు ఏపీలో ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఈ నెల 10నుంచి 17వరకు రోజు రాత్రి 1గంట నుంచి ఉదయం 10గంటల వరకు స్పెషల్ షోలు నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చింది.

## స్వచ్ఛాంధ్ర బ్రాండ్ అంబాసిడర్‌గా గజల్ శ్రీనివాస్ తొలగింపు

**విజయవాడ,జనవరి6 ప్రభాతవార్త:** లైంగిక వేధింపుల కేసులో శిక్ష అనుభవిస్తున్న గాయకుడు గజల్ శ్రీనివాస్‌ను స్వచ్ఛాంధ్ర మిషన్ బ్రాండ్ అంబాసిడర్‌గా తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు శనివారం జారీ చేసింది.2017 మే 28న స్వచ్ఛాంధ్ర మిషన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. ఇటీవల గజల్ శ్రీనివాస్‌పై లైంగిక ఆరోపణలు నేపథ్యంలో స్వచ్ఛాంధ్ర మిషన్ బ్రాండ్ అంబాసిడర్‌ తొలగిస్తూ తాజాగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

### వారం - వర్జ్యం

7-1-2018 ఆదివారం
హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం
పుష్యమాసం కృష్ణపక్షం
షష్ఠి సా. 4.04
ఉత్తర రా. 1.10
రా. సా. 4.30-6.00
యమ. మ. 12.00-1.30
వ. ఉ. 8.29-10.05

# జన్మభూమితో మారిపోతున్న గ్రామాల రూపురేఖలు

## మూడున్నరేళ్ల నిరంతర శ్రమ ఫలితాలు కనిపిస్తున్నాయి: సిఎం చంద్రబాబు

**అమరావతి, జనవరి6 ప్రభాతవార్త:** జన్మభూమితో ప్రతి ఊరు రూపురేఖలు మారిపోతున్నాయని, రోడ్లు, డ్రయిన్లు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం అన్ని మౌలికవసతులు ఏర్పడుతున్నాయి. మనం చేస్తున్న పనుల పట్ల ప్రజల్లో పూర్తి సంతృప్తి ఉంది. మూడున్నరేళ్ల నిరంతర శ్రమ ఫలితాలు అన్ని చోట్ల కనిపిస్తున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. శనివారం తన నివాసం నుంచి ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సమస్యల పట్ల ప్రజల్లో అవగాహన పెరిగిందని, అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెరిగిందని, స్వచ్ఛత వచ్చిందని, వారిలో సానుకూలత పెల్లుబుకుతుంటూ, ఇది ఎంతో శుభపరిణామంగా ముఖ్యమంత్రి తెలిపారు. జన్మభూమి తొలిరోజున 3లక్షల మంది పాల్గొంటే 4వ రోజున 6.54లక్షల మంది పాల్గొన్నారని, మిగిలిన రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తి కనిపించాలని ఆకాంక్షించారు.గత 4రోజుల్లో 4,68,063ఫిర్యాదులు వచ్చాయంటూ, వాటిలో 1,52,444ఫిర్యాదులు మాత్రమే ఆన్‌లైన్ చేయడంపై అసంతృప్తి ప్రకటించారు.అనంతపురంలో 85శాతం ఫిర్యాదులు ఆన్‌లైన్ చేశారని, మిగిలిన జిల్లాలు కూడా ఆ స్థాయికి చేరాలన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును రియల్ టైంలో ఆన్‌లైన్ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.

**-వ్యవస్థల సామర్థ్యం పెంపు, ప్రజా భాగస్వామ్యం డెడ్లీ కాంబినేషన్:** వ్యవస్థల సామర్థ్యం పెంపు, ప్రజా భాగస్వామ్యం డెడ్లీ కాంబినేషన్‌గా ముఖ్యమంత్రి తెలిపారు. ఎంతమందికి వీలైతే అంతమందికి న్యాయం చేయాలన్నారు. సమస్యలు పరిష్కారం పరిమితి దాటిపోతే ప్రజల్లో అసంతృప్తి దారితీస్తుందని, సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారంలో ప్రజా సంతృప్తికి కొలమానంగా పేర్కొన్నారు. ఇప్పటి వరకు 34,060పశువైద్య శిబిరాలు నిర్వహించారు. 6,24,000పశువులకు చికిత్స అందించారు. వీటి వల్ల రైతులకు, పశుపోషకులకు ఎంతో ప్రయోజనం ఉంటుంది. అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తే ప్రజా ఆదరాభిమానాలు పొందాలి. కేవలం వైద్య శిబిరాలు నిర్వహణతో సరిపెట్టుకోవద్దు. ఆయా గ్రామాలలో ఏ వ్యాధి ఎక్కువగా ఉందో పరిశీలించి అందుకు కారణాలు విశ్లేషించి, వ్యాధుల సమూల పరిష్కారం కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

**-వినూత్నంగా ఆలోచిస్తే అసాధ్యాలు కూడా సుసాధ్యమే:** మాకు మంచి జరుగుతుందనే భరోసా ప్రజల్లో రావడం శుభపరిణామం. బాధ్యతతో పనిచేస్తే ఊహించని ఫలితాలు వస్తాయని, సమర్థంగా పనిచేస్తే ఏదీ అసాధ్యం ఉండదని, ప్రతీది సాధ్యమేనని ముఖ్యమంత్రి అన్నారు. నరేగా ఎన్నో ఏళ్లుగా అమల్లో ఉన్నా సక్రమంగా వినియోగించుకోలేకపోయిన విషయం గుర్తు

# వచ్చే ఎన్నికల్లోనూ బిజెపితోనే కలసి పోటీ

## కేంద్ర విమానయానమంత్రి అశోక్ గజపతి రాజు

**తిరుపతి, ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చే ఏడాది జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లోను బీజేపీతో కలిసే పోటీ చేస్తామని కేంద్ర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతి రాజు ఉద్ఘాటించారు. రెండు పార్టీల మధ్య సఖ్యత ఇప్పటికీ కొనసాగుతూనే ఉందని తెలిపారు. ఆయన రెండురోజుల పర్యటన నిమిత్తం శనివారం తిరుపతికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన రేణిగుంట విమానాశ్రయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ బీజేపీతో తమ వైఖరిలో ఎటువంటి మార్పు లేదని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి అవసరమయ్యే పథకాలను కేంద్రం నుంచి తీసుకుని రావడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమం చాలా గొప్పదని, ప్రజలను చైతన్య వంతులను చేసి, ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల చెంతకే తీసుకుని వెళ్లి, ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన కార్యక్రమం మన దేశం ఇటీవల గణనీయమైన అభివృద్ధిని సాధించిందని తెలిపారు. దేశీయ విమానయానంలో మన దేశం మూడవ స్థానంలో ఉందని తెలిపారు. తిరుపతి విమానాశ్రయం అంతర్జాతీయ విమానాశ్రయంగా నడపే విషయంలో త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గత మూడున్నర సంవత్సర కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో విమాన ప్రయాణీకుల సంఖ్య బాగా పెరిగిందని తెలిపారు. విమానాశ్రయాల అభివృద్ధి, విస్తరణ మౌలిక సదుపాయాల కల్పన చేపట్టడం వల్ల విమానాల సంఖ్యను పెంచడానికి చర్యలు చేపట్టామని తెలిపారు. తిరుపతి నుంచి హైదరాబాద్, ఢిల్లీ, బెంగుళూరు నగరాలకు కొత్తగా ఇండిగో విమాన సర్వీసులను అదివారం రేణిగుంట విమానాశ్రయం నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

# సమగ్రవిచారణ

>> అన్ని కోణాల్లో విశ్లే షించి వాస్తవ పరిస్థితులను అంచనా వేసి తుది నిర్ణయానికి వచ్చారు. ఈ మేరకు ఈఓ సూర్యకుమారిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఆలయ ప్రధాన అర్చకుడిపై బదిలీ వేటు వేయడం విధితమే. డిసెంబర్ 26న ఆలయం సంప్రదాయాలకు విరుద్ధంగా ఆల యాన్ని మూసివేసిన అనంతరం బయటి వ్యక్తు లతో ఆలయంలో తాంత్రిక పూజలు జరిగా యనే ఆరోపణలు వెల్లువెత్తడంతో పాటు ఈ ఘటనలో ఆలయ ప్రధాన పూజారి, ఇఒ సూర్య కుమారి ప్రముఖ పాత్ర వహించారనే ఆరోపణలు వెల్లువెత్తడంతోపాటు మంత్రి లోకేష్ పై కూడా ప్రతిపక్షాలు ఆరోపణలు గుప్పించడంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం దీనిపై నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసింది. రాష్ట్ర ఆగమ కమిటీ చైర్మన్ శ్రీరామ శర్మ, అదనపు కమీషనర్ రఘునాథ్‌తో కూడిన కమిటీ ఆలయంలో తాంత్రిక పూజలు జరిగిన సంఘటనపై హుటాహుటిన రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. ఈ విచారణలో 40 మం దిని విచారించడంతోపాటు, బాధ్యుడిగా ఆరో పణలు ఎదుర్కొంటున్న బద్రీనాథ్, ఆయనకు సహకరించిన పార్థసారథి, సృజన్‌లతో నిజనిర్ధారణ కమిటీ సభ్యులు సమావేశమై గంటకు పైగా విచారించారు. పూజలు జరిగిన సమయంలో విధుల్లో వున్న పరిచారికలు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది నుండి వివరాలు సేకరించారు. అమ్మవారికి పూజా సమయంలో కదంబం వండిన మాధవ్‌ను విచారించడంతో పాటు పూజలు జరిగిన రోజు శెలవులో వున్న వారిని కూడా పిలిపించి విచారించారు. ఆలయం మూసివేసిన అనంతరం ఆలయంలో ఎవరెవరున్నారు? ఆలయం మళ్ళీ తెరిచే సమయంలో ఎవరున్నారు? ఎవరెవరు అలంకారం చేశారు, ఎవరు పూజలు చేశారని వారిని ప్రశ్నించి సమాచారం సేకరించారు. ఈ పూజల్లో బయటి వ్యక్తులెవరన్నా పాల్గొన్నారా? ఆ పూజలకు ఎవరు అనుమతించారు? అనే అంశాలపై నిజనిర్ధారణ కమిటీ వివరాలు సేకరించింది. అదేవిధంగా ఆలయంలో పనిచేస్తున్న పూజారులను, వైదిక కమిటీ లను కూడా కమిటీ సభ్యులు విచారించారు. వీరితో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈఓ సూర్యకుమారిని విచారించారు. తొలుత ఆరోపణలు చేసిన ఆలయ చైర్మన్ గౌరంగబాబు, పాలక మండలి సభ్యులను విడివిడిగా విచారించి వాస్తవాలను తెలుసుకునేందుకు కమిటీ ప్రశ్నించింది. ఆలయం మూసివేసే సమయానికి ముందునుండి మూసివేసిన తరువాత మళ్ళీ పూజలు జరిగే సమయం నుండి మళ్ళీ తెరిచే వరకు దేవాలయంలోని రికార్డయిన సిసి పుటేజిలను పరిశీలించారు. పూజల్లో గుమ్మడికాయ, కొబ్బరికాయలను ఉపయోగించారనే ప్రచారంపై కమిటీ సభ్యులు సిసి పుటేజిలను పరిశీలించి ఇవి గుమ్మడికాయ కాదు, కొబ్బరికాయ అంటూ తేల్చి చెప్పారు. అయితే మహిషాసుర మర్ధని అయినటువంటి దుర్గమ్మ ఎదుట క్షుద్ర పూజలు చేసే శక్తి ఎవరికీ లేదని, ఆలయంలో సంప్రదాయ విరుద్ధంగా ఎటువంటి పూజలు జరగలేదని నిజనిర్ధారణ కమిటీ తేల్చింది. అయితే సంప్రదాయాలకు విరుద్ధంగా అనధికార వ్యక్తులు ఆలయంలో ప్రవేశించడంపై కమిటీ తీవ్ర అభ్యంతరం తెలిపినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇదిలా వుండగా పూజలు జరిగిన సమయం నుండి ఆలయంలో తాంత్రిక పూజలు జరిగాయంటూ ఆరోపించిన పాలకమండలి సభ్యులు, చైర్మన్‌లు నోరు మెదపలేదని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. సంఘటన జరిగినప్పుడు చెప్పిన సంగతులకు, తరువాత విచారణ సమయంలో చెప్పిన సంగతులకు పొంతన లేకుండా వుండడంతో కమిటీ తప్పుబట్టింది. ఆలయ నియమాలకు, సంప్రదాయాలకు విరుద్ధంగా బయటి వ్యక్తులు ఆలయంలోకి ప్రవేశించడంపై నిజ నిర్ధారణ కమిటీ తీవ్రమైన తప్పిదంగా పేర్కొంది. దీనిపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేసి సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఇదిలా వుండగా గత నెల 26న సంఘటన జరిగిన అనంతరం పోలీసులు పూజలకు వచ్చిన బయటి వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ప్రాథమిక విచారణలో ప్రధాన అర్చకుడి ప్రమేయంతో పూజలు నిర్వహించామని వారు వెల్లడించారు. దీనిపై పోలీస్ శాఖ సిపి గౌతం సవాంగ్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి విచారణ చేపట్టి నివేదిక ఇవ్వడం జరిగింది. ఆలయ పూజారులు వుండగా బయటి వ్యక్తులు ఆలయ నియమాలకు విరుద్ధంగా ఆలయంలోకి ప్రవేశించారని తమ విచారణలో తేలినట్లు గౌతం సవాంగ్ ప్రకటించారు. ఈ నివేదికల ఆధారంగా సిఎం చంద్రబాబు ఈఓపై చర్యలు తీసుకున్నారు.

# మూడున్నరేళ్లు

>> తేదీకి వాయిదావేసారు. చివరకు తనకు సైతం బెదరింపు కాల్స్ వస్తున్న నేపథ్యంలో తొలుత వీడియోకాన్ఫరెన్సా లేక కోర్టుహాలులో శిక్షను ప్రకటించాల అన్న అంశంపై తీవ్రంగా ఆలోచించిన న్యాయమూర్తి చివరకు వీడియోకాన్ఫరెన్స్‌ద్వారానే ప్రకటించారు. ఐదు లక్షల జరిమానా చెల్లించనిపక్షంలో మరో ఆరునెలల పాటు జైలుశిక్ష కొనసాగుతుందని న్యామూర్తి తెలిపారు. శిక్ష వివరాలను లాలూప్రసాద్ కౌన్సెల్ ప్రభాత్ కుమార్ వెల్లడించారు. రాంచిహైకోర్టులో బెయిల్ కోసం సోమవారం పిటిషన్ దాఖలుచేస్తామని ఆయన తరపు న్యాయవాది వెల్లడించారు. మొత్తం 16 మంది నిందితులకు అదేశిక్ష విధించారు. మొత్తం 16 మంది నిందితులకు మూడున్నరేళ్ల జైలుశిక్షను విధించారు. దేవ్‌ఘర్ ప్రస్తుతం జార్ఖండ్ రాష్ట్రంలో ఉన్న సబ్‌ట్రెజరీ నుంచి చట్టవ్యతిరేకంగా రూ.84.5 లక్షలు విత్‌డ్రాచేసిన సంఘటనపై సిబిఐ ఈ కేసు దర్యాప్తుచేసింది. దేవ్‌ఘర్ ట్రెజరీనుంచి 1990-94 1991-94 మధ్యకాలంలో ఈ అవకతవకలు తేలాయి. పాట్నాలో ఆర్‌జెడి కేంద్ర కమిటీ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.

రబ్రీదేవి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీనేతలు లాలూప్రసాద్‌యాదవ్‌పై సంపూర్ణ విశ్వాసం ప్రకటించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్, నితీష్‌కుమార్‌లు లాలూ ప్రసాద్ చేపట్టిన ప్రతిపక్షాల ఐక్యతను భగ్నంచేసేందుకు ఇలాంటి కేసుల్లో ఇరికిస్తున్నారని పార్టీనేతలు ఆరోపించారు. బిజెపి, నరేంద్రమోడీకి వ్యతిరే కంగా పార్టీ భిజెపికో భగావో, దేశ్‌బచావో ర్యాలీని నిర్వహించినందువల్లనే తమనేతను జైలుకు పంపించారని పార్టీనేతలు ఆరోపించారు. తమనేతను జైలుపాలుచేస్తే ఉపేక్షించబోమని, మరింత శక్తివంతమైననేతగా జైలునుంచి బైటికి వస్తారని లాలూ తనయుడు తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. పార్టీనేతలు లాలూ ప్రసాద్ తమ గుండెల్లో నిలిచి ఉన్నారని నినాదాలుచేసారు. సిబిఐకోర్టు మాజీ ముఖ్యమంత్రి జగన్నాథ్‌మిశ్రా మరో ఐదుగురిపై చేసినఅభియోగాలను కొట్టివేసింది. దేవ్‌ఘర్ ట్రెజరీనుంచి 1990-94 మధ్యకాలంలో 8.45 మిలియన్ రూపాయల విత్‌డ్రాను విమర్శించింది. అవిభక్త బీహార్‌లో 1990నుంచి 1997వరకూ లాలూప్రసాద్ ముఖ్యమంత్రిగా కొనసాగారు. డిసెంబరు 13వ తేదీనే సిబిఐ కోర్టు విచారణపూర్తిచేసింది. పదిరోజుల తర్వాత తీర్పువెల్లడించి లల్లూ ఇతర 15 మంది దోషులేనని తేల్చింది. మొత్తం 34 మంది నిందితులుగా నమోదయితే వారిలో 11 మంది చనిపోయారు. మరొకరు సిబిఐ అప్రూవర్‌గా మారి నేరాన్ని అంగీకరించారు. మొత్తం 16 మందిలో ముగ్గురు మాజీ ఐఎఎస్ అధికారులు ఫూల్‌చంద్ మండల్, బెక్ జులియస్, మహేష్‌ప్రసాద్‌లు కూడా ఉన్నారు. దాణాకేసులకు సంబంధించి లాలూప్రసాద్ మరోమూడు కేసుల విచారణను ఎదుర్కోనాల్సి ఉంది. చారాఘోటాల పేరిట అప్పట్లో సంచ లనం కలిగించిన దాణాకేసుల్లో లల్లూప్రసాద్‌పైనే ఎక్కువ కేసులు నమోదయ్యాయి. అయితే ఈకేసుల్లో తన ప్రత్యక్ష ప్రమేయం ఏమీలేదని అందువల్ల శిక్ష తగ్గించాలన్న లల్లూతరపు న్యాయవాది అభ్యర్ధనను కోర్టు పరిగణనలోనికి తీసుకోలేదు.

SINGAM KUIL WHITE SATURDAY
Draw No:134 DrawDate on:06/01/18

SINGAM SERIES
1st Prize Rs.50000/- 842200
2nd Prize Rs.7000/- 20780
3rd Prize Rs.3500/-
13399 23874 26675 30960 38321
66787 77791 80561 89609 90628
4th Prize Rs.200/-
1772 4091 5238 5961 6127 8631 8677
9095 9146 9346
5th Prize Rs.100/-
0595 0856 1851 3256 3271 3773 4732
7980 8464 9207
6th Prize Rs.50/-
0074 1185 3503 5236 6645 7815 9062
0105 1189 3512 5433 6726 7852 9112
0135 1333 3809 5463 6763 8023 9136
0329 1454 3865 5597 6830 8199 9143
0383 1659 4098 5622 6889 8292 9285
0393 2214 4283 5655 7064 8669 9362
0458 2493 4294 5714 7082 8686 9453
0723 2679 4549 5737 7180 8740 9578
0824 2716 4554 5785 7289 8747 9753
0844 2942 4637 5851 7346 8749 9864
0927 3225 4723 5990 7516 8895
1020 3242 4775 5999 7582 8923
1089 3389 4801 6232 7722 8926
1138 3432 4844 6441 7758 8944
1176 3442 4877 6476 7778 9012

KUIL SERIES
1st Prize Rs.50000/- 433228
2nd Prize Rs.7000/- 43940
3rd Prize Rs.3500/-
06780 09773 11413 13123 48430
53306 73614 75234 77389 89558
4th Prize Rs.200/-
0636 0673 0799 1729 2483 5172 5315
8112 8407 9993
5th Prize Rs.100/-
1280 2902 3538 4535 4676 4689 5361
6359 7898 9386
6th Prize Rs.50/-
0102 1770 3210 4682 6181 7170 9408
0272 1896 3229 4715 6193 7204 9450
0362 1955 3369 4792 6327 7697 9599
0445 1981 3572 4959 6373 7732 9674
0454 2101 3602 5021 6399 7970 9737
0557 2132 3758 5169 6596 8097 9805
0858 2320 3911 5400 6608 8128 9895
0920 2443 4003 5419 6627 8244 9914
1277 2478 4011 5438 6691 8290 9926
1421 2636 4094 5468 6708 8497 9969
1485 2779 4097 5498 6754 8709
1625 2988 4122 5589 6803 8723
1734 3070 4281 5690 6956 8750
1743 3074 4448 5867 7044 8847
1764 3106 4609 6121 7052 9266

ROSA DEER DIAMOND SATURDAY
Draw No:134 DrawDate on:06/01/18

ROSA SERIES
1st Prize Rs.50000/- 173411
2nd Prize Rs.7000/- 20312
3rd Prize Rs.3500/-
15464 19116 22784 28865 44780
67880 74490 89289 94400 97131
4th Prize Rs.200/-
0579 1084 1643 1989 2276 2978 3186
4928 5349 5459
5th Prize Rs.100/-
0426 0597 1250 1337 1688 2685 2689
3592 4323 8401
6th Prize Rs.50/-
0082 1879 3008 4731 5932 7158 9371
0163 1943 3065 4756 6092 7383 9441
0200 1944 3161 4917 6141 7565 9503
0641 2001 3211 4944 6184 7655 9544
0643 2020 3494 4955 6209 7808 9552
0936 2040 3599 5012 6215 8201 9606
0940 2091 3605 5139 6307 8758 9639
1009 2191 3631 5145 6451 8761 9731
1220 2345 3850 5226 6695 8807 9841
1238 2363 3896 5420 6712 9026 9853
1711 2367 3951 5452 6744 9113
1771 2407 4104 5465 6811 9164
1789 2683 4197 5702 6922 9325
1796 2708 4419 5814 7041 9328
1840 2898 4706 5818 7070 9357

DEER SERIES
1st Prize Rs.50000/- 781756
2nd Prize Rs.7000/- 47362
3rd Prize Rs.3500/-
03629 14328 20821 24672 49498
66650 67092 73424 75362 80904
4th Prize Rs.200/-
0138 0450 0922 1508 1960 5437 6533
7838 8106 8845
5th Prize Rs.100/-
1151 1270 2817 2834 3390 3782 4050
4842 8223 9684
6th Prize Rs.50/-
0036 2334 3892 5184 6573 7886 9427
0112 2366 3947 5220 6767 7997 9524
0177 2422 4066 5267 6999 8014 9603
0301 2500 4133 5494 7046 8143 9638
0370 2655 4357 5569 7105 8262 9803
0633 2722 4451 5592 7152 8327 9828
0720 2723 4452 5682 7181 8612 9866
1008 2751 4506 5793 7216 8714 9956
1030 2766 4603 5813 7278 8799 9960
1418 2888 4656 6019 7286 8928 9976
1627 2936 4744 6135 7332 9128
1712 3203 4816 6231 7518 9188
2218 3675 4945 6356 7547 9202
2269 3715 4967 6534 7593 9223
2321 3884 5132 6555 7735 9375

THANGAM NALLANERAM SKILL SATURDAY
Draw No:134 DrawDate on:06/01/18

THANGAM SERIES
1st Prize Rs.50000/- 897103
2nd Prize Rs.7000/- 19466
3rd Prize Rs.3500/-
02555 03716 04343 20429 34285
67436 83101 91463 97439 99948
4th Prize Rs.200/-
1376 2317 3878 4203 4362 4423 5032
8329 8883 9481
5th Prize Rs.100/-
0879 0992 1875 4155 5028 5620 6350
7258 7609 8440
6th Prize Rs.50/-
0204 1685 3726 4631 6108 7793 9395
0230 1719 3803 4661 6220 7879 9406
0279 1829 3810 4869 6390 7957 9434
0303 1946 3921 4973 6436 7998 9502
0659 1982 3955 5084 6438 8216 9612
0790 2069 4040 5141 6501 8348 9623
0847 2125 4117 5144 6765 8633 9655
1019 2137 4189 5265 6991 8882 9712
1186 2260 4267 5268 7045 8970 9921
1319 2450 4269 5436 7293 9070 9968
1381 2521 4387 5636 7417 9079
1396 2684 4397 5755 7421 9088
1572 2847 4398 5848 7471 9276
1577 3183 4508 5968 7632 9329
1650 3502 4605 6044 7637 9332

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 894182
2nd Prize Rs.7.000/- 14371
3rd Prize Rs.3.500/-
02454 07137 09365 10008 23861
59110 69890 76473 84207 87979
4th Prize Rs.200/-
0721 5083 5214 5352 5455 5473 6308
8219 8519 9479
5th Prize Rs.100/-
1781 2052 2305 2944 3086 3257 4789
5207 9326 9421
6th Prize Rs.50/-
0318 2608 4278 6060 7034 8639 9521
0409 2611 4333 6188 7125 8768 9550
0449 2838 4547 6190 7212 8874 9571
0471 2845 4566 6236 7543 8915 9620
0477 3021 4677 6257 7645 8934 9744
0514 3050 4742 6339 7714 8957 9798
0713 3226 4977 6364 7845 8986 9849
1017 3504 5003 6618 7888 9001 9925
1258 3721 5066 6648 7915 9114 9928
1449 3890 5213 6723 7989 9124 9954
1810 3989 5524 6890 8175 9244
1912 4015 5567 6944 8204 9407
2154 4090 5728 6953 8351 9412
2488 4134 5786 6962 8369 9482
2589 4181 5955 7022 8569 9483

KUMARAN VISHNU WAVE SATURDAY
Draw No:134 DrawDate on:06/01/18

KUMARAN SERIES
1st prize Rs.10.000/- K 165261
2nd Prize Rs.7.000/- 58308
3rd Prize Rs.3.500/-
07160 10066 21022 23974 26381
37200 49806 59625 81349 86190
4th Prize Rs.200/-
0448 3071 3514 3906 4767 4901 4948
6497 7517 8931
5th Prize Rs.100/-
0581 0623 1585 1749 2938 3116 3505
8218 8543 8558
6th Prize Rs.50/-
0018 1306 2873 4546 5775 7381 8662
0110 1481 3009 4616 5969 7452 8757
0168 1616 3022 4709 5978 7498 8969
0221 1641 3027 4735 6142 7789 9051
0278 1872 3213 4765 6431 7917 9218
0373 1904 3241 4850 6583 7991 9349
0374 1998 3326 4916 6636 8033 9766
0399 2005 3329 4935 6674 8101 9822
0437 2204 3367 4972 6842 8261 9825
0805 2241 3725 5006 6855 8300 9834
0854 2286 4138 5026 6870 8409
0899 2294 4149 5323 6886 8481
1032 2520 4234 5390 6975 8488
1188 2523 4480 5593 6998 8514
1221 2780 4499 5754 7266 8526

VISHNU SERIES
1st prize Rs.10.000/- V 080797
2nd Prize Rs.7.000/- 69415
3rd Prize Rs.3.500/-
18713 20127 32170 46096 51829
54278 70318 74152 98673 99964
4th Prize Rs.200/-
0317 0705 1380 2739 4303 5245 5338
5404 7409 8954
5th Prize Rs.100/-
0912 2359 4245 4530 4595 7657 7662
7982 8585 9027
6th Prize Rs.50/-
0496 2080 3553 4750 6456 7693 8510
0546 2178 3746 4782 6751 7745 8516
0594 2396 3753 4805 6775 7771 8710
0651 2445 3822 4897 6805 7812 9042
0689 2495 3910 4921 6818 7945 9322
0715 2515 4060 4964 6866 7977 9505
0810 2617 4250 5166 6966 8090 9682
0842 2754 4351 5460 7162 8135 9751
0951 2926 4405 5615 7273 8150 9754
1237 3040 4434 5776 7385 8191 9904
1471 3120 4512 5792 7437 8212
1597 3154 4620 5914 7445 8256
1647 3189 4624 6318 7646 8338
1680 3415 4626 6336 7649 8447
1824 3469 4701 6418 7670 8486



# గగనంలో గురు-కుజుల భేటీ!

## ఒకదానికొకటి దగ్గరగా వచ్చిన గ్రహాలు

### కుజుడి కన్నా ఇరవై రెట్లు మెరిసిన బృహస్పతి

### మళ్లీ వారి భేటీ 2020 మార్చిలోనే!

**వార్త సైన్స్‌డెస్క్:** మీరుగమనించారో లేదో.. ఆదివారం తెల్లవారుజామున ఆకాశంలో ఓ అద్భుతం జరిగింది. సుమారు 2.30 గంటల ప్రాంతంలో ఆకాశంలో ఆగ్నేయ దిశగా (తూర్పువైపు దక్షిణాన)కొద్ది నిమిషాలపాటు ఆకాశంలో కుజుడు,గురుడు ఓ సరళ రేఖమీద ఉన్నట్లుగా చాలా చాలా దగ్గరగా ఉన్నట్లు కనిపించారు. చాలా ఈజీగా మామూలుగా చూస్తేనే చక్కగా కనిపించారు. ఇక టెలిస్కోపుతో చూస్తే అద్భుతమైన అనుభూతి కలుగుతుంది. ఈ రెండు గ్రహాలూ ఆకాశంలో సూర్యుడి వైపు కదులుతూ ఒకదానికొకటి దగ్గరగా వచ్చాయి. ఈ రెండింటిలో గురుడు, కుజుడు కన్నా దాదాపు 20రెట్లు కాంతితో వెలిగిపోయాడు.

తమాషా ఏంటంటే ఈరెండు గ్రహ కక్షలలో అవి ఉన్న స్థానాల మధ్య దాదాపు 34కోట్ల మైళ్లకు పైగా దూరం ఉందిట. మనం భూమి మీదనుంచి చూసినపుడు పక్క పక్కన ఉన్నట్లు కనిస్తాయి. గత ఏడాది అక్టోబరులో కూడా ఇలాగా దగ్గరగా వచ్చారు కానీ ఇంత దగ్గరకా కాదుట.వారు మళ్లీ ఇలాంటి భేటీ మార్చి,20,2020 జరుపుతారని శాస్త్రవేత్తలు అంటు న్నారు. టెలిస్కోపుతో చూస్తే...నిండా వాయువులతో నిండి తెలుపు-బూడిద రంగు కలర్ కాంబినేషన్‌లో ఉన్నగురుగ్రహం మధ్యలో ఎర్రటిముద్ద మందారంలా కుజగ్రహం కదులుతూ కొద్ది నిమిషాలపాటు ఇరువురూ నేత్రానందాన్ని కలిగించారు.

# వార్తాఫలం

**మేషం:** కుటుంబ సౌఖ్యాలతో ఆనందంగా వుంటారు. అధికార కోపాలకు గురయ్యే అవకాశం. కొత్త సామాగ్రిని కొనుగోలు చేస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం:** కొన్ని అనారోగ్యాలకు అవకాశం. మానసిక బాధలకు, సుఖహానికి అవకాశం. చేపట్టిన పనులను సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం:** యత్నకార్యసిద్ధి, ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం. రుణాలు తీర్చడంలో కొన్ని ఇబ్బందులకు అవకాశం. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం పొందుతారు.

**కర్కాటకం:** ఉద్యోగులకు సుఖం, వ్యవహార సమాగం. మనోవ్యధలకు అవకాశం. అయినా ధైర్యంగా ఉంటారు.

**సింహం:** గౌరవభంగం, వృత్తియందు సామాన్య ధనలాభాలను పొందుతారు. కొన్ని శారీరక సమస్యలకు అవకాశం. అనుకోని అతిథుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**కన్య:** గౌరవభంగం, వృత్తియందు సామాన్యధనలాభాలను పొందుతారు. కొన్ని అనారోగ్యసమస్యలకు వకాశం. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**తుల:** ఉద్యోగంలో ప్రమోషన్స్ పొందే అవకాశం. ధనలాభాలను పొందుతారు. దారిద్ర్య సమస్యలకు అవకాశం. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** వ్యవసాయరంగంలోని వారికి కొన్ని వ్యతిరేకతలకు అవకాశం. మిత్ర ద్రోహం వల్ల కొన్ని నష్టాలకు అవకాశం. రుణాలు తీరుస్తారు. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు.

**ధనుస్సు:** స్వల్పధనలాభాలను పొందుతారు. స్వల్పసౌఖ్యాలను అనుభవిస్తారు. సంతాన విషయ చర్చలకు అవకాశం. రుణాలు చేస్తారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**మకరం:** గృహమునందు రుణాలు చేస్తారు. సమస్యలకు అవకాశం.కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వ్యాపారంలో వృద్ధి, యత్నకార్య జయం.

**కుంభం:** వస్తువుల అమ్మకం, రుణాలు తీరుస్తారు. సంతానాభివృద్ధి, ధర్మరక్షణ, వ్యాపారంలో లాభాలను పొందుతారు. ప్రముఖులను కలిసి విలువైన సమాచారం తెలుసుకుంటారు.

**మీనం:** సామాన్య జీవనగమనం, అధిక శ్రమకు అవకాశం. వాహన యోగం, రుణాలు తీరుస్తారు. మృష్టాన్న భోజనం చేస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 44 మంది టిటిడి నాన్‌హిందూ ఉద్యోగులకు షోకాజ్!



టిటిడి దేవస్థానం వద్ద గుమిగూడిన భక్తులు

**హైదరాబాద్, జనవరి 6:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని వివిధ దేవాలయాల్లో పనిచేస్తున్న 44 మంది హిందూయేతర ఉద్యోగులను ఇతర శాఖలకు బదిలీచేసేందుకునిర్ణయించింది. వీరంతా నిబంధనలకు వ్యతిరేకంగా వివిధ దేవాలయసేవల్లో నియమితులయినట్లు పాలనమండలి చెపుతోంది. ప్రపంచంలోనే అత్యంత సంపన్న దేవాలయంగా పేరుపొందిన టిటిడిలో హిందూయేతరులు కీలకమైన దేవాలయ సేవల్లో నియమితులు కారు. హిందూయేతరులు వెంకటేశ్వరస్వామిని సందర్శించుకునే అవకాశం ఉన్నా వారు దేవాలయం క్యాకాంప్లెక్స్‌లోనికిప్రవేశించేముందు ఉన్న రిజిస్టరులో తమకు హిందూ దేవునిపై నమ్మకం ఉందని సంతకం చేయాల్సి ఉంటుంది. ఇప్పటివరకూ అయితే ఈ 44 మంది ఉద్యోగులకు సంజాయిషీ ఇవ్వాలని కోరుతూ ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ నోటీసులు జారీచేసారు. వీరందరినీ ఇతర రాష్ట్రప్రభుత్వ శాఖలకు పంపించాలని నిర్ణయించినట్లు తెలిపారు. వారి కేడర్లు, పేస్కేళ్ల ఆధారంగా వారిని పంపించడం జరుగుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం ఇప్పటికే వారి డిప్యూటేషన్ నియామకాలకు అంగీకరించిందని చెపుతున్నారు. స్థానికంగా ఉన్న ఒక ఆధ్యాత్మిక టెలివిజన్ ఛానెల్ నిర్వహించిన స్టింగ్‌ఆపరేషన్ ఆధారంగా చూస్తే ఒక టిటిడి ఉద్యోగిగా ఉన్న ఒక సీనియర్ మహిళ నిత్యం చర్చిలకు వెళుతున్నట్లు తన అధికారిక వాహనంలో వెళ్లివస్తున్నారన్న అభియోగాలు వెల్లడి అయ్యాయి. ఈ స్టింగ్ ఆపరేషన్ స్థానికహిందూ సంస్థల్లో పెద్ద ఎత్తున ధుమారం లేపింది. ఇలాంటి వ్యక్తులు మరికొంతమంది టిటిడిలో పనిచేస్తున్నారని, వెంటనే వారిని ఈ విధులనుంచి తొలగించాలని డిమాండ్లు వెల్లువెత్తాయి. ఈ ఫిర్యాదుల ఆధారంగా టిటిడిపాలనాయంత్రాంగం ఛీఫ్ విజిలెన్స్ అధికారి, సెక్యూరిటీ అధికారి ఎ.రవికృష్ణను ఈ ఉదంతంపై విచారణ నిర్వహించాలని కోరింది. దేవాలయ సేవల్లో నాన్ హిందూ ఉద్యోగులను గుర్తించి నివేదిక ఇవ్వాలనికోరింది. ఈ విచారణలో ఈ సీనియర్ మహిళాధికారి 1986లోనే టిటిడిలో నియమితులయ్యారు. ఆసమయంలో నాన్‌హిందూలను దేవాయ పాలనలో నియమించకూడదన్న నిబంధనలు ఏమీలేవని, కేవలంరిజర్వేషన్ నిబంధనల ఆధారంగా నియామకాలు జరిగాయని తేలింది. టిటిడి సమాచారం ప్రకారం 1988లో నాన్‌హిందూ ఉద్యోగులను టిటిడి దేవాలయసర్వీసుల్లో నియమించకూడదని, కేవలం టిటిడి నిర్వహించే విద్యాసంస్థల్లోనియమించవచ్చని ఉత్తర్వులు వెలువడ్డాయి. మళ్లీ 2007లో మరొక ప్రభుత్వ ఉత్తర్వు వెలువడింది. నాన్ హిందూఉద్యోగులనుసైతం టిటిడినిర్వహించే విద్యాసంస్థల్లో నిషేధించిందని అన్నారు. అధికారిక విచారణలో మొత్తం 35 మంది నాన్‌హిందూ అభ్యర్థులను 1988 నుంచి 2007వరకూ వివిధ కేడర్లలో నియమించినట్లు తేలింది. 2007లో తాజా ఉత్తర్వులు వెలువడినప్పటికీ మరో ఏడుగురు నాన్‌హిందూ ఉద్యోగులను టిటిడి నిబంధనలకు వ్యతిరేకంగా నియమించారు. మొత్తంగాచూస్తే 44 మంది ఉద్యోగులు నాన్‌హిందూలుగా ఉన్నట్లు తేలింది. వీరిలో ఎక్కువ మంది కారుణ్యనియామకాలుగా వచ్చారు.మరికొందరు కాంట్రాక్టు ఉద్యోగులుగా నియమితులయ్యారు. వారి ఆధ్యాత్మిక నమ్మకాలను కూడా క్రమబదీకదకరించినట్లు సమాచారం. దీనివల్ల ప్రస్తుతం అమలులో ఉన్న ఉత్తర్వులను అనుసరించి వీరందరినీ ఇతర ప్రభుత్వ శాఖలకు బదలీచేయాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖరాసినట్లు తేలింది. దీనివల్ల తిరుమల దేవాలయంలో కేవలం హిందూవులు మాత్రమే పనిచేసేందుకు వీలుకలుగుతుందని నమ్మకం. అడ్డదారుల్లో తిరుమలలో నాన్‌హిందూ నియామకాలను కట్టడిచేసేందుకు ఎలాంటి వివాదాలు రాకుండాచేసేందుకుగాను టిటిడి ఇందుకుగాను తిరునామం విధిగా పెట్టుకోవాలన్న నిబంధనను విధించింది. తిరునామమ్ హిందూ సంస్కృతినిప్రతిబింబిస్తుంది. హిందూమతంపై అచంచల విశ్వాసం ఉన్నవారే తిరునామం ధరిస్తారు. దీనివల్ల తిరుమలలోపనిచేసే అందరూ విధిగా హిందువులేనని తేటతెల్లంఅవుతుందని తెలుస్తుందని టిటిడి అధికారప్రతినిధి వివరించారు.



శనివారం చిట్యాలలో మాట్లాడుతున్న మంత్రి పోచారం

# బ్యాంకులద్వారా చెల్లింపొద్దు

- వ్యవసాయానికి 9గంటల విద్యుత్ చాలు
- పంట పెట్టుబడి పథకంపై రైతుల సలహాలు
- చిట్యాల మండలంలో మంత్రుల పర్యటన
- పాల్గొన్న మంత్రులు పోచారం, గుంటకండ్ల

**నల్లగొండ, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ ఏడాది ఖరీఫ్ నుంచి పంట పెట్టుబడి ఎకరాకు వార్షికంగా రూ.8వేలు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఆ క్రమంలోనే అస్థవ్యస్థ భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టింది. ఇదే సందర ్భంలో రైతులకు పెట్టుబడిని ఏ విధంగా అందిచాలే అనే విషయమై ప్రభుత్వం సందిగ్దంలో ఉంది. వారికి నగదు రూపంలో ఇవ్వాలా..? బ్యాంకు ఖాతాలో జమ చేయాలా...? డెబిట్ కార్డులు అందించాలా..? అనే విషయమై ఆలోచనలు చేస్తోంది. ఆ సమయంలోనే రైతుల సూచనలు తెలుసుకోవడానికి శనివారం నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తిలో రైతులతో ముఖాముఖి జరిగింది.

ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి పైకాన్ని వేయొద్దని కోరారు. అదే సందర్భంలో పోస్టాఫీస్ ఖాతాల ద్వారా కాని, ప్రత్యేకంగా అధికారులను నియమించి తమకు నేరుగా పైకం అందించేలా చూడాలన్నారు. 9గంటల నిరంతరాయ విద్యుత్ ఇస్తే సరిపోతుందని, 24గంటలు అవసరం లేదన్నారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎకరాకు రూ.8వేలు పంట పెట్టుబడి ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రాష్ట్రంలో దాదాపు 72లక్షల రైతు కుటుంబాలుంటే 1.42 కోట్ల ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది ఇందుకోసం రూ.5,700కోట్లు ప్రభుత్వం భరిస్తుందన్నారు. రైతుల కోసం నిరంతరం ఆలోచిస్తున్న పార్టీ టిఆర్ఎస్ అని చెప్పారు. విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌తో పాటు తాను కూడా రైతు కుటుంబం నుంచే వచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, మునుగోడు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# దిల్‌సుఖ్‌నగర్‌లో కెఎల్ఎం ఫ్యాషన్ మాల్ ప్రారంభం

## కెఎల్ఎం ఫ్యాషన్ మాల్‌ను ప్రారంభించిన హీరో, హీరోయిన్లు విజయ్ దేవరకొండ, అను ఇమాన్యుయెల్



జ్యోతిప్రజల్వన చేస్తున్న సిని హీరో విజయ్ దేవరకొండ, సినీ హీరోయిన్ అను ఇమాన్యుయెల్

**మలక్‌పేట, జనవరి 6, ప్రభాతవార్త:** దిల్‌సుఖ్‌నగర్‌లో కెఎల్ఎం ఫ్యాషన్ మాల్‌ను సినీహీరో విజయ్ దేవరకొండ, సినీ హీరోయిన్ అను ఇమాన్యుల్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించి జ్యోతిప్రజల్వన చేశారు. ఈ సందర్భంగా వారు ఫ్యాషన్ మాల్‌లో తిరిగి సందడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిల్‌సుఖ్‌నగర్‌లో కెఎల్ఎం ఫ్యాషన్ మాల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అన్నివర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో ప్రస్తుత ఫ్యాషన్లకు అనుగుణంగా దుస్తులను ఫ్యాషన్ మాల్‌లో ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నిర్వాహకులు మాట్లాడుతూ కెఎల్ఎం ఫ్యాసన్ మాల్‌ను అమీర్‌పేట, కూకట్‌పల్లిలో ఏర్పాట ుచేయడం జరిగిందని తెలిపారు. కొద్దిరోజులక్రితం వైజాగ్ జగదాంబ సెంటర్‌లో ఏర్పాటు చేశామని, ప్రస్తుతం దిల్‌సుఖ్ నగర్‌లో ఏర్పాటుచేసిన మాల్ 4వ దని వివరించారు. తమ ఫ్యాషన్ మాల్‌లో అప్పుడే పుట్టిన చిన్నారుల నుంచి పెద్దవారికోసం ప్రముఖ బ్రాండ్లకు సంబంధించి అన్నిరకాల దుస్తులు లభ్యమవుతాయన్నారు. సుమారు 2 లక్షల స్టైల్స్ ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రారంభ ధర రూ. 250 నుంచి మొదలవుతాయన్నారు. ఆధునాతన మార్కెట్‌కు అనుగుణంగా అత్యుత్తమ రెడీమేడ్ విభాగం, వివిధరకాల రంగులలో చక్కటి దుస్తులు అందుబాటు ధరల్లో ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. వివాహాది శుభకార్యాలు, పార్టీవేర్ దుస్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఘనంగా జరిగిన మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని తిలకించడానికి ప్రజలు పెద్దఎత్తున తరలిరావడంతో దిల్‌సుఖ్‌నగర్‌లోని కెఎల్ఎం ఫ్యాషన్ మాల్ ఆవరణలో సందడి వాతావరణం నెలకొంది.

# ఎంసెట్ స్కాంపై ఛార్జిషీటు దాఖలుకు రెడీ అవుతున్న సిఐడి

- స్కాంలో ప్రధాన నిందితుడుగా ఎస్‌బి సింగ్,
- సహ నిందితులుగా సోనీసహా జెఎన్‌టియు అధికారులు, ఢిల్లీ ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకుల పేర్లు?
- జెఎన్‌టియు అధికారులు ఢిల్లీ ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకుల పాత్రపై సిఐడికి పక్కా ఆధారాలు
- ఛార్జిషీటు దాఖలుకు ముందు మరిన్ని అరెస్టులు?

హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన 2016 తెలంగాణ ఎంసెట్ 2 స్కాంపై సుదీర్ఘ విచారణ తరువాత ఛార్జిషీటు దాఖలు చే సేందుకు సిఐడి రెడీ అవుతోంది. ఏడాది న్నర కాలానికి పైగా సాగిన ఈ విచారణలో మొదటి ముద్దాయిగా శివబహదూర్ సింగ్ అలియాస్ పండిట్, ఉరఫ్ ఎస్‌బి సింగ్ (37), సహ నిందితులూ అనూప్‌కుమార్ సింగ్ అలియాస్ సోని (28)లతో పాటు ఈ పరీక్షలు నిర్వహించిన జెఎన్‌టియు అధికారులు కొందరు, ఢిల్లీ ప్రింటింగ్ ప్రెస్ ని ర్వాహకులు మరికొందరిని ఛార్జిషీటులో సిఐడి పేర్కొనబోతోందని సమాచారం. ఇదే సమయంలో ఛార్జిషీటు దాఖలుకు ముందు ఈ స్కాంలో మరికొన్ని అరెస్టులు జరి గే అవకాశాలు వున్నట్లు తెలిసింది. మరోవైపు ఈ స్కాంలో జెఎన్‌టియు అధికారులతో పాటు ప్రశ్నా పత్రాలను ముద్రించిన ఢిల్లీ ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకుల హస్తం వుందని సిఐడికి పక్కా ఆధారాలు లభించినట్లు సమాచారం. ఈ క్రమంలో వారికి కోట్లాది రూపాయలు ముడుపులు అందినట్లు సిఐడికి ఆధారాలు లభించినట్లు సమా చారం. మొత్తం మీద ఎంసెట్ 2 స్కాం సంవత్స రంన్నర తరువాత కూడా సంచలనం సృష్టిస్తూనే వుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇక్కడి సర్కారు నిర్వహించిన రెండవ ఎం.సెట్ పరీక్షలు ప్రభుత్వ ప్రతిష్టను మసకబారేలా చేయడం తెలిసిందే. తెలంగాణ 2016 ఎంసెట్ 2 స్కాంగా పిలువబడుతున్న ఈ గోల్‌మాల్‌పై మొదట మీడియాలో వార్తలు రావడం, అనంతరం ఇది నిజమని పోలీసులు తేల్చడంతో మొత్తం పరీ క్షలను రద్దు చేసిన సర్కారు సిఐడి చేత విచారణకు ఆదేశించడం విదితమే. కాగా ఈ కేసు విచారణ సుదీర్ఘంగా సాగడం గమనార్హం. మొదట ఈ స్కాంలో తెలంగాణ, ఎపితో పాటు కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలకు చెందిన వారు నిందితులుగా వుండగా ఇందులో 50 మందికిపైగా అరెస్టయ్యారు. చివరగా గత ఏప్రిల్ నెలలో అసలు నిందితులైన ఉత్తరప్రదేశ్‌లోని జవన్‌పూర్ జిల్లా జలాల్‌పూర్‌కు చెందిన ఎస్‌బి సింగ్, అదే ప్రాంతానికి చెందిన అనూప్‌కుమార్ సింగ్‌లను అరెస్టు చేయడం తెలిసిందే. స్థిరాస్థి డీలర్ అయిన ఎస్‌బి సింగ్ ఉన్నత విద్యను చదివి దారితప్పాడు. 2005 నుంచి దేశ వ్యాప్తంగా ప్రముఖ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను లీక్ చేసే వాడు. ఇందుకుగానూ ఒక బలమైన నెట్ వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. దేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రంలో ముఖ్యమైన పరీక్షలు జరిగినా లేదా ఉద్యోగాల భర్తీకి సంబంధించిన పరీక్షలు జరిగినా ఎస్‌బి సింగ్ ముఠా అక్కడ వాలిపోయేది. ఆయా ప్రాంతాలలోని తన ఏజెంట్ల ద్వారా ప్రశ్నా పత్రాలను ముందుగానే తెప్పిం చుకుని, తనతో నమ్మకంగా వున్న వారికి లక్షలాది రూపాయలకు ఈ ముఠా అమ్మేది. ఈ క్రమంలో అనూప్ కుమార్ ఎస్‌బి సింగ్‌కు కుడి భుజంగా వుంటూ సహాక రించే వాడు. ఇదే క్రమంలో 2016లో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన డిఎంఆర్‌సి పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజితో పాటు అదే ఏడాది తెలంగాణ ఎంసెట్ 2 స్కాంలో ను ఎస్‌బి సింగ్ ముఠా ముఖ్య పాత్ర వహించింది. కాగా పరారీలో వున్న ఎస్‌బి సింగ్, అనూప్‌కుమార్ సింగ్‌లను వారి సొంత ప్రాంతంలో సిఐడి అధికారులు గత ఏప్రిల్ నెలలో అరెస్టు చేశాక తెలంగాణ ఎంసెట్ 2 స్కాంలో అనేక కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశ వ్యాప్తంగా పది ముఖ్యమైన పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను ముందుగానే లీక్ చేసిన ఎస్‌బి సింగ్ ఇందుకోసం తనకు అనుకూలంగా వ్యవహరించే వారికి కోరినంత డబ్బులు ఇచ్చేవాడు. రెండు లేదా మూడు నెలల ముందుగానే అక్కడకు చేరుకుని పక్కా స్కెచ్ వేసి ప్రశ్నా పత్రాలను తీసుకుంటాడు. ఈ క్రమంలోనే తెలంగాణ ఎంసెట్ స్కాంలో ప్రశ్నా పత్రాన్ని సేకరించి కోట్ల రూపాయాలు సంపాదించాడు. కాగా తాను సేకరించిన ఎంసెట్ ప్రశ్నా పత్రాలను కొందరు జెఎన్‌టియు అధికారులతో పాటు ఢిల్లీ ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు తనకు ఇచ్చి నట్లు ఎస్‌బి సింగ్, అనూప్‌కుమార్ సింగ్‌లు వెల్లడించినట్లు సమాచారం. ఇందుకుగానూ వారికి కోట్లాది రూపాయలు ఇచ్చినట్లు వారు చెప్పారని తెలిసింది. ఈ స్కాంలో జెఎన్‌టియు అధికారులు, ఢిల్లీ ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకుల పాత్రపై సిఐడి మొదటి నుంచి అనుమానాలు చెందుతూనే వుంది. చివరకు సిఐడి అధికారులు అనుమానిం చినట్లుగానే వివరాలు వెల్లడవడంతో వారు షాక్‌కు గురయ్యారు. ఈ క్రమంలో జెఎన్‌టియు నుంచి ఎంసెట్ 2 పరీక్ష నిర్వహణ మినిట్స్ వివరాలను సిఐడి సేకరించిం ది. ఇదే సమయంలో ఈ మినిట్స్‌లో వున్న అనేక అంశాలు సిఐడి అధికారులను నివ్వెర పరిచినట్లు తెలిసింది. ఇదే సమయంలో ఢిల్లీ ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకుల పా త్రపైనా సిఐడి విచారణ చేబట్టింది. కొద్ది రోజులుగా సాగిన ఈ విచారణ ఇటీవల కొలిక్కి వచ్చినట్లు సమాచారం. ఈ విచారణ ఆధారంగా ఎంసెట్ స్కాంలో జెఎన్‌టి యు అధికారులు కొందరి పాత్ర వుందని సిఐడి నిర్ధారణకు వచ్చినట్లుగా తెలిసింది. ఇదే సమయంలో ప్రశ్నా పత్రాలు ముద్రించిన ఢిల్లీ ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులకు కూడా ఇందులో వాటా వుందని సిఐడి నిర్ధారించినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఎంసెట్ 2 స్కాంలో జెఎన్‌టియు అధికారులు, ఢిల్లీ ప్రింటింగ్ ప్రెస్ అధికారులు కొం దరికి ఎస్‌బి సింగ్ కోట్లాది రూపాయలు నజరానాలుగా ఇచ్చినట్లు సిఐడి సమాచారం సేకరించినట్లు తెలిసింది. ఎంసెట్ స్కాంపై ఛార్జిషీటు దాఖలుచేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు వచ్చే వారం పది రోజుల్లో దీనిపై నాంపల్లి కోర్టులో ఛార్జిషీటు దాఖలుకు సిఐడి రెడీ అవుతున్నట్లు సమాచారం. అంతకు ముందు ఈ స్కాంలో ఇంకొందరిని సిఐడి అరెస్టు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మంద కృష్ణపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది: కిషన్‌రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

**సైదాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** మంద కృష్ణపై, ఎంఆర్‌పిఎస్‌పై టిఆర్ఎస్ ప్రభుత్వం కక్ష సాధింపుకు పాల్పడుతుందని బిజెపి శాసనసభాపక్ష నేత కిషన్‌రెడ్డి అన్నారు. చంచల్‌గూడ జైలులో ఉన్న మంద కృష్ణను ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డితో కలిసి పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ ఎలాంటి ధర్నాలు, ఉద్యమాలు, నిరసనలు చేయకుండా ప్రభుత్వం నిర్భంధంతో వ్యవహరిస్తుందన్నారు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన ధర్నాచౌక్‌ను ఎత్తివేశారని అన్నారు. ఎవరు కూడా తమ సమస్యల మీద ధర్నా చేయడానికి వీలు లేకుండా హుకూం జారి చేసి ప్రభుత్వం నిజాం కాలం నాటి నిర్భంధాన్ని కొనసాగిస్తుందన్నారు. ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను టిఆర్ఎస్ కొనసాగిస్తుందన్నారు. నిజాంల అడుగు జాడల్లో నడుస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరని అన్నారు. ముస్లిం రిజర్వేషన్ కోసం ఢిల్లీలో ధర్నా చేస్తామని చెబుతున్న ముఖ్యమంత్రి ఇక్కడ ఎందుకు ధర్నాలకు అనుమతించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని అన్నారు. టిఆర్ఎస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. భారతి పోలీసుల ఘర్షణలో చనిపోయిన తర్వాత అన్ని పార్టీల సంతకాలను తీసుకుని కేంద్రానికి పంపుతామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు తన మాటను నిలబెట్టుకోలేదన్నారు. శాసనసభలో ఇచ్చిన మాటకు ముఖ్యమంత్రి కెసిఆర్ కట్టుబడలేదన్నారు. ఖమ్మంలో రైతులు గిట్టుబాటు ధరకోసం ధర్నా చేస్తే వారిపై అక్రమ కేసులు పెట్టి బేడీలు వేసి జైలుకు పంపించారని, అదేవిధంగా నేరెళ్లలో దళితులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ధర్నా చేస్తే వారిపై లాఠీఛార్జి చేసి దేశ ద్రోహం కేసులు పెట్టారని ఆయన విమర్శించారు. నిరుద్యోగులు ఉస్మానియాలో ఆందోళన చేస్తే వారిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. మందకృష్ణపై పెట్టిన అక్రమ కేసులను భేషరతుగా ఉపసంహరించుకుని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### గవర్నర్ జోక్యం చేసుకోవాలి

ప్రజాస్వామ్య వ్యతిరేకంగా పనిచేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత, ప్రజాసామ్య బద్ధంగా సంస్థలు, రాజకీయ పార్టీలు పని చేసుకునే విధంగా అవకాశం కల్పించాల్సిన బాధ్యత గవర్నర్‌పై ఉందని కిషన్‌రెడ్డి అన్నారు. మాజీ కేంద్ర మంత్రిని గవర్నర్ చీప్ ఫెలో అన్నారని కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తల గురించి విలేకరులు అడుగగా కిషన్‌రెడ్డి స్పందిస్తూ ఒకవేళ అలా అని ఉంటే ఆ రకంగా అనడం తప్పని అన్నారు.

# కేంద్రం వెంటనే గవర్నర్‌ను భర్తరఫ్ చేయాలి: కేంద్ర మాజీ మంత్రి సర్వే

**సైదాబాద్, జనవరి 6 ప్రభాతవార్త:** కేంద్రం వెంటనే గవర్నర్‌ను భర్తరఫ్ చేయాలని మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. చంచల్‌గూడ జైలులో ఉన్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను సిరిసిల్ల రాజయ్యతో కలిసి పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ న్యాయబద్ధమైన ఎస్‌సి వర్గీకరణకోసం పోరాడుతున్న మందకృష్ణను జైలులో పెట్టడం అప్రజాస్వామికమని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ హిట్లర్‌లా వ్యవహరిస్తున్నారని, మందకృష్ణను జైలులో పెట్టినంత మాత్రాన ఉద్యమం ఆగదన్నారు. ఎస్‌సి వర్గీకరణ గురించి త్వరలోనే కాంగ్రెస్ పార్టీ కార్యాచరణను ప్రకటిస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లినా స్పందన లేదన్నారు. కేంద్రం వెంటనే గవర్నర్‌ను భర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్‌సి వర్గీకరణకోసం ప్రధాన మంత్రి అన్ని పార్టీలను కలవడానికి సమయం ఇచ్చినా ముఖ్యమంత్రి కెసిఆర్ దానిని రద్దుచేయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దళితుల వ్యతిరేకి కాబట్టే ఉప ముఖ్యమంత్రి రాజయ్యను తొలగించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను తెలియజేయడానికి గవర్నర్ వద్దకు వెళితే.. హెడ్‌మాస్టర్ పిల్లలను బెత్తంతో బెదిరించిన విధంగా మాజీ మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలుగా ఉన్న తమపై, పిసిసి అధ్యక్షుడు, సిఎల్‌పి లీడర్‌పై గవర్నర్ ఫైర్ కావడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ కార్యకర్తలా, టిఆర్ఎస్‌కు వత్తాసు పలుకుతూ, టిఆర్ఎస్ వకాలత్ పుచ్చుకున్నవిధంగా ముఖ్యమంత్రిని, కెటిఆర్‌ను ఏమీ అనవద్దని, ఇసుక మాఫియా గురించి మాట్లాడ వద్దని గవర్నర్ అంటున్నారని ఆయన ఆరోపించారు. తండ్రిలాగా రాష్ట్రంలోని ప్రజలందరికీ న్యాయం చేయాలని, నియంతలాగా పాలన చేయవద్దని ముఖ్యమంత్రికి చెప్పమని అడిగినందుకు గవర్నర్ కూడా నియంతలా, దళిత వ్యతిరేకిలా ప్రవర్తిస్తే మాకు దిక్కెవరని ఆయన ప్రశ్నించారు. మందకృష్ణను జైలు పెట్టినంతమాత్రాన ఉద్యమం ఆగదన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మాదిగలు మందకృష్ణలై ఉద్యమంలో పాల్గొంటారని అన్నారు. ఎస్‌సి వర్గీకరణ తమ జన్మహక్కని అన్నారు. ప్రభుత్వం మెడలువంచి ఎస్‌సి వర్గీకరణను సాధించుకుంటామని అన్నారు. మాదిగల గురించి తన ప్రాణాలైన అర్పిస్తానని అన్నారు. నిరసన వ్యక్తం చేయడానికి వేదికగా ఉన్న ధర్నాచౌక్‌ను ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు.

# 31 జిల్లాల్లో కొత్త కోర్టుల నిర్మాణం చేపట్టాలి

## బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ సమావేశంలో వక్తల డిమాండ్

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్తగా ఏర్పాటుచేసిన 31 జిల్లాల్లో జిల్లా కోర్టుల నిర్మాణం..పాత వాటిలో మౌలిక సదుపాయాల కల్పన, సిబ్బ ంది నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి లీగల్‌సెల్ సమావేశం డిమాండ్ చేసింది. శనివారం బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది రవీందర్ విశ్వనాథ్ అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈసమావేశంలో పలు డిమాండ్లను ప్రభుతా ్వనికి చేశారు. అందులో ప్రధానంగా 31 జిల్లాల్లో అడ్వకేట్లకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలన్నారు. న్యాయవాదులకు ఆర్థిక సాయం, ఇన్సూ రెన్స్, ఆరోగ్య బీమా తదితర సంక్షేమ పథకాలను సత్వరమే అందించాలని కోరారు. జూనియర్ అడ్వకేట్లకు.. ప్రధానంగా బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాల వా రికి ఆఫీసు ఏర్పాటు. ఫర్నిచర్, లైబ్రరీ, ఇతర సౌక ర్యాల కోసం ఆర్థిక సాయం అందజేత, స్టయిఫండ్‌ను అందించాలని ఈ సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈమేరకు చేసిన తీర్మానాలను ప్రభుత్వానికి పంపింది. కేంద్ర మాజీ మంత్రి, దత్తాత్రేయ, బిజెపి శాసనసభా పక్షనాయకుడు జి. కిషన్‌రెడ్డి, మండలిలో పార్టీ ఫ్లోర్‌లీడర్ ఎన్. రాంచందర్‌రావు, జాతీయ నాయకులు ఎన్. ఇంద్రసేనారెడ్డి, లీగల్ అండ్ లెజిస్లేటివ్ అఫైర్స్ కమిటీ చైర్మన్ ఎ.నర్సింహారెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాసులు ప్రసంగిస్తూ రాష్ట్రంలో న్యాయశాఖలో నెలకొన్న సమస్యలను వివరించారు. ప్రధానంగా హైకోర్టు విభజన తొందరగా పూర్తి చేయాలని కోరారు.

# జైలు నుంచి విడుదలైన ఎంఆర్‌పిఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు లత

**సైదాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** చంచల్‌గూడ మహిళా జైలులో ఉన్న ఎంఆర్‌పిఎస్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు లత మాదిగ శనివారం బెయిలుపై విడుదలయ్యారు. ఎస్‌సి వర్గీకరణను డిమాండ్ చేస్తూ ఉపవాస దీక్షకు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణకు మద్దతుగా దీక్షకు దిగిన లతను పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించిన విషయం విదితమే. చంచల్‌గూడ కారాగారంలో ఉన్న కిషన్‌తో పాటు మరికొందరు ఎంఆర్‌పిఎస్ కార్యకర్ ్తలు కూడా జైలు నుంచి విడుదలయ్యారు.

# పంజగుట్ట పోలీసుస్టేషన్‌కు జాతీయస్థాయిలో ద్వితీయ అవార్డు



హోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నుంచి ట్రోఫీ అందుకున్న ఇన్‌స్పెక్టర్ రవీందర్

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖకు మరో ప్రతిష్టాత్మకమైన అవార్డు వచ్చింది. రాష్ట్ర పోలీసు విభాగం అనేకఅంశాలలో జాతీయ, అంతర్జా తీయ స్థాయిల్లో అనేక అవార్డులు అందుకోవడం తెలిసిందే. తాజాగా పోలీసు స్టేషన్ల ని ర్వహణ, కేసుల దర్యాప్తు, ఫిర్యాదుల స్వీకరణ, విచారణలో అనుసరిస్తున్న అధునాతన పద్దతులు, నేరగాళ్ల పట్టివేతతో పాటు ఐటి వినియోగంలో ఆచరిస్తున్న విధానాలు, ప్రజా మితృత్వ పోలీసింగ్‌పై జాతీయ స్థాయిలో హోంశాఖ ఆధ్వర్యంలోని క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన పోటీలో నగరంలోని పంజగుట్ట పోలీసు స్టేషన్‌కు ద్వితీయ అవార్డు దక్కింది. మధ్యప్రదేశ్‌లోని టేక్నాపూర్‌లోగల బిఎస్ఎఫ్ అకాడమిలో శనివారం జరిగిన అన్ని రాష్ట్రాల డిజిపి, ఐజిపిల వార్షిక సదస్సులో ఈ అవార్డును పంజగుట్ట ఇన్‌స్పెక్టర్ ఎస్.రవీందర్‌కు కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ డిజిపి మహేందర్ రెడ్డి సహా అన్ని రాష్ట్రాల డిజిపిలు పాల్గొన్నారు. పోలీసు స్టేషన్ల నిర్వహణపై కేంద్ర హోం శాఖ జాతీయ స్థాయిలో ఒక పద్దతిని అనుసరించేందుకు నిర్ణయించి ఇందుకుగానూ దేశ వ్యాప్తంగా పది ఉత్తమ పోలీసు స్టేషన్లను ఎంపిక చేసింది. పోలీసింగ్‌లో మరింత నాణ్యతను పెంచడం, సిటీజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను మరింత అభివృద్ధి చేయడం ఇందులో ముఖ్యమైనది కావడం గమనార్హం.

# కోడి పందేల వెనుక కోట్ల రూపాయల జూదం



వి.ఎ నారాయణ





దక్షిణ భారతదేశంలో పలు రాష్ట్రాల్లో హిందూ సోదరులు అత్యంత ప్రీతిగా జరుపుకునే సంక్రాంతి పండుగకు భిన్నంగా రాష్ట్రంలో ఉభయగోదావరి జిల్లాల్లో కోడిపందాలు లేకుండా సంక్రాంతి సంబరాలుండవు. ఆ సంబరాలు అనవాయితీగా జూదంగా మారి దేశ,విదేశీ పందెపురాయుళ్ల ఆకర్షితులు కావడం రాష్ట్రంలో పెద్దపందెంగా మారింది. భారీ ఎత్తున కోళ్ళను చంపడమే కాక,జోరుగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. కోళ్ళహింస, అసాంఘిక కార్యకలాపాలపై తరచూ హైకోర్టును ఆప్రాంతీయులు ఆశ్రయించడం జరుగుతోంది. తాజాగా కలిదండి రామచంద్రరాజు వాటి నిర్వహణపై హైకోర్టుకు వెళ్ళగా పందేలు జరపకుండా చూడాలని అలా నిర్వహిస్తే ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, డీజీపీ, అధికార్లను బాధ్యులు చేస్తామని న్యాయమూర్తులు హెచ్చరించడమైంది. గత ఏడాది వందలకోట్లలో పందాలు జరగగా అప్పట్లో అధికారులు నామమాత్రంగా చర్యలు తీసుకొని పందాల సందర్భంగా రూ.9.72లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు కోర్టుకు నివేదిక సమరి ్పంచారు.దీంతో హైకోర్టు ఆ పందాలు నిర్వహించిన సంబంధిత ప్రాంత అధికారుల్లో 43మంది తహసీల్దార్లు,49మంది పోలీసు అధికారులపై ఆదేశాలు ఇవ్వడం విధితమే. ప్రస్తుతం రామచంద్రరాజు యధాప్రకారం మళ్లీ న్యాయస్థానాన్ని ఆశ్రయించడంపై కథ మొదటికి వచ్చి ఈ సంక్రాంతికి పందాలను అరికట్టాలని ఆదేశించింది. అయితే ఉభయ గోదావరి జిల్లాలో రాజకీయపార్టీ నేతలు, మాఫియా బరితెగించి, ప్రభుత్వ ఆదేశాలను కూడా లెక్కచేయకుండా కోడిపందాలు లేకుండా సంక్రాంతి పండగ నిర్వహించుకోలేమని ప్రత్యక్షంగా,పరోక్షంగా బేఖాతరు చేస్తూ పందాలకు సర్వం సిద్ధం చేసుకొంటున్నారు.పందేపు రాయళ్ళు తాము సంప్రదాయంగా కోడికి కత్తికట్టకుండా 'డింకీ' పందెం ద్వారా ఆట నిర్వహిస్తామని నమ్మబలుకుతూ ఆముసుగులో పందేల నిర్వహిణకు చర్యలు చేపట్టారు.ఈ పందాలకు ఉభయరాష్ట్రాలకు చెందిన పలు ప్రాంతాలనుంచి జాతి కోడిపుంజులనే కాక పాకిస్థాన్ పుంజులపేరిట ఇండోనేషియా, మలేషియా,తైవాన్ అసీలీ బ్రీడ్‌లను పందెపురాయుళ్ళు తెప్పించారు. అలాగే పాకిస్థాన్‌లోని సింధ్ ప్రాంతంలోని బ్రీడ్‌లను హైదరాబాద్ పాతబస్తీవాసులు తెప్పించి పెంపకాలను చేసిన వారినుంచి పందెపురాయుళ్ళు లక్షలు వెచ్చించి కొనుగోలు చేశారు.ఆ కోడిపుంజులతోపాటు వివిధ రాష్ట్రాలనుంచి దేగకన్ను, ఈక కాలి అరె, తోక, మెడ, ముక్కులతో నిగనిగలాడే జాతిరకాలైన దేగ, నెమలి, మైల, కాకి, పింగళ, సేతువా ,పర్ల ,రసంగి, పచ్చదేగ, అబ్రాస్, కాకిడేగ, కొక్కురాయి తదతర రకాల కోడిపుంజులను దిగుమతి చేసుకున్నారు.కోడిపందాల రాయుళ్ల గల్ఫ్, వివిధ దేశాలకు వెళ్ళిన వారంతా ఇప్పుడిప్పుడే స్వగ్రామాలకు చేరుకొంటున్నారు.ఇక ప్రతిపక్షం, స్వపక్షం అని తారతమ్యం లేకుండా ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా ఏకమై పందెం కాయడానికి ప్రత్యక్షంగా మరి దండోరావేసి పందెం ఖచ్చితంగా నిర్వహిస్తామని ప్రకటించారు.కొంతమంది నేతలు పందెం జరిగే ప్రాంతాల్లో సినిమా సెట్టింగ్‌ల తరహా భారీ సెట్టింగులతో అలంకరణలు ఏర్పాట్లు చేస్తున్నారు.పందేలపై అధికార పార్టీ అగ్రనేతలే విస్తృతంగా ప్రచారం చేయిస్తూ తమసత్తా చాటుకుంటున్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పందాలు జరపవద్దంటూ నేతలను ఆదేశించినా చాలామంది తమపని తాము చేసుకుపోతున్నారు.పందాలను జూదంగా మార్చనున్నారు. ఉభయగోదావరి జిల్లాలకు చెందిన అధికారపార్టీ పార్లమెంట్ సభ్యుడు,ముగ్గురు ఎమ్మెల్యేలు,పలువురు బిజెపినేతలే పందెం గోదాలో దిగి తాము ఉన్నాము ఎవ్వరు భయపడాల్సిన పనిలేదని భరోసా ఇస్తున్నారు. దీంతో ప్రభుత్వ ప్రతిష్ట దిగజారుతోందని ఒక వర్గం వాదిస్తున్నా పందాల నేతలు ఒకమెట్టు కూడా దిగడంలేదు.దీంతో విదేశాల్లో ఉన్నఈ ప్రాంతానికి చెందిన ఉద్యోగస్తులు కువైట్, దుబాయ్, సింగపూర్ మలేషియా,అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని ప్రముఖులు, స్వదేశంలోని కర్ణాటక, తెలంగాణా, తమిళనాడు, మహారాష్ట్ర, ఢిల్లీ,ఒడిస్సా రాష్ట్రాలనుంచి రెండురోజులుగా గమ్యం చేరుకొంటున్నారు. ఇకవారికి సంబంధించిన స్నేహితులు, బంధువులు, జూదర్లు ఉభయగోదావరి జిల్లాల బాటపట్టారు.,అలాగే పందెం కాయడానికి పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, క్రికెట్ బుకీలు, బెట్టర్లు, రియల్టర్లు, మట్కా, గుర్రపు జూదర్లు రేపో,మాపో తాము బుక్ చేసుకున్న లాడ్జీలకు,తాము ఏర్పాటు చేసుకొన్న స్థావరాలకు చేరుకోనున్నారు. అక్కడి ఆట నిర్వాహకులు పెద్దఎత్తున ఏర్పాటు చేసిన విడిదికి ప్రముఖులు గుట్టుచప్పుడు కాకుండా చేరనున్నారు.

> బొబ్బిలి యుద్ధం, పల్నాటి యుద్ధం చరిత్రలు అందరికీ తెలిసిందే. బొబ్బిలి యుద్ధానికి, పల్నాటి యుద్ధానికి పగద్వేషాలే దారి తీశాయి. బొబ్బిలి, విజయనగర సంస్థానాల మధ్య పౌరుషాలను రెచ్చగొట్టడానికి కోడి పందాలు కారణమయ్యాయి. విజయనగరం వారి కోడి ఓడిపోవడం, బొబ్బిలి కోడి గెలుపొందడం విజయనగర విజయరామరాజుకు ద్వేషాన్ని రగిల్చింది. ఈ ద్వేషమే చివరకు బొబ్బిలి యుద్ధానికి దారి తీసింది. పల్నాటి పాలకులు నాగమ్మ,బాలచంద్రుడు మధ్య ద్వేషం రగలడానికి కోడిపందాలే కారణమయ్యాయి. అయితే అప్పటి పందాలు పౌరుషానికి ప్రతీక కాగా ఇప్పటి పందాలు కేవలం మోసపూరిత జూదంగా వర్ధిల్లుతుండడం విశేషం.

వారిలో ప్రముఖ సినీనిర్మాతలు,డైరెక్టర్లు,రాజకీయ నాయకులు అధికంగా ఉన్నారు.అయితే పండుగ సరదా లో భాగంగా కోడిపుంజుల ఆటను వీక్షించడానికి కొంత మంది పనికట్టుకొని వస్తున్నారు.ఇక్కడి జూదం చూసిన తర్వాత వారు సైతం పందెకాయడానికి సుముఖత చూపే అవకాశాలున్నాయి.ఈ పందాలు ఆంధ్ర రాష్ట్రంలోనే ప్రముఖంగా బీమవరం, వెంప, శ్రీరాంపూర్, జువ్వల పాలెం, కాజా, పేరుపాళం, లక్ష్మీశ్వరం, కలవ పూడి, విజయవాడ గన్నవరం,ఐ.బీమవరం,పాలకొల్లు రాజమండ్రి, పూలపల్లె, నరసాపూర్, ప్రాంతలతోపాటు విశాఖ పట్నం, గుంటూరు ప్రకాశం కృష్ణాజిల్లాల్లో ఉభయగోదావరి జిల్లాల్లో ముమ్మరంగా సాగుతుంటాయి .ఇదిలా ఉండగా పందెం పుంజులను ఆట ఆడించేందుకు దేగకన్ను కలిగిన ట్రైనర్లను పిలిపించి పుంజులకు రాచమర్యాదలలో భాగంగా మంచి బలమైన శాకాహార, మాంసాహార పదార్ధాలను బల్లులను మరి బలవంతంచేసి తినిపిస్తున్నారు.వాటికి వ్యాయామం చేయించి చెరువులు,కొలనుల్లో ఈతను ఆడిస్తూ కసరత్తు చేయిస్తున్నారు. బయటకు కన్పించే పందెపు కోళ్ళపై ముందస్తు ఢీకొట్టిసున్నారు.కోడిపందెం ఆడించే ప్రముఖులు,వాటిని రంగంలో దింపే ట్రైనర్లతో పందెం కాచీ జూదర్లను తలక్రిందులు చేసి భారీఎత్తున పందెం గుంజుకోవడానికి కోళ్ళ పోట్లాటపై కూడ పెద్దఎత్తున మోసగించే ప్రయత్నాలకు ముందస్తుగా గుర్రపు పందాలు,క్రికెట్ బుకీలు,పేరుమోసిన పేకాట జూదర్లు సిండికేట్‌గా ఏర్పడుతున్నారు. పందెం రంగంలోని నిపుణులను మచ్చిక చేసుకొని పందెం కాయడానికి జూదర్లు వారిని ప్రసన్నం చేసుకొని గెలిచే పుంజుల అన్వేషణలో ఉన్నారు.గతంలో పలు ఆటల్లో గెలుపొందిన పుంజులపై జూదర్లు దృష్టిసారించినట్లు తెలిసింది. స్థానికంగా ఉన్న రాజకీయనేతలు వివిధ ప్రాంతాల నుంచి జూదం నిమిత్తం వచ్చిన వారినుంచే వసూళ్ళు చేయడానికి జూదంలో నెగ్గడానికి ఎత్తుగడలు వేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఇకపోతే పందెం ప్రాంతాల్లో మరో పక్క పేకాట,అశ్లీలడ్యాన్సులను కూడా నిర్వహణకు రంగం సిద్ధంచేశారు. కోడిపందేలను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలున్నా పోలీసు,రెవెన్యూ యంత్రాంగం కోడిపందేలను తమకు పండుగగా మార్చుకొని కొంత మంది ఉన్నతాధికారులే పందాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది.అధికారపార్టీ నేతల అండదండలతో పందెం జరుగుతుండడంతో సంబంధిత అధికారులు జూదం నివారిస్తే నేతలకు చెడ్డఅవుతామని వారితో రాజీతో ఉంటే తమకు ఆర్ధికంగా పండుగేనని సంబరపడుతూ పందెలపైన చూసీ చూడనట్లుగా నామమాత్రపు తనిఖీలతో సరిపెట్టనున్నారు. కొన్ని ప్రాంతాల్లో అధికార పార్టీనేతలు ఏడా దికోమారు సంక్రాంతి పండుగ వస్తోందని ఈ పండుగకు పిండి వంటలు, కొత్తబట్టలు,బోగిమంటలు,పశువుల పండుగ కార్యక్రమాల కంటే కోడిపందాల రంజు మిగిలిన కార్యక్రమాల్లో ఉండదని పండుగ అంటే కోడిపందెమేనని ఉభయగోదావరి జిల్లాల నేతలు,అధిక శాతంమగవారు వాధిస్తున్నారు.పనిలోపనిగా జూదరులు, అసాంఘిక శక్తులు ప్రవేశించడం అక్రమార్గంలో సంపాదనే ధ్యేయంగా పెట్టుకొని పైకి జూదరులు కోడిపందాలను పెద్దక్రీడగా (ఈవిట్) భావించి జూదంగా మార్చారు. సాంప్రదాయంగా కోడిపుంజుల కొట్లాట నిర్వహిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు శాంతి భద్రతలకు విఘాతం కూడ కలగదు.జూదర్లతో ప్రభుత్వానికి,సమాజానికి అన్నీ సమస్యలేనని చెప్పవచ్చును. రాజకీయ పార్టీనేతలు అసాంఘిక కార్యకలాపాలలో కూడా ఆదిపత్యపోరు కొనసాగిస్తూ ప్రభుత్వాన్నే బ్లాక్‌మెయిల్ చేస్తూ తమ పబ్బం గడుపుకొంటున్నారు.మొత్తంమీద కోడిపందాల నిర్వాహణలో అందరూ బాధ్యత వహించాల్సిందే. న్యాయస్థానాలను తప్పుదోవ పట్టించడానికి నేతలు అనేక రాచ మార్గాలను ఎంచుకొన్నారు. ఎలాగూ సంక్రాంతి ఈనెల 15తో ముగుస్తోంది.హైకోర్టు పందేల వ్యవహారం కేసును ఈనెల 29కి వాయిదా వేయడంతో జూదర్ల ఆనందానికి అవధులు లేవు.

# తెలుగు రాష్ట్రాలకూ అనుపమ కావాలి



మిట్టపల్లి శ్రీనివాస్

వ్యక్తి ప్రగతికి కీలక మైనవి సంపద, ఆరోగ్యం. ఈ రెండింటలో సంపద కరిగి పోయినా తిరిగి సాధించుకోవచ్చు. కానీ రెండోది ఆరోగ్యం. దీన్ని కోల్పోతే తిరిగి రాబట్టుకోవడం అసాధ్యం. అం దుకే ఆరోగ్యానికి మించిన ఆస్తిలేదని పెద్దలంటారు. కానీ సర్వం కల్తీమయమైన ప్రస్తుత తరుణంలో తాగేనీరు తినేతిండి పళ్లు కూరగాయలు ఆకు కూరలు విషంగా మారి మనిషి ఆరోగ్యాన్ని దారుణంగా దెబ్బతీ స్తున్నాయి. ఆధునిక వ్యాధులు మనిషి సగటు ఆయు ష్షను రోజురోజుకూ తగ్గించివేస్తున్నాయి.ఇలాంటి పరిస్థితిలో ఆహార భద్రత అనేది అత్యంత కీలకమై నది. కల్తీలేనివి తల్లిపాలు తప్ప అంతా కల్తీనేనని అంతా అనుకుంటున్న దయనీ యపరిస్థితి మనది. కల్తీలేని ఆహారంతోనే ఆహారభద్రత అని గమనించిన కేంద్రప్రభుత్వం ఆహారభద్రతా చట్టం తోపాటు ఆహార భద్రత యంత్రాంగాలను దేశమంతటా ఏర్పాటుచేయి స్తున్నది. కానీ కొన్ని రాష్ట్రాలే ఈ ఆహార భద్రత ప్రాముఖ్యాన్ని గుర్తిస్తున్నాయి. ఆహారభద్రత కమిషనర్లను నియమించి ఆరోగ్యభారత్‌కు బాటలు వేస్తున్నాయి. కానీ ఇలాంటి రాష్ట్రాలు కొన్ని మాత్రమే ఆహార భద్రత యంత్రాంగాలను ఏర్పాటుచేస్తూ ఆహార భద్రత చట్టాలను పటిష్టంగా అమలుచేస్తున్నాయి.

ఇందులో ప్రథమంగా చెప్పుకోవాల్సి వస్తే కేరళనే ఉదాహరణగా చెప్పవచ్చు.అక్కడ పాలనలో ఉన్న లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఆహారభద్రత శాఖను కమిషనర్‌ను యంత్రాంగాన్ని ఏర్పాటుచేసింది. అదృష్టం ఏమిటంటే ఈ యంత్రాంగం ఉన్న కొన్ని రాష్ట్రాల్లో అవి కాగితాలకే పరిమితం కాగా ఇక్కడ మాత్రం యువ మహిళా ఐఎఎస్ అధికారి టివి అనుపమ ఆహారభద్రత కమిషనర్‌గా రావడం. కేరళకే చెందిన ఈ యువ మహిళా అధికారిణి2010లో దేశంలోనే సివిల్స్‌లో నాలుగోర్యాంక్ సాధించి జాతీయ స్థాయిలో ప్రశంసలందుకున్నారు. ఆ తర్వాతకేరళలో తొలి ఆహారభద్రత కమిషనర్‌గా నియమితులై ఆ పదవికే అలంకారం తెచ్చి ఆరోగ్యంలో కేరళను ఉన్నత స్థానానికి తీసుకువచ్చారు.ఆ తర్వాతకలెక్టర్‌గా మొత్తం ఎల్‌డిఎఫ్ ప్రభుత్వంలోనే సంక్షోభం తెచ్చేలా ఎన్‌సిపికి చెందిన రవాణాశాఖ మంత్రి థామస్ చాంది భూఅక్రమణలను వెలుగులోనికి తెచ్చి మరింత సంచలనం సృష్టించారు. ఆమె ధైర్యంగా చాంది భూఆక్రమణపై ప్రభుత్వ ఆదేశాలమేరకు నివేదికలు ఇస్తే దాన్ని ఆ మంత్రి హైకోర్టులో సవాల్‌చేయడం, చివరకు అది ఆయన పదవికే ఎసరుకు తెచ్చి దేశవ్యాప్తంగా సంచలనమైంది. ఇన్ని సంచలనాలను నమోదుచేసుకున్న టివి అనుపమ అంటే కేరళలో ఓ సెలబ్రిటీలా మారి



టివి అనుపమ




పినరయి విజయన్

పోయారు. అన్ని వర్గాలకు ఆమె ఆదర్శంగా మారిపోయారు. ముఖ్యంగా దేశంలో ఆహార కల్తీ పెద్ద జాఢ్యంలా మారి మొత్తం ప్రజల ఆరోగ్యాలను గుల్లచేస్తుంటే ఆమె ఆహార కల్తీపై ఉక్కుపాదంమోపారు. కేవలం 15నెలల్లోనే కేరళలో అనారోగ్య ఆహారం లేకుండా చేశారు. వీటిని ఉత్పత్తిచేసే,పంపిణీచేసే విక్రయించే వ్యాపారుల గుండెల్లోరైళ్ల పరుగెత్తించారు. అనారోగ్య ఆహారంపై అనుపమ తన శాఖ వెబ్‌సైట్‌లో పెద్ద ఎత్తున ప్రచార ఉద్యమం చేసారు. దీనికి ప్రజలు విపరీతంగా ఆకర్షితులయ్యారు. తినే పళ్ల,కూరగాయలు, ఆకుకూరలు, బియ్యంలో నూనెలో, నెయ్యిలో కల్తీ ఉందనే అనుమానం వస్తేచాలు పాపులర్ బ్రాండ్స్ అని కూడా వదలకుండా వాటి శాంపిల్స్‌ను ప్రయోగశాలకురప్పించారు.నిపుణులచేత వాటిని కల్తీవని ఆధారాలతో సహా నిరూపించి వాటిని కోర్టుల్లో ప్రవేశపెట్టారు.మొత్తంగా 15నెలల్లో అనుపమ ఆరువేల శాంపిళ్లను సేకరించి వాటిని కల్తీలని శాస్త్రీయంగా నిర్ధారించి 750దాకా కేసులు పెట్టారు. ఇవన్నీ ప్రస్తుతం శిక్షలు పడేదశలో ఉన్నాయి. ఇపుడు కేరళఅంతటా కల్తీ అనేది కనిపించడం లేదు.వ్యాపారుల, ఉత్పత్తిదారుల్లో కూడా మా ర్పువచ్చింది. చివరకు వీటినివినియోగించే ప్రజల్లో కూడా అనుపమ తమ వెబ్‌సైట్‌ద్వారా చైతన్యం కలిగించారు.అనుపమ ఈశాఖ కమిషనర్‌గా రాకముందు కేరళకు 70శాతందాకా పళ్లకూరగాయలు, ఆకుకూరలు పొరుగునఉన్న కర్నాటక,తమిళనాడునుంచి వచ్చేవి. ఇవన్నీ రసాయనాలతో నిండి ఉండేవి.రంగుకోసం, రుచికోసం తాజాదనం కోసం వ్యాపారులు రసాయనాలు కలిపితే రైతులు దిగుబడికోసం పురుగుమందులు చల్లేవారు. వాటిని వాడిన ప్రజలు పెద్ద ఎత్తున కేన్సర్ బారిన పడుతున్నారని అనుపమ తన వెబ్‌సైట్‌లో దృశ్యాత్మకంగా తెలియజేశారు. దీని కన్నా సేంద్రీయ వ్యవసాయంతో పళ్ల,కూరగాయలు ఆకుకూరలు ఇంటిముందే పండించుకోవచ్చని చెప్ప డమే కాకుండా ప్రభుత్వానికి వాటివిత్తనాలను నార్లను ఉచితంగాసరఫరా చేయాలని సూచించారు.ప్రభుత్వం కూడా సహకరించడంతో ఇల్లున్న ప్రతి ఒక్కరూ కూరగాయలను వాడటం ఆకుకూరలను పెరట్లోనే ఎలాంటి రసాయనాలు లేకుండా పండించి తాము వినియోగించడమే కాకుండా మార్కెట్ లోనికి అమ్మకానికి పంపించారు. ఇది ఏ ఉపాధి లేని వారికి ఉపాధిగా మారింది. చివరకు ప్రస్తుతం కేరళ వీటిని పొరుగురాష్ట్రాలనుంచి దిగుమతిచేసే దశ నుంచి ఆర్గానిక్ ఉత్ప త్తులను ఎగు మతిచేసే దశకు చేరింది. ఇదంతా ఒక్క మహిళతోనే సాధ్యమైంది. అది 15 నెలల్లోనే. ఇంతకీ ఆమె ట్విట్టర్‌నో,ఫేస్‌బుక్‌నో వాట్సాప్‌నో సామాజికమాధ్యమంగా వాడలేదు. తనశాఖ వెబ్‌సైట్‌నే ఉపయోగించి ఆహా రకల్తీపై ప్రజల్లో విప్లవాత్మక చైతన్యాన్ని తీసుకువచ్చారు. ఆరోగ్య ఆహార విప్లవాన్ని సాధించిన అనుపమ కేరళకే కాకుండా దేశంలోని అన్ని రాష్ట్రాలకు మార్గదర్శిగా నిలిచింది.

కేరళ

# అశాంతి ఘంటికలు



ఎ.వి.వి. ప్రసాద్

ఎలాంటిభయాలు, ఎలాంటి నంచలనాలతో 2017 ముగిసిందో.. సరిగ్గా అవే లక్షణాలతో 2018 కూడా మొదలయింది. గత సంవత్సరం తలెత్తిన ఉద్రిక్తతలకు డిసెంబర్ చివరిలోగా తెరపడుతుందని అంతా భా వించారు గాని అటువంటి సూచనలేవీ లేకపోగా, కొత్తసంక్షోభాలు తొంగిచూసే పరిస్థితి సంవత్సరం ఆరంభంలోనే ఎదురు కావడంతో మిగిలిన నెలలు ఎలా ఉండబోతున్నాయో తేలికగానే అర్థమవుతోంది. అయితే గుడ్డిలో మెల్ల అటు అమెరికా గాని,ఇటు ఉత్తరకొరియా గాని జనవరి మొదటివారంలోఎలాంటి క్షిపణి పరీక్షలు జరుపకపోవడం. అలాంటి పరీక్ష జరపకపోయినా ఉద్రిక్తతలను పెంచేమాటల తూటాలు మాత్రం వారి నుంచి ముమ్మరంగానే బయటకు వచ్చాయి. అందుకే 2018 కూడా గత వత్సరపు వాసనలతోనే మొదలయినట్లు అందరికి కనిపించింది.

ఎవరి టేబుల్ మీద ఎంత పెద్ద బటన్ ఉన్నదో అటు కిమ్, ఇటు ట్రంప్‌లకే తెలియాలి. ఎవరికి వారే తమవద్ద పెద్ద అణుబటన్‌లు ఉన్నట్లుగా చెప్పి ప్రపంచ విశ్లేషకులకు మరోసారి నవ్వు తెప్పించారు. నిజానికి వారి టేబుళ్లపై అలాంటి బటన్‌లేమీ ఉండవు. కానీ ఒకరి నొకరు బెదిరించుకోవడానికి అన్నట్లుగా అణ్వస్త్ర బటన్లు తమ టేబుళ్లపై ఉన్నాయనీ,కోపం వచ్చిందంటే వాటిని తాము ప్రెస్ చేస్తామనీ ఆ ఇద్దరు అధినేతలు కొత్త సంవత్సరం తొలిరోజున చేసిన ప్రకటన వారి దురహంకారానికి ప్రతీకగా కనిపించింది.అణ్వస్త్రాలు ప్రయోగించగల బటన్‌లు తమ టేబుళ్లపై ఉన్నాయనడంలో అంతరార్థం- తాము ఎలాంటి యుద్ధానికైనా సిద్ధంగా ఉన్నట్లు చెప్పడంకావచ్చు. కానీ అలా చెప్పడం ద్వారా సంవత్సరం ఆరంభంలోనే వారు కొత్త ఉద్రిక్తతలను సృష్టించారనిపిస్తుంది. సమస్తసైనిక బలగాలకు, ఆయుధ సంపత్తికి సర్వాధికారులు వారే అయినా స్వయంగా వారు బటన్‌లు నొక్కి అణ్వస్త్రాలు ప్రయోగించే అవకాశంలేకపోయినా, ఒకరినొకరు హెచ్చరించు కోవడంలో మాత్రం తాము తీసిపోమని ట్రంప్,కిమ్‌లు అలా మరోసారి నిరూపించారు.

ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటినుండి పాతదోస్తు అయిన పాక్‌తో ఏదోవిధంగా ఘర్షణ పడడమే కనిపించినా,అది ఈ సంవత్సరారంభంలోనే మరింత ఎక్కువ కావడంతో అంతర్జాతీయంగా సమీకరణాలు మారవచ్చని కూడా విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా సైనికులను యధేచ్ఛగా ఊచకోత కోస్తున్న తాలిబన్లకు పాక్ ఆశ్రయం ఇవ్వడంపై మండిపడుతూ,25.5 కోట్ల డాలర్ల మేరకు తమ సాయాన్ని నిలిపివేస్తున్నట్లుగా ప్రకటించారు. ఈ నిర్ణయంవల్ల అటు పాక్‌కే కాదు,ఇటు అమెరికాకు కూడా నష్టమే. ఇంతకాలం అమెరికా అందిస్తున్న సాయం కేవలం పాక్‌పై ప్రేమతో కాదు.



ట్రంప్



జిన్‌పింగ్

తమ సాయంతో పాక్‌ను చెప్పుచేతుల్లో ఉంచుకొనడమే కాక పొరుగున ఉన్న చైనాను అదుపులో ఉంచడానికి, ఇండియాపై పెత్తనం సాగించడానికి, ఇంకా మరికొన్ని ప్రయోజనాల కోసమే వ్యూహాత్మకంగా అమెరికా ఇంతకాలం వ్యవహరిస్తూ వస్తోంది. కానీ ఆ సాయాన్ని నిలిపివేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించడంతో పాక్ చైనాకు మరింత దగ్గరయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

ట్రంప్ ప్రకటన వెలువడగానే, జిన్‌పింగ్ ఒక ప్రకటన చేస్తూ పాక్‌కు తమ పూర్తి సహాయ సహకారాలు కొనసాగు తాయని వెల్లడించారు. అమెరికా గాని, చైనా గాని పైకి సాయం అనేమాట ఉపయోగిస్తున్నా దాని అర్థం పాక్ కేంద్రంగా ఆసియాలో తమ వ్యూహాలను అమలు చేయడమే. సిపిఐసిపేరిట అరేబియా, హిందూ మహా సముద్రాల్లో తన పలుకుబడిని పెంచుకొనడా నికి చైనా యత్నిస్తుండగా, దానిని అమెరికా తిప్పికొడుతోంది. చైనా ప్రభావానికిలోను కావద్దని పాక్‌ను హెచ్చరిస్తోంది. కానీ గత సంవత్సరంలో పాక్ చైనాకు మరింత దగ్గరవడంతో దానిపై ఆగ్రహంతోనే పాక్‌కు సాయం నిలిపివేస్తున్నట్లుగా ట్రంప్ ప్రకటించి ఉంటారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా అమెరికా- పాక్- చైనా సంబంధాలలో కొత్త పరిణామాలు సంభవించడానికి సంవ త్సరం ఆరంభంలోనే నాంది పలికినట్లుగా కనిపిస్తుంది.

ఈ సంవత్సరంలో అంతర్జాతీయంగా చైనా కీలక పాత్ర పోషిస్తుందనీ, కొత్త పరిణామాలను అందరూ చూస్తారనీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కొత్త సంవత్సర సందేశంలో చెప్పిన మాటలు కూడా పెద్ద సంచలనాన్నే సృష్టించాయి. జిన్‌పింగ్ ఇంతవరకు ఎప్పుడూ అలాంటి రెచ్చగొట్టే ప్రసంగాలు చేయలేదనీ, తాజాగా చేసిన ప్రకటనవల్ల అంతర్జాతీయ సమీకరణలు మారుతాయనే విషయం స్పష్టమవుతున్నదనీ విశ్లేషకులు పేర్కొంటున్నారు. చైనా అమ్ముల పొదిలోకి అత్యంత శక్తివంతమైన హైపర్‌సానిక్ క్షిపణులు సంవత్సరా రంభంలో గొప్పవిశేషంగా వారు భావిస్తున్నారు. డిఎస్-17 అనే ఈ హైపర్ సానిక్ క్షిపణి కేవలం గంట వ్యవధిలో భారత్‌లోని లక్ష్యాలను తాకి నాశనం చేస్తుందనీ, 1400 కి.మీ దూరం వరకు ఈ క్షిపణి సామర్థ్యం ఉంటుందనీ తెలుస్తోంది. తాజాగా ఈక్షిపణి చైనా అమ్ములపొదిలోకి చేరడం భారత్‌కు ఒకహెచ్చరిక వంటిదే.

భారత్‌లోని అణురియాక్టర్లు, ఇతర అణు స్థావరాలు లక్ష్యంగా చైనా ఈ క్షిపణిని ప్రయోగిస్తే చాలాపెద్ద ముప్పే సంభవిస్తుంది. అందుకే కొత్త సంవత్సరం ఆరంభంలోనే భారీ ఉద్రిక్తతలు ఏర్పడడం అందరిలో ఆందోళన కలిగిస్తోంది. అటు ఉగ్రవాదులు, ఇటు అణ్వస్త్రాలు ఈ సంవత్సరం కూడా అంతర్జాతీయంగా కీలకాంశాలు అయ్యే అవకాశాలే కనిపిస్తున్నాయి. సంయమనం ఎవరు కోల్పోయినా ప్రపంచం పెను ప్రమాదంలో చిక్కుకొంటుంది. దానిని గుర్తించి ఆయా దేశాధినేతలు నడుచుకోవడం అవసరం.

అమెరికా, చైనా

# దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వ ఊతం

భాగ్యనగరంలోని మలక్‌పేట లూయిబ్రెయిలీ ఫ్లైఓవర్ మధ్యలో 1.77కోట్లవ్యయంతో ప్రభుత్వం దివ్యాంగుల కోసం ప్రత్యేక నేషనల్ పార్కు, సెన్సార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ప్రశంసనీయం. దివ్యాంగులైన రోగులకు సెన్సార్ కేంద్రంలో వైద్యచికిత్సలు అందిస్తారు. వినికిడి లోపం, మానసిక వైకల్యం, అంధత్వం, ఎముకలకు సంబంధించిన వ్యాధుల నివారణ కోసం నాలుగు ప్రత్యేక చికిత్స కేంద్రాలు ఏర్పాటయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇంతవరకు దివ్యాంగుల కోసం ప్రత్యేక నేషనల్ పార్కు,సెన్సార్ కేంద్రం ఎక్కడా ఏర్పాటు కాలేదు. ఈ విషయంలో చొరవ తీసుకున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇళ్లలో దివ్యాంగులకు మూడు శాతం కేటాయిస్తామని రాష్ట్ర పురపాలక, ఐటీశాఖమంత్రి కె.తారకరామారావు ఈ సందర్భంగా ప్రకటించారు. మలక్‌పేట నల్గొండ చౌరస్తా సమీపంలో రూ.2.13కోట్లతో నిర్మించిన జాతీయదివ్యాంగుల పార్కును మంత్రి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దివ్యాంగుల అవసరాలకు అనుగుణంగా నిర్మించిన ఉద్యానవనం హైదరాబాద్‌కు గర్వకారణమ న్నారు. రాష్ట్రంలోని ఆరు కార్పొరేషన్‌ల పరిధిలోనూ ఈ తరహా పార్కుల నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు దివ్యాంగు లకు ఉపాధి కల్పన కోసం నగరంలో ప్రత్యేక ఐటీ పార్కు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తామన్నారు. ఇవన్నీ దివ్యాంగుకు ఆశా కిరణాలుగా కనిపిస్తున్నాయి. అయితే ఇంతటిలో దివ్యాంగుల సమస్యలు, ఇబ్బందులు పూర్తిగా పరిష్కారమైనట్టు సంతృప్తి పడరాదు. క్షేత్రస్థాయిలో దివ్యాంగులు ఎన్నో సమస్యలను ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అలాగే సమాజపరంగా వివక్ష ఎదురవుతోంది. ఉద్యోగాల దగ్గర నుంచి విద్యాలయాల్లో అడ్మిషన్లు, సీట్ల కేటాయింపు, కావలసిన ధ్రువీకరణ పత్రాల వరకు వీరికి సరిగ్గా న్యాయం జరగడం లేదు. ప్రపంచమంతటా 80కోట్లమంది దివ్యాంగులు ఉన్నారు. ఇందులో 30 శాతం మంది ఎలాంటి ఆసరా లేనివారని తేలింది. కానీ మనదేశంలో దివ్యాంగులకు చెంద వలసిన ఉద్యోగాలు ఇతరులకు దక్కుతున్నాయి. కొన్ని వర్గాల నాయకులు అక్రమాలకు పాల్పడి దివ్యాంగులకు చట్టపరంగా దక్క వలసిన వాటా అంద కుండా అడ్డుకుంటున్నారు. అర్హులకు బదులు నకిలీలు ఫలితం అనుభవిస్తున్నారు. దివ్యాంగులకు అన్యాయం చేసిన వారికి రెండేళ్ల పాటు కారాగారశిక్ష గరిష్టంగా ఐదు లక్షల రూపాయల జరిమానా విధించడానికి చట్టంలో నిర్దేశించారు. వీరికి సార్వత్రిక గుర్తింపు కార్డులు అందచేయాలని ఆధార్‌తో ఆ కార్డులను అనుసంధానించాలని బిల్లులోవివరించారు.ప్రభుత్వ రంగసంస్థలు, ఇతర కంపెనీల్లో మూడు శాతం ఉపాధి రిజర్వేషన్లు కల్పించాల్సి ఉంది.కానీ వాస్తవాలను పరిశీలిస్తే ఆ మేరకు ఎలాంటి ప్రయోజనాలు దివ్యాంగులకు లభించడం లేదన్నది స్పష్టం. దివ్యాంగుల వర్గీకరణను 7 నుంచి 21కి విస్తరించాలని, ఉద్యోగాల రిజర్వేషన్‌లను 3 నుంచి 4శాతానికి పెంచాలన్న అంశం కూడా ఉంది. దివ్యాంగులకు అన్ని విధాలా న్యాయం జరగాలంటే కేంద్ర, రాష్ట్రస్థాయిల్లో ప్రత్యేక సలహా సంఘాలను ఏర్పాటు చేయాలి. జిల్లాల వారీగా కమిటీలను నియమించాలి. దివ్యాంగులకు అన్యాయం చేసేవారిని శిక్షించేలా న్యాయస్థానాల ఏర్పాటు కావాలి. ఇవన్నీ సక్రమంగా అమలు జరిగేలా చూడడం ప్రభుత్వాల కర్తవ్యం.

శారీరక, మానసిక వైకల్యంతో జీవన సమరం సాగించే వికలాంగులను దివ్యాంగులుగా పిలవాలని ఏడాది క్రితం ప్రధాని మోడీ ప్రకటించారు. ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగే వీరిని చోదక శక్తిగా పరిగణించాలన్న సంకల్పంతో 'సుగమ్యభారత్' పథకాన్ని ప్రారంభించారు. వీరికి రోజువారీ కార్యకలాపాల్లోనూ ప్రయాణాల్లోనూ ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఆసరాగా సహకరించాలన్న లక్ష్యంతో ఈ పథకం ఏర్పాటయింది. వీరి సంక్షేమం కోసం ప్రస్తుతం అమలులో ఉన్న కొన్ని పథకాలను సమూలంగా ప్రక్షాళించడానికి సిద్ధపడింది. అయితే వీరికి వైద్యం, విద్య, ఉపాధి, పునరావాసం, సంక్షేమం తదితర రంగాల్లో ఎంతవరకు ప్రభుత్వంకానీ,

పెట్ల వెంకటేశం



ఇతరసంస్థలు కానీసహకరిస్తున్నాయో పరిశీలించాల్సిందే. దివ్యాంగుల సంక్షేమం, అభవృద్ధి సాధించడానికి రాష్ట్రాలు ఎంతవరకు ప్రయ త్నిస్తున్నాయో విశ్లేషిస్తే కేవలం నాలుగేనాలుగు రాష్ట్రాలు కనిపి స్తున్నాయి. ఈరాష్ట్రాలు ప్రత్యేక మంత్రిత్వశాఖలను ఏర్పాటు చేశాయి. దేశంలో 2.8కోట్ల మంది దివ్యాంగులున్నారు. అయినా వీరి సంక్షేమంపై ఎవరూ దృష్టిపెట్టని కారణంగా దివ్యాం గుల హక్కుల పరిరక్షణ బిల్లును అమలులోకి తెచ్చారు. అవయ వాలు అన్నీ సవ్యంగా ఉన్నా పోటీ ప్రపంచంలో నెగ్గుకురాని పరిస్థితుల్లో అన్ని అవరోధాలను అవమానాలను అధిగమించి ముందుకు సాగుతున్న దివ్యాంగులకు విచక్షణరహితంగా సమాన అవకాశాలు ప్రభుత్వాలు కల్పించవలసి ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. మొదట ఐక్యరాజ్యసమితి 1981ని అంతర్జాతీయ దివ్యాంగుల సంవత్సరంగా ప్రకటించింది. ఆ మేరకు కార్యాచరణ ప్రణాళిక వెల్లడైంది. 1998 నుంచి ఏటా డిసెంబరులో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహిస్తుండడం పరిపాటి అయింది.

చైనా,పాకిస్థాన్, నేపాల్ వంటి పొరుగు దేశాల్లో ఆయా జనాభాలో దివ్యాంగ ఓటర్లు ఐదు శాతం వరకు ఉన్నారని ఐక్యరాజ్య సమితి నివేదిక వెల్లడించింది. భారతదేశంలో 60మిలియన్ పైగా ఉన్నారు.అందువల్ల వీరి ఓటు బ్యాంకు చాలా భారీగా ఉందని చెప్ప వచ్చు.పార్టీలు ఈసంఖ్యను తప్పనిసరిగా పరిగణించవలసి వస్తోం ది. దివ్యాంగ సర్టిఫికెట్ల విధానాన్ని వారు పరిశీలిస్తున్నారు. ఈ విధానం క్రమబద్ధీకరించాల్సి ఉందని అంటున్నారు.మొత్తం దివ్యాం గుల్లో 10 శాతం మందికి దివ్యాంగ సర్టిఫికేట్ ఉంది. దివ్యాంగ ధ్రు వీకరణ పత్రం ఒకవిభాగం మంజూరు చేసినా మరో విభాగం దాన్ని గుర్తించడం లేదు. ఉదాహరణకు ఢిల్లీలో మంజూరైన దివ్యాంగ ధ్రువీకరణ పత్రాన్ని మరోరాష్ట్రం విలువైనదిగా పరిగణించడం లేదు. ఈ విధమైన వేధింపు తప్పనిసరిగా ఆగాలని దివ్యాంగ హక్కుల జాతీయ వేదిక నిర్వాహకులు చెబుతున్నారు. ప్రైవేట్‌రంగం కూడా వీరిపట్ల వివక్ష చూపించకూడదు. దివ్యాంగుల తాజా డిమాండ్లను నెరవేర్చడానికి నూతన చట్టాలను అమలులోకి తీసుకురావాల్సి ఉంది. వీరికి చక్రాల కుర్చీల పంపిణీచేయడం, లేదా వారికి పండ్లు,దుస్తులు వంటివి అందచేయడంతో వారి సమస్యలు తీరిపోవు. దివ్యాంగులు ఓటుబ్యాంకు కాదన్న భావనలో రాజకీయ నాయకులు ఉంటున్నారు.దివ్యాంగులు దేశజనాభాలో70 మిలియన్ ఓటర్లు మాత్రమే కాదు 70 మిలియన్ కుటుంబాలని తెలుసుకోవాలి.అంచనాల ప్రకారం ప్రతి ఆరుగురు ఓటర్లలో ఒకరు దివ్యాంగ ఓటరు ఉంటున్నారు.

2011 జనాభా లెక్కల ప్రకారం 27 మిలియన్‌ల మంది దివ్యాంగులు ఉన్నారు. లేదా దేశజనాభాలో 1.2 బిలియన్ మందిలో 2.3శాతం మంది దివ్యాంగులు ఉన్నారని చెప్పవచ్చు. దివ్యాంగుని కుటుంబంలో తల్లిదండ్రులను కలుపుకుని ముగ్గురు ఓటర్లు ఉన్నారని భావించవచ్చు. అందువల్ల దివ్యాంగ విధానాల ప్రభావిత ఓటర్లు 27 మిలియన్‌లో మూడు రెట్లు అంటే 81 మిలియన్ వరకు ఉంటారు. ప్రతి దివ్యాంగ కుటుంబంలో కనీసం ఇద్దరి ప్రభావం ఉంటుంది. అంటే అదనంగా 162 మిలియన్ మంది వరకు ప్రభావితం కావచ్చు. మొత్తం 260 మిలియన్ ఓటర్ల వరకు పార్టీలను ప్రభావితం చేయవచ్చు. ప్రభుత్వ పాఠశా లల్లో దివ్యాంగులైన విద్యార్థులకు బోధించడానికి తగిన ఉపాధ్యా యులు లేక గత ఏడాది విద్యార్థుల ప్రవేశం 33 శాతానికి దిగజా రింది. రెగ్యులర్ పాఠశాలల్లో వీరిని చేర్పిస్తే తోటివారితో కలిసిమె లిసి ఎలా మసలాలో తెలుసుకొనే పరిజ్ఞానం పెరగడంతోపాటు చదువుల విలువ కూడా ఆకళింపు చేసుకుంటారన్న అభిప్రాయంతో తల్లిదండ్రులు మామూలు పాఠశాలల్లో వీరి ప్రవేశం కోసం ఆరాటపడుతుంటారు. అయితే దివ్యాంగులకు బోధించడానికి ప్రత్యేక ఉపాధ్యాయులు లేకపోవడం సమస్యగా మారింది. సర్వశిక్ష అభియాన్, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాఅభియాన్ పథకాల కింద దివ్యాంగులయిన విద్యార్థుల చదువులను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థికసాయం కల్పిస్తున్నా తరచుగా వీరు రెగ్యులర్ ఉపాధ్యాయుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి వస్తోంది. వీరి లోపాలను అర్థం చేసుకుని చక్కగా బోధించగలిగే సుశిక్షితులయిన ఉపాధ్యాయులు ఉండాలి. రాష్ట్రంలో దివ్యాంగు లయిన విద్యార్థులు దాదాపు 6.3 లక్షల మంది వరకు ఉన్నారు. వీరిలో 30,111 మంది రెగ్యులర్ స్కూళ్ల లో చదువుతున్నారు. 7500 మంది 'భవిత'సెంటర్లలో, 13వేల మంది ప్రభుత్వేతర సంస్థలకు చెందిన 68 స్కూళ్లలో చదువుతు న్నారు. మరో 780 మంది ఆరు వికలాంగ సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదువు తున్నారు. మిగతా వారు 19ఏళ్ల వయస్సు వచ్చిన వారు ఎలాంటి అవకాశం లేక మిగిలిపోయారు. రాష్ట్రంలో తగినన్ని 'భవిత' సెంటర్లు, వికలాంగ సంక్షేమ గురుకుల పాఠశాలలు లేకపోవడంతో చాలామంది ఎలాంటి చదువులకు నోచుకోలేక అలమటిస్తున్నారు. రెగ్యులర్ స్కూళ్లలో స్పెషల్ ఎడ్యుకేటర్లను నియ మిస్తే వారు బోధనలో ఆధునిక పరికరాలను, విధానాలను అవలంబించాలి. సామాజిక అవగాహన కోసం దివ్యాంగులయిన విద్యార్థులకు సామా జిక కార్యక్రమాలు నిర్వహించాలి. మొబైల్ ఫోన్లు, ఫర్నిచర్ వంటివి కల్పించాలి.

# రాజకీయాలపై ప్రజలకు అవగాహన అవసరం

## నదుల అనుసంధానంతో నెల్లూరుకు గోదావరి జలాలు

### - కులమతాల చిచ్చురగిల్చే ప్రయత్నాలను నమ్మొద్దు - పోలవరానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి

### - 2029 నాటికి ప్రపంచంలో నవ్యాంధ్రకు ప్రథమస్థానం: ముఖ్యమంత్రి చంద్రబాబు

**నెల్లూరు రూరల్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజకీయాలపై ప్రజలకు అవగాహన అవసరమని సిఎం చంద్రబాబు తెలిపారు. శనివారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా పర్యటనలో భాగంగా నెల్లూరునగరం ఒకటవ డివిజన్ స్థానిక కోడూరుపాడు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మావూరు ఐదో విడత కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, నవ్యాంధ్రలో కుల మతాల చిచ్చురగిల్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఆ ప్రయత్నాలను తాను ముమ్మాటికి సహించమన్నారు. ప్రజల మధ్య అపోహలు సృష్టించి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారన్నారు. తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకు ప్రజలను వాడుకుంటున్నారని ఆరోపించారు. ప్రజలు చైతన్యవంతులై తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బిసిలకు ఎటువంటి నష్టం కలుగకుండానే కాపులను బిసిల్లో చేర్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. అదేవిధంగా గిరిజనులకు ఏ విధమైన నష్టం జరగకుండా మత్స్యకారుల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తాను మత్స్యకారులను తిట్టినట్లు జరుగుతున్న ప్రచారం అర్ధరహితమన్నారు. సమాజంలో ధనికులు, పేదలు అన్న రెండు వర్గాల్లో తాను పేదలపక్షపాతిగా శాశ్వతంగా కొనసాగుతానన్నారు. 2029నాటికి ప్రపంచంలో నవ్యాంధ్రను అగ్రగామిగా తీర్చిదిద్దే విజన్‌తో నేను అహర్నిశలు శ్రమిస్తున్నానన్నారు. తన శ్రమకు తోడ్పాటు అందించాలని ప్రజలను కోరారు. గోదావరి, వంశధార, నాగావళి, కృష్ణ, పెన్నానదుల అనుసంధానంతో కరవును నివారిస్తామన్నారు. పెన్నా నదికి గోదావరి జలాలను తరలించి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రైతాంగాన్ని ఆదుకుంటామన్నారు. పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు లభిస్తున్నాయన్నారు. అందులో భాగంగా కేంద్ర మంత్రులతో చర్చలు జరుపుతున్నామన్నారు. విజయనగరం, కర్నూలు, దగదర్తిలలో నూతన విమానాశ్రయాలను నెలకొల్పుతామన్నారు. బకింగ్‌హామ్ కెనాల్, కృష్ణపట్నం పోర్టులద్వారా జల రవాణాను పెంపొందిస్తామన్నారు. రాష్ట్రంలో గ్రామీణంలో 13 లక్షలు, పట్టణవాసాల్లో 6 లక్షలతో వెరసి 19 లక్షల పక్కా గృహాలను నిర్మించటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇప్పటికే లక్ష ఇళ్ళ గృహప్రవేశాలు జరిగాయని, త్వరలో మరో 2.5లక్షల గృహప్రవేశాలు జరుగుతాయని వివరించారు.



శనివారం కోడూరుపాడులో జన్మభూమి-మావూరు కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

#### కరెంటు ఛార్జీలు పెంచం

నవ్యాంధ్రలో కరెంటు ఛార్జీలు పెంచే ప్రశక్తేలేదని సిఎం ప్రకటించారు. తాను దూరదృష్టితో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అమరావతినుండి అనంతపూర్‌కు, అనంతపూర్ నుండి వెంకటగిరి,ఏర్పేడుకు ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మిస్తున్నామన్నారు. కృష్ణపట్నం పోర్టులో ఇంటర్నేషనల్ కారిడార్ రాబోతుందన్నారు. కాకినాడనుంచి పాండిచ్చేరివరకు బకింగ్‌హామ్ కెనాల్‌ను ఆధునీకరిస్తామన్నారు. ప్రతి ఇంటికి కుళాయి, ఫైబర్ నెట్ కనెక్షన్‌లను అతి త్వరలో అందజేస్తామన్నారు.

#### కాంగ్రెస్ హాయాంలో దెయ్యాలకు పింఛన్లు

గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా దెయ్యాలకుకూడా పింఛన్లు అందజేశారని చంద్రబాబు ఎద్దేవా చేశారు. ప్రస్తుత తమ పాలనలో పక్కాగా మనిషి జీవించి ఉండి కనుపాపలు పడితేనే పింఛన్లు ఇస్తామన్నారు. సంక్షేమ పథకాల అమలు పారదర్శకంగా జరుగుతుందన్నారు. నవ్యాంధ్రలో నూరుశాతం సిమెంట్ రోడ్లు పూర్తిచేస్తామని, 4,132 అంగన్‌వాడి భవనాలు, అన్ని గ్రామ పంచాయతి కార్యాలయాలు, 594 శ్రీశక్తి భవనాలు నిర్మిస్తామన్నారు. అర్హులైన లబ్ది దారులకు సంక్షేమ పథకాలను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజు అధ్యక్షతన మాజీ మంత్రి, నెల్లూరు రూరల్ టిడిపి ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆధ్యర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అమర్‌నాధ్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, వాకాటి నారాయణరెడ్డి, మేయర్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ,పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, పాశం సునీల్ కుమార్, మాజీ మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పరసా రత్నం,తాళ్ళపాక రమేష్‌రెడ్డి, మహిళా కార్పొరేషన్ ఛైర్మెన్ నన్నపనేని రాజకుమారి, విజయాడెయిరి ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కిలారి వెంకటస్వామి నాయుడు, జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మెన్ మెట్టుకూరు ధనంజయరెడ్డి, రాజధాని కమిటి సభ్యులు బీద మస్తాన్‌రావు, జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# విజయవాడ కనకదుర్గగుడిలో అరాచకాలు తేల్చండి

### విశాఖపట్నం శారదాపీఠం అధిపతి స్వరూపా నరేంద్రస్వామి



స్వరూపా నరేంద్రస్వామి

**అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ కనదుర్గ దేవాలయంలో జరుగుతున్న అరాచకాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఆలయాన్ని తక్షణమే శుద్ధి చేసే చర్యలు చేపట్టడంతోపాటు ఆలయ ఈవోను వెంటనే తొలగించాలని.. విశాఖపట్నం శారదామఠం పీఠాధిపతి స్వరూపా నరేంద్రస్వామి ప్రభుత్వాని విజ్ఞప్తి చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రతి పల్లెలో ఉన్న అర్చకులు, పురోహితులు కలువాలని అనంతపురం నుంచి యాత్ర చేపట్టిన సందర్భంగా శనివారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దుర్గమ్మ గుడిలో తాంత్రిక పూజ గురించి ప్రభుత్వానికి లేఖ రాశాను. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేయాలని ఆ లేఖలో పేర్కొన్నట్లు స్వామిజీ తెలిపారు. ఈ సంఘటనపై సీయం ఓ కమిటీ వేసి ఇద్దరు అర్చకులను అదుపులోకి తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. అయితే రాష్ట్ర దేవాలయశాఖ మంత్రి మాత్రం అక్కడ ఆలయంలో ఏమి జరగలేదని చెప్పడం ఎంత వరకు సమంజసమన్నారు. ఒక వైపు కమిటీ వేసి విచారణ జరుగుతున్న నేపత్యంలో మంత్రి అలా వ్యాఖ్యానించడం సరికాదన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఇప్పటికి కొనసాగితే విచారణ ఏవిధంగా సాగుతుందని స్వరూపా నరేంద్రస్వామి ప్రశ్నించారు. ఇది రాజకీయం కాదని, నేను పీఠాధిపతిగా అడుగుతున్నానని.. ఇప్పటికైనా ఆలయ ఈవోను తొలగించి.. అరాచకాలను అడ్డుకట్టు వేసి ఆలయాన్ని వెంటనే శుద్ధి చేయాలన్నారు.ఆలయంలో క్షుద్రపూజలు జరిగినట్లు మీడియాలో చూపిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఇలాంటివి ఆలయాల్లో జరిగితే రాజుకు కూడా అరిష్టమన్నారు. ఆదిశంకరాచార్యులు ఆ రోజు ఎంతో మేలు కోసం ప్రతిష్టించారని నరేంద్రస్వామి వెల్లడించారు. ఆలయంలో జరిగిన క్షుద్రపూజలపై వేసిన కమిటీలో రిటైర్డ్ జడ్జి లాంటి వారు ఉన్నారా అని స్వామి ప్రశ్నించారు. కమిటీలతో కాలయాపన చేయకుండా తక్షణమే కనకదుర్గ గర్భగుడిని శుద్ధి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# 12న ప్రధానితో సిఎం చంద్రబాబు భేటీ

**అమరావతి, జనవరి 6, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి:** ఏడాది కాలం తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సిఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశానికి ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి సిఎంఒ కార్యాలయానికి సమాచారం అందింది. 12న బాబు ఢిల్లీకి తెలుగుదేశం పార్టీకి చెందిన కేంద్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్యఅధికారులతో కలిసి ప్రణాళికలు తయారు చేసుకుని ప్రధాని ముందు ఉంచనున్నారు. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన వాటిపై ఇప్పటివరకు కేంద్రం నుంచి రాష్ట్రానికి అందిన ప్రాజెక్టులపై వాటి నిధులు, ఇంతవరకు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై ఇరువురి మధ్య సుదీర్ఘచర్చ జరుగనుంది.ముఖ్యంగా రాష్ట్రానికి కేటాయించిన ప్రాజెక్టులు, పరిశ్రమలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిధులవిడుదల,కేంద్రం నుంచి రావాల్సిన వివిధ అనుమతులపైనే ప్రధాన మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్ళనున్నారు. అలాగే రాష్ట్ర విభజన చట్టంతో పలు ప్రాజెక్టులుపెండింగ్‌లో ఉండడం వాటిపై కేంద్రంలోని సంబంధిత శాఖలు ఊసేత్తకపోవడం కేవలం టాస్క్‌ఫోర్స సర్వేపేరిట నాలుగేళ్లపాటు తీవ్రజాప్యం జరుగుతుందని మనో ఏడాదిలో ఎన్నికలు రానుండడంతో తాము ముందుకు ఎలా వెళ్లాలని ప్రధానిని ముఖ్యమంత్రి ప్రశ్నించనున్నట్లు తెలిసింది. ఇకపోతే అసెంబ్లీ సీట్ల పెంపుపై,కాపుల రిజర్వేషన్లు,బోయలను ఎస్సీల్లో చేర్పించడంవంటి కీలకాంశాలపై కేంద్రంనుండి క్లారిటీ తీసుకుని వచ్చేందుకు ముఖ్యమంత్రి ప్రస్తావించనున్నారు. గత మూడు నెలల నుంచి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో ఎగువ కాఫర్‌డ్యాం, స్పీల్ వే పనులపై అనుమతులు రాకపోవడంపై, భూసేకరణ, పునరావాసాం చెల్లింపు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, 60'సి' ప్రకారం పోలవరం నూతన టెండర్ అమలుపై చర్చించనున్నట్లు తెలుస్తోంది.అలాగే విశాఖపట్నంలో త్వరలో పెట్రో విశ్వవిద్యాలయం శంకుస్థాపనకు ఆహ్వానించనున్నారు. అలాగే కడపలో ఉక్కు కార్మాగారం ఏర్పాటుకు అనుమతిపై చర్చించనున్నారు.ముఖ్యంగా అమరావతిలో నూతన రాజధాని నిర్మాణానికి నిధుల కేటాయింపులో ప్రపంచ బ్యాంక్ ద్వారా రూ.3,324 కోట్లకు అనుమతి లభించిందని,ఇప్పటివరకు కేంద్రం నుంచి సచివాలయ నిర్మాణానికి,హైకోర్టు నిర్మాణానికి కలిపి రూ.1,500కోట్లు విడుదలకు సంబంధిత శాఖల హామీలు ఇంతవరకు అమలు కాలేదనే విషయాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్ళనున్నారు.అలాగే రైల్వే జోన్ ఏర్పాటుపై కూడా బాబు ప్రస్తావించనున్నారు.ఇకపోతే త్వరలో కోటిపల్లి-నర్సాపూర్ రైల్వేలైన్,గౌతమిబ్రిడ్జి శంకుస్థాపన నిమిత్తంకూడా ప్రధానిని ఆహ్వానించనున్నారు. ఇదిలా ఉండగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలోను, రా ష్ట్రాభివృద్ధి విషయంలో బిజెపి నేతలు కేంద్ర మాజీ మంత్రి డి.పురంధేశ్వరి, ఎమ్మెల్యే సోము వీర్రాజులు మిత్రపక్షం అని చూడకుండా ప్రతిపక్షం తరహాలో వ్యవహరిస్తూ ప్రభుత్వాన్ని, తన క్యాడర్‌ను రెచ్చగొట్టే ప్రకటనలు ఇస్తున్నారని దీనివలన ప్రతిపక్షాల దృష్టిలో చులకన భావం ఏర్పడిందని ఆకారణంగా రెండుపార్టీలకు చెడ్డపేరు వచ్చిందనే విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్ళనున్నారు. బిజెపి చీఫ్ అమిత్‌షా, పలువురు కేంద్రమంత్రులతో బాబుసమావేశమై సంబంధిత మంత్రులద్వారా రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టు, నిధుల విడుదలపై చర్చించి వాటిని విడుదలకు అనుమతులతో ముఖ్యమంత్రి రాష్ట్రానికి వస్తారని టిడిపి నేతలు గట్టి ధీమాతో ఉన్నారు.

# వృద్ధాప్య పెన్షన్లు పంపిణీ

### జూన్ చివరి నాటికి వెలుగొండ జలాలు అందిస్తాం: మంత్రి శిద్దా

**అర్ధవీడు (బేస్తవారపేట), జనవరి 6, ప్రభాతవార్త:** ఈ ఏడాది జూన్ చివరి నాటికి ఒక సోరంగం పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి వెలుగొండ ప్రాజెక్ట్‌కు జలాలు రప్పిస్తామని అటవీ, పర్యావరణ శాఖమాత్యులు శిద్దా రాఘవరావు అన్నారు. శనివారం అర్ధవీడు మండలంలోని బోగోలు గ్రామంలో జరిగిన జన్మభూమి -మాఊరు గ్రామసభకు మంత్రి శిద్దారాఘవరావు ముఖ్యఅతిధులుగా విచ్చేశారు.ఈసంధర్భంగా మంత్రి శిద్దారాఘవరావు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారని,ఇందుకోసం ఇప్పుడున్న కాంట్రాక్టర్‌ను మార్చి,కొత్తగా టెండర్లు పిలవనున్నారని తెలిపారు.ఒకసోరంగం పనులైనా వెంటనే పూర్తిచేస్తే పశ్చిమప్రాంతానికి త్రాగునీటి,సాగునీటి సమస్యలు తగ్గుతాయని అన్నారు.గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని పేర్కొన్నారు.గ్రామంలో డ్రైనేజీల నిర్మానంకొరకు 10లక్షలు కలెక్టర్ నిధులనుండి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కలెక్టర్ వినయ్‌చంద్ మాట్లాడుతూ ఈజన్మభూమిలో వచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరిస్తున్నామని, అయితే నిధులతో ముడిపడిన అర్జీలు పెండింగ్‌లొ ఉన్నాయన్నారు. జిల్లాకు 15 వేలకు పైగా రేషన్ కార్డులు మంజూరయ్యాని, 24 వేల పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. మార్చి 1 నుంచి కొత్తపెన్షన్లకు నగదు పంపిణీ చేస్తామన్నారు. ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికారమిత్రను ఏర్పాటు చేశామని,వీరికి అవసరమైన మౌళికవసతులు గుర్తించి మంజూరు చేస్తామన్నారు. జిల్లాలోని అన్నీ గ్రామాలలో సిమెంటురోడ్లు మురుగుకాల్వలు, పంచాయతీ భవనాలు, ఆటస్థలాలు, స్మశానాలు, అంగన్‌వాడీ భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో లక్షా 60వేల మరుగుదొడ్లు నిర్మించామని తెలిపారు. వేసవిలో నీటిసమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తచర్యలలో భాగంగా వెయ్యి కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఆర్డీఓ పెంచలకిశోర్, ఎంపిపి రవికుమార్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



శనివారం బోగోలులో జన్మభూమి -మాఊరు గ్రామ సభలో మాట్లాడుతున్న మంత్రి శిద్దా

# 30లోగా మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు తాగునీరు

## మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వి.ప్రశాంత్‌రెడ్డి



శనివారం ఉమ్మడి కరీంనగర్‌లోని గ్రామాల మిషన్ భగీరథ పనులను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి / కరీంనగర్**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా జనవరి 30 లోగా తాగునీరు అందిస్తామని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వి.ప్రశాంత్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఆయన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర సాంస్కృతిక సారథి రసమయి బాలకిషన్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్‌తో కలిసి ఎల్ ఎండి కింద నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ కనెక్షన్ వెల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎవరూ ఊహించని విధంగా ముఖ్యమంత్రి మిషన్ భగీరథ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారని అన్నారు. రాష్ట్రంలో 21వేల కోట్ల రూపాయల ఖర్చుతో 24వేల ఆవాసాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఈ పథకాన్ని చేపట్టామని, త్వరలో నీరందించబోతున్నామని తెలిపారు. ఎల్ఎండి నుంచి 664 హ్యాబిటేషన్లకు నీరందిస్తున్నామని, ఎల్ఎండి వద్ద గల వాటర్ కనెక్షన్ వెల్‌లో ఈ నెల 15లోగా మోటార్ పంప్‌ల బిగింపు పూర్తవుతుందని తెలిపారు. ఇందులో మానకొండూర్ నియోజక వర్గానికి 230 హాబిటేషన్లు జనవరి 22 బల్క్ వాటర్ ట్రాయల్ రన్ నిర్వహిస్తామని అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలో 108 గ్రామాలకు తాగు నీరు అందించేందుకు 8 కిలోమీటర్ల పైప్‌లైన్ పనులు మిగిలి ఉన్నాయని, దాన్ని యుద్ధప్రాతి పదికన నిర్వహించి జనవరి 25న ట్రాయల్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రామగుండం నియోజక వర్గంలో 50 హ్యాబిటేషన్లకు నీరందించేందుకు జనవరి 20న ట్రాయల్ రన్ నిర్వహిస్తామని, రామగుండం కార్పొ రేషన్ పరిధిలో పైప్‌లైన్ నిర్మాణ పనులు జరుగు తున్నాయని తెలిపారు. మంథని నియోజక వర్గంలో 151 హ్యాబి టేషన్లకు జనవరి 25న సిరిసిల్లా, వేములవాడలో 468 హ్యాబిటేషన్లలో పనులు పూర్తయ్యాయని, ఈ నెల 15న ట్రాయల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్, ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, గంగుల కమలాకర్, దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధు, విద్యాసాగర్ రావు, కలెక్టర్లు వెంకట రామిరెడ్డి, శరత్, అసిస్టెంట్ ప్రావీణ్య, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇఇ ఎలొసి సురేందర్, అధికారులు జగన్మోహన్ రెడ్డి, అమరేంద్ర పాల్గొన్నారు.



శనివారం సింగరేణి గని వద్ద రంగంలోకి రెస్క్యూ సిబ్బంది

# బొగ్గు గనిలో వెలువడ్డ విష వాయువులు

## - అధికారుల అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం

## - రంగంలోకి దిగిన రెస్క్యూ సిబ్బంది

**గోదావరిఖని, జనవరి 6, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలోని సింగరేణి రామగుండం రీజియన్-1 పరిధి జీడీకే-1ఏ భూగర్భ బొగ్గు గనిలో విష వాయువులు వెలువడుతున్నాయి. శనివారం రెండవ షిఫ్ట్ నుంచి ఈ విషవాయువులు విడుదలవుతున్నాయి. గనిలోని 3 సీమ్ లోని 33, 34, 43వ లెవల్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే దీన్ని గమనించిన కొంత మంది కార్మికులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. దీంతో గని అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. వెంటనే రెండవ షిఫ్ట్ విధులు నిర్వర్తించేందుకు గనిలోకి దిగిన 180 మంది కార్మికులను బయటకు తీసుకు వచ్చారు. అంతేకాకుండా గనిలో ఉన్న మరికొంత మంది కార్మికులను బయటకు తీసుకువచ్చేందుకు రాత్రి వరకు చర్యలు చేపట్టారు. అదేవిధంగా సింగరేణి రెస్క్యూ టీంలను గనిలోకి పంపి విష వాయువులను అరికట్టే ప్రయత్నాలను సైతం ముమ్మరం చేశారు. ఆర్జీ-1 జీఎం విజయపాల్ రెడ్డి గని వద్దకు చేరుకొని పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గని వద్ద అంబులెన్స్‌లను ఏర్పాటు చేసిన స్వల్ప అస్వస్థతకు గురైన కార్మికులను హుటాహుటిన సింగరేణి ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. కాగా 3 సీమ్‌లోని 33వ డీప్ వద్ద బొగ్గు వెలికి తీసిన అనంతరం ఇసుకతో పూడ్చి గోడను నిర్మించారు. దానికి పగుళ్ళు ఏర్పడడంతో ఈ విషయం వాయువులు విడుదలవుతున్నట్లు తెలుస్తోంది. అయితే అధికారుల అప్రమత్తతో పెను ప్రమాదం తప్పినట్లుగా భావిస్తున్నారు. అయితే పూర్తి స్థాయిలోరక్షణ చర్యలు పాటిస్తున్నామని చెబుతున్న అధికారులు ఇలాంటి విషయాల్లో నిర్లక్ష్యం వహించడాన్ని కార్మిక సంఘాల నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## వ్యర్థాల నిర్వహణకు ప్రభుత్వానికి సహకరించాలి: మంత్రి జోగురామన్న



**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం, మంచి ఆరోగ్యాన్ని అందించడానికి తెలంగాణ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని పర్యావరణ, అటవీశాఖ మంత్రి జోగు రామన్న తెలిపారు. హరితహారం ద్వారా పచ్చని తెలంగాణ, మిషన్ కాకతీయ ద్వారా జలవనరులను పెంపొందించుకుంటూ నిరంతరం కృషిచేస్తున్నట్లు చెప్పారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ దీనికోసం ప్రతి ఒక్కరూ తమ దైనందిన కార్యక్రమాలను పర్యావరణ హితంగా ఉండేలా జీవన విధానాన్ని అలవరుచుకోవాలని సూచించారు. భావితరాలకు మన మందించవలసిన అసలైన ఆస్తి స్వచ్ఛమైన గాలి, నీరు, ప్రకృతి వనరులేనని అన్నారు. ఇందు కోసం ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఈ సంవత్సరం క్యాలెండర్, గోడపత్రిక, స్టిక్కర్లను ముద్రించిదన్నారు. శనివారం రామోజీ ఫిల్మ్ సిటీలోని సితారా హోటల్లో కేంద్ర అడవి, పర్యావరణ శాఖ సహాయ మంత్రి డా.మహేశ్ శర్మ, ప్రభుత్వ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి జోగురామన్నలు పర్యావరణ, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్, టిఎస్‌పిసిబి మెంబర్ సెక్రటరీ వి.సత్య నారాయణ రెడ్డిలతో కలిసి క్యాలెండర్, పోస్టర్, స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జోగు రామన్న మాట్లాడారు. నేడు నగరాలు చెత్త, మురుగునీటి నిలయాలుగా మారుతున్నాయని, ప్రభుత్వం చెత్తవ్యర్థాల నిర్వహణకు విశేషంగా కృషి చేస్తోందన్నారు. ప్రజల నుండి తోడ్పాటు ఉంటేనే ఇలాంటి కార్యక్రమాలు విజయవంతమవుతాయన్నారు. మన ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేరు చేయటం ద్వారా చెత్తను సమర్థంగా నిర్వహించగలమన్నారు. నీటివనరుల వినియోగం తగ్గించుకోవడం వల్ల నీటి సంపదను కాపాడుకోవడమే కాకుండా మురుగు నీటి ఉత్పత్తి కూడా తగ్గుతుందన్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఈ సందేశాన్ని ప్రజలకు అందించడానికి ఈ సంవత్సరం క్యాలెండర్, గోడపత్రిక స్టిక్కర్స్‌ను ముద్రించిందన్నారు.

# జలసౌధ నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు పనుల తనిఖీ

## లైవ్ కెమెరాల ద్వారా అన్ని అంశాలు పరిశీలన

## మంత్రితో ప్రత్యేకంగా సమావేశమైన బిహెచ్ఎల్ బృందం

## ప్రాజెక్టును సమీక్షించిన మంత్రి హరీష్‌రావు

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** భారత ఇరిగేషన్ నిర్మాణ రంగంలో నూతన శకానికి శ్రీకారం చుడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను మరింత వేగవంతం చేయడానికి ఆధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న ఆ శాఖ మంత్రి టి.హరీశ్‌రావు కాళేశ్వరం ప్రగతిని పర్యవేక్షించారు. జల సౌధలో శనివారం ఏర్పాటు చేసిన లైవ్ సీన్స్ నుంచి మంత్రి హరీశ్‌రావు కాళేశ్వరం ప్రగతిని పర్యవేక్షించారు. మంత్రి లైవ్‌లో రావడంతో అన్నారం బ్యారేజీలో పనిచేస్తున్న అధికార యంత్రాంగం, సిబ్బంది నివ్వెరపోయారు. మ రింత అప్రమత్తమయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన మూడు బ్యారేజీలు, మూడు పంప్‌హౌజ్‌లు, గ్రావిటీ కెనాల్, గేట్ల ప్యాబ్రికేషన్ పనులను స్వయంగా మూడు రోజుల పాటు పరిశీలించిన మంత్రి హైదరాబాద్‌లోని తెలం గాణ నీటిపారుదలశాఖ ప్రధాన కార్యాలయం జలసౌధ నుంచి ఆయా పనుల పురోగతిని లైవ్‌లో తనిఖీ చేసే ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే శనివారం అన్నారం బ్యారేజీ పనులను లైవ్‌లో పరిశీలించారు. అ క్కడ సైటులో ఉన్న సంబంధిత ఏజెన్సీ ఇంజనీర్, ఇరిగేషన్ ఇంజనీర్లతో నేరుగా మాట్లాడారు. పనులు జరుగుతున్న తీరుతెన్నులు మంత్రి అడిగి తెలుసుకున్నారు. శనివారం ఎంత కాంక్రీట్ వేశారు. ఎంత టార్గెట్ రీచ్ అయ్యారు, ఎన్ని గేట్లు ప్యాబ్రికేషన్ చేశారని ఇరిగేషన్ ఈఈ మల్లికార్జున ప్రసాద్ నుంచి వివరాలు తెలుసుకున్నారు. ప్రాజెక్టు సైటులో ఉండే ప్లేస్‌మెంట్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. క్వాలిటీ ఇంజనీర్లు రెగ్యులర్‌గా సైటుకు వస్తున్నారా లే దాని ప్రశ్నించారు. క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది, ఫీల్డ్ ఇంజనీర్లు విధుల రికార్డులను కూడా మంత్రి హైదరాబాద్ నుండే తనిఖీ చేశారు. అన్నారం బ్యారేజ్‌లో జరుగుతున్న అన్ని పనులను లైవ్ కెమెరాలో చూస్తూ తగిన సూచన లు చేశారు. గత నెల డిసెంబర్‌లో ఒక లక్షా నాలుగు వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీటు పనులు జరిగాయని సైటు ఇంజనీర్లు మంత్రికి తెలిపారు. జనవరి నుంచి ప్రతి నెల లక్షా 50వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు లక్ష్యంతో పని చేస్తున్నట్లు సైటు ఇంజనీర్లు హరీశ్‌రావుకు వివరించారు. కాగా కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ప్యాకేజీ 6, 8లకుగాను అవసరమైన పంపులు, మోటార్లు, ఇతర యంత్ర పరికరాలను సకాలంలో షెడ్యూల్ ప్రకారం సరఫరా చేస్తా మని బీహెచ్‌ఈఎల్ ఉన్నతాధికారుల బృందం తెలంగాణ ప్రభుత్వానికి హామీనిచ్చింది. శనివారం ఈ బృందం ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావుతో జలసౌధలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బీహెచ్‌ఈఎల్ బృందంలో ఆ సంస్థ న హదారు నరేంద్రకుమార్, ఇతర ప్రతినిధులు పి.వి.గణేశ్‌బాబు, ఎస్.కె.గుప్తా, యోగేంద్రపాల్ ఉన్నారు. సమావేశంలో ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జోషి, ఈఎన్‌సీ మురళీధర్‌రావు, కాళేశ్వరం సీఈ వెంకటేశ్వర్లు, ఈఈ నూనె శ్రీధర్ పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ఛత్తీస్‌గఢ్ సిఎం రమణసింగ్ రాక!

**హైదరాబాద్, జనవరి 6 ప్రభాతవార్త:** జనవరి-ఫిబ్రవరిలో జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి రమణ్‌సింగ్ రానున్నారు. ఆదివాసీ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన ఈ జాతర విశేషాలను తెలుసుకున్న రమణ్‌సింగ్ ఈజాతరకు తప్పకుండా వస్తానని ఈమేరకు ఆయనను ఆహ్వానించిన రాష్ట్ర బిజెపి ప్రతినిధి బృందానికి తెలిపారు. ఈప్రతినిధి బృందంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చింతా సాంబమూర్తి, ప్రేమేందర్‌రెడ్డి, మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సేవా సమితి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర ఉన్నారు.

# రైతుల పేరుతో ఆర్భాటర్ డిక్లరేషన్: మల్లు రవి



శనివారం గాంధీభవన్‌లో మాట్లాడుతున్న మల్లు రవి తదితరులు

**హైదరాబాద్, జనవరి 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం దళారులకు మద్దతుగా నిలుస్తూ రైతులను పట్టించుకోవడంలో నిర్లక్ష్యం చేస్తుందని మాజీ ఎంపి మల్లురవి అరోపించారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ రైతులకు మద్దతు ధర కల్పించి ఆదుకుంటుందన్నారు. శనివారం గాంధీ భవన్‌లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎంఆర్‌జి వినోద్ రెడ్డి, కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కిష్టారెడ్డిలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధి కారంలోకి వచ్చిన తరువాత కేంద్రం ఇచ్చే మద్దతు ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వ వాటాను కలిపి అన్ని పంటలకు మద్దతు ధర చెల్లిస్తామన్నారు. ఇందులో భాగంగా వరికి రూ.2వేలు, పత్తికి రూ.6వేలు, మొక్కజోన్న రూ.2వేలు, సోయాబీన్ రూ.3500, కందులు రూ.7వేలు, మినుములు రూ.7వేలు, పెసలు రూ.7వేలు, వేరుశెనగ రూ.5వేలు, పొద్దుతిరుగుడు రూ.5వేలు, జొన్నలు రూ.2వేలు, మిర్చి రూ.10వేలు పసుపు రూ.10వేలు, ఎర్రజొన్నలకు రూ.3వేలకు తగ్గకుండా రైతులకు మద్దతు ధర కల్పిస్తామని అన్నారు. ఇదే సమయంలో ప్రతి ఏడాది రూ.5వేల కోట్లతో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ ఏర్పాటు చేయడంతో పాటు, అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫి చేస్తామని ప్రకటించారు. ప్రస్తుతం వివిధ మార్కెట్ యార్డుల్లో రైతుల పంట లకు మద్దతు ధరరాక అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులతో పాటు నిరుద్యోగులు, మహిళలు, దళితులు అని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారని, రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి వాటి ద్వారానే ఉచిత కెజి టు పిజి విద్యను అందిస్తామని చెబుతున్నారని విమర్శించారు. రిటైర్డు అయిన ఐఎఎస్, ఐపిఎస్‌లను సలహాదారులుగా నియమిస్తూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని మల్లురవి ఆరోపించారు.

# చనాకా కొరటా ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలి

## పనుల నిర్వహణ పట్ల ఇరిగేషన్‌శాఖ మంత్రి అసంతృప్తి

### జూన్‌లోగా ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలి,సమీక్షించిన మంత్రి హరీష్‌రావు

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** చనాకా కోరటా ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి టి.హరీష్‌రావు ఆదేశించారు. ఈ ప్రాజెక్టు పనులు నత్త నడకన సాగుతుండడంపై ఇటు ఇరిగేషన్ అధికారులు అటు ఏజన్సీల పట్ల మంత్రి హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోజు వెయ్యి క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు జరగని పక్షంలో ఏజన్సీని మార్చుతామని మంత్రి హెచ్చరించారు. చనాకా - కోరాట పనుల నిర్వహణపై మంత్రి శని వారం జలసౌధలో సమీక్ష నిర్వహించారు. 15 రోజులలో పనుల పురోగతి లేకపోతే సంబంధిత ఏజన్సీలపై అగ్రిమెంట్ క్లాజు ప్రకారం చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు ఆదేశాలు జారీ చేశారు. చనాకా కోరటా బ్యారేజీ పంప్ హౌజ్, గ్రావిటీ కెనాల్, సబ్‌స్టేషన్లు, టవర్ల నిర్మాణం, గేట్ల నిర్మాణం, బిగింపు తదితర పనులను హరీష్‌రావు సమీక్షించారు. ఈ ప్రాజెక్టు పనులు అనుకున్నంత వేగంగా జరగకపోవడం వల్ల మంత్రి అసంతృప్తిని వ్యక్తం చేశారు. మార్చి నెలఖారులోపు బ్యారేజీ ప్రియర్స్‌ను బ్రిడ్జి లెవల్ వరకు లేపాలన్నారు. ఈ లోగా గేట్ల మేనుఫ్యాక్చరింగ్ పూర్తి చేయాలన్నారు. వెంటవెంటనే గేట్లను బిగించాలన్నారు. జనవరి 15లోపు సర్జ్‌పూల్ డిజైన్, డెలివరీ సిస్టమ్, ప్రజర్ పైపు లైన్ వ్యాలీ క్రాసింగ్ డిజైన్లను పూర్తి చేయాలని సీడీఓసీఈని ఆదేశించారు. మిగిలిన పైపులైను నిర్మాణాన్ని మార్చి చివరిలోగా పూర్తి చేయాలని మంత్రి కోరారు. ఈ ప్రాజెక్టు పనులను జూన్‌లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పవర్ లైన్స్ ఏర్పాటుకు 11 లొకేషన్స్ లో భూయజమానులతో ఇబ్బందులు ఉన్నట్లు ట్రాన్స్‌కో డైరెక్టర్ సూర్యప్రకాశ్‌రావు మంత్రికి తెలిపారు. దీనిపై ఆదిలాబాద్ జిల్లా మంత్రి జోగు రామన్నతో మంత్రి హరీష్‌రా వు ఫోన్‌లో మాట్లాడారు. రెండు, మూడు రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించాలని జోగు రామన్నను కోరారు. ట్రాన్స్ కో డైరెక్టర్ సూర్య ప్రకాశ్‌రావు, ఈఎన్‌సీ మురళీధర్‌రావు, ఎస్ఈ. అంజాద్ హు స్సేన్, ఈఈ, డీఈఈ లు ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# టీఎన్జీఓలు ప్రభుత్వ కుటుంబ సభ్యులు!: ఎంపి కవిత



**నిజామాబాద్, జనవరి 6 ప్రభాతవార్త:** టీఎన్జీవోలు ప్రభుత్వ కుటుంబసభ్యులని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత అభివర్ణించారు. శనివారం నిజామాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో జరిగిన టిఎన్జీవో స్టాండింగ్ కమిటీ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె సమావేశానికి ప్రారంభించారు. అనంతరం కవిత మాట్లాడుతూ ప్రభుత్వం-ఉద్యోగులు వేరుకాదన్నారు. దీపం వెలుతురును వీడదీయలేనట్లే..ఉద్యోగులు ప్రభుత్వాన్ని కూడా వీడదీయలేమన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలను అమలు చేసేది ఉద్యోగులేనన్నారు. తమది ఎంప్లాయీస్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని సిఎం కేసిఆర్ ప్రకటించిన విషయాన్ని కవిత ఈసందర్భంగా గుర్తు చేశారు. కాగా ఉద్యోగుల కోసం పోరాటం చేస్తూనే తెలంగాణ సమాజం కోసం పనిచేస్తున్న సంస్థ టిఎన్జీవో అని కవిత కొనియాడారు. 1969లో ఉద్యమం వచి ్చ వెనక్కిపోయిందన్నారు. 2001లో మళ్లీ ఉద్యమం మొదలైందని..కొంతరు రాజకీయ నాయకుల ఆలోచన విధానం మారినప్పటికీ ఉద్యమంలో తమ వంతు పాత్రను పోషించిన సంఘం టిఎన్జీవో అని కొనియాడారు.610 జీవో సాధించిన ఘనత కూడా టిఎన్జీవో సంఘందేనని కవిత గుర్తు చేశారు. సెక్రటేరియట్‌లో సిఎం, జిల్లాల్లో కలెక్టర్ల ముందు ఉండి కూడా ఉద్యమం చేసిన తీరు సమాజం మరిచిపోదన్నారు. 14 ఏళ్ల నిప్పును చేత్తో పట్టుకుని ఉద్యమం చేశారు కాబట్టే సిఎం కేసిఆర్‌కు టిఎన్జీవోలంటే ఎనలేని ప్రేమన్నారు.కేంద్రం ప్రభుత్వ స్కీంల నుంచి కేంద్ర ప్రభుత్వం వైదొలుగుతున్నా..రాష్ట్ర ప్రభుత్వం వాటిని కొనసాగిస్తోందంటూ అంగన్‌వాడి వర్కర్లను ఆదుకున్న తీరును ఎంపి కవిత ఉదహరించారు. అంగన్‌వాడీలకు కొన్ని సమస్యలు మిగిలిపోయాయని వాటిని సిఎం దృష్టికి తీసుకెళతానని హామీచ్చారు. అలాగే జర్నలిస్టులు, ఉద్యోగులకు వైద్య సదుపాయాల కోసం నిజామాబాద్‌లో వెల్‌నెస్ సెంటర్‌ను త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం టిఎన్జీవో నూతన సంవత్సరం 2018 డైరీ, క్యాలెండర్‌లను కవిత ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ విజి గౌడ్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా, అర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ దేవీప్రసాద్‌రావు, టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు కారెం రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంలకు చెంచాగిరిచేసే ఇలాంటి గవర్నర్‌ను చూడలేదు: విహెచ్



**హైదరాబాద్, జనవరి 6 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్ తన గవర్నర్ గిరి పొడిగింపు కోసమే ముఖ్యమంత్రులకు చెంచాగిరి చేస్తున్నారని ఎఐసిసి కార్యదర్శి, మాజీ ఎంపి వి.హనుమంతరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తమ పదవి కోసం గవర్నర్ అమ్ముడుపోయాడంటూ వ్యాఖ్యానించారు. తన రాజకీయ జీవితంలో ఇలాంటి గవర్నర్‌ను ఎప్పుడు చూడ లేదని విమర్శించారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో అనేక సార్లు అనేక విషయాలు గవర్నర్‌కు ఫిర్యాదులు చేసినా ఏనాడు స్పందించలేదన్నారు. గుళ్లు గోపురాలు తిరగడం మినహా గవర్నర్ చేస్తున్నదేమీ లేదని విమర్శించారు.అనాడు చెన్నారెడ్డి తమిళనాడు గవర్నర్‌గా ఉన్న సమయంలో ఎన్నికల వాగ్ధానాలను పూర్తి చేయాలని అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించారని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహాన్ ప్రతిపక్షాలు ఇచ్చే ఫిర్యాదులను తీసుకొని పడవేయడం తప్ప చేసిందేమి లేదన్నారు. మంత్రి కెటిఆర్ ప్రతిపక్షనేతలను చులకన చేసి మాట్లాడడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కాంగ్రెస్ పార్టీ త్యాగం చేసింది తప్ప, కెసిఆర్ కుటుంబం ఎలాంటి త్యాగాలు చేయలేదన్నారు. మాటలు మార్చడంలో ముఖ్యమంత్రి కెసి ఆర్‌ది అందెవేసిన చెయ్యి అని, ముందు పాతబస్తీలో మెట్రోరైల్ నిర్మాణ పనులపై స్పందించాలని సూచించారు. కేవలం రాజకీయం చేస్తూ అవార్డులను తీసుకునేందుకు మంత్రి కెటిఆర్‌కు సమయం సరిపోవడం లేదని, కులాల పేరుతో ప్రజలను విభజిస్తున్నారని విమర్శించారు. మరోమారు అధికారంలోకి వచ్చేందుకు ఇప్పుడు రైతులకు రూ.4వేల నజరానా ఇచ్చి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఇంత వరకు ఆత్మహత్యలు చేసుకున్న రైతుల గురించి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. మంత్రి కెటిఆర్ ఏ అధికారిక హోదాలో ఫ్లెక్సీలు కట్టిన వారికి జరిమానాలు విధించారని ప్రశ్నించారు. జరిమానాలను చెక్కు రూపంలో స్వీకరించిన జిహెచ్ఎంసి అధికారులు వాటిని ఏ ఎకౌంట్ కింద జమ చేశారో అధికారులు వెల్లడించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# కూరగాయలు, ఫ్లవర్ ప్లాంట్స్‌పై ఉద్యానవన శాఖ రెండు రోజుల శిక్షణ

**హైదరాబాద్ జనవరి 6, ప్రభాతవార్త:** ఇళ్ళ పైకప్పులపై కూరగాయలు, ఫ్లవర్ ప్లాంట్స్ పెంపకానికి సంబంధించి రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన సొసైటీ పబ్లిక్ గార్డెన్‌లో రెండు రోజుల శిక్షణా తరగతులు నిర్వహిస్తోంది. జనవరి 10, 11 తేదీతల్లో పబ్లిక్ గార్డెన్‌లో ఈ తరగతులు నిర్వహిస్తున్నట్లు సొసైటీ కార్యదర్శి తెలిపరు. ఆసక్తిగల అభ్యర్థులు ఫోన్ నెం. 8885641700, 9000400507 నెంబర్లకు సంప్రదించాలన్నారు. ఆసక్తిగల వారు ముందుగానే తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

# మున్నాభాయ్ వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

## ఒక్కో ఎన్నికలో ఒక్కో అఫిడవిట్, ఎక్కడ డాక్టర్‌గా చదువుకున్నారో

## సర్టిఫికేట్లు బయటపెట్టాలి,మంత్రి లక్ష్మారెడ్డిపై రేవంత్ ప్రశ్నల వర్షం



శనివారం గాంధీభవన్‌లో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 6 ప్రభాతవార్త:** తెలంగాణ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న విద్యార్హతలపై అనుమానాలున్నాయని, అనుమతి లేని కళాశాలలో చేరితే డాక్టర్ ఎలా అవుతారో వెల్లడించాలని కాంగ్రెస్ నేత ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రి లక్ష్మారెడ్డి డాక్టర్ సర్టిఫికేట్‌పై తానుచేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్-కర్ణాటక విశ్వవిద్యాల యం హోమియోపతి కళాశాల ప్రిన్సిపల్ సంపత్‌రావు మంత్రికి వకల్తా పుచ్చుకుని ప్రెస్‌మీట్ పెట్టి వెల్లడించిన అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు.2015లో ఆర్‌టిఐ చట్టం ద్వారా సమాచారం అడిగినా స్పందించన సంపత్‌రావు లక్ష్మారెడ్డి తమ కళాశాలలో చదివారని మీడియా సమావేశం ఏర్పాటు చేసి స్పందించడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. స్వయంగా మంత్రి లక్ష్మారెడ్డి 2004లో ఇచ్చిన అఫిడవిట్‌లో గుల్బర్గా యూనివర్సిటీ నుంచి 1988లో ఉత్తీర్ణులైయ్యానని ప్రకటించారని, కానీ అదే యూనివర్సిటీకి 1990లో సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ హోమియోపతి అనుమతి వచ్చిందని తెలిపారు. 2014లో ఇచ్చిన ఎన్నికల అఫిడవిట్‌లో అదే లక్ష్మారెడ్డి 1987లో కర్ణాటక యూనివర్సిటీ నుంచి ఉత్తీర్ణులైనట్లు ప్రకటించారని అన్నారు. ఈ యూవర్సిటీకి 1988లో సిసిహెచ్ అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. దీన్ని బట్టి చూస్తే మంత్రి లక్ష్మారెడ్డి యూనివర్సిటీకి అనుమతులు రాకముందే ఉత్తీర్ణులవడంపై అనుమానాలకు తావిస్తోందన్నారు. జడ్జర్ల నియోజకవర్గంలోని ఆవంఛలో వైద్యవృత్తి ప్రాక్టీస్‌ను చేసినట్లు చెబుతున్న మంత్రి తెలంగాణ బోర్డ్ ఆఫ్ హోమియోపతిలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారా అని ప్రశ్నిస్తూ ఎక్కడ నమోదు చేసుకున్నారో వెల్లడించాలన్నారు. మంత్రి లక్ష్మారెడ్డి ఎన్నికల అఫిడవిట్‌లలో రెండు కళాశాలల పేర్లు రెండు వేర్వేరు సంవత్సరాలోల ఉత్తీర్ణులైనట్లు పేర్కొనడం అనుమానస్పదంగా ఉందన్నారు. మంత్రి తన విద్యకు సంబంధించిన విషయంలో స్పష్టమైన ప్రకటన చేస్తూ ఆయన సర్టిపికేట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంపత్ రావు, మంత్రి లక్ష్మారెడ్డి కలిసి చదువుకున్నారని అందుకే ఇక్కడికి వచ్చి మరీ వివరణ ఇచ్చారని తెలిపారు. కెటిఆర్ ఆదేశాల మేరకు తాను విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశానని, ఈ విషయాన్ని ఇంతటితో వదిలేయాని కోరుతూ మంత్రి లక్ష్మారెడ్డి తనకు మధ్యవర్థిత్వం కూడా పంపారని చెప్పారు. తాను గత కొన్ని రోజులుగా ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉంటే మిడ్జిల్ మండలంలో సభావేదికపైనే మంత్రి సమక్షంలో తనపై, తన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత ధూషణలకు, అసభ్య పదజాలంతో పాటలు పాడించడం ఎంత వరకు సమంజసమని మంత్రి లక్ష్మారెడ్డిని ప్రశ్నించారు. తెలంగాణ సర్కార్ పెద్దలు తమ పైశాచికానందం కోసం టిఆర్ఎస్ కార్యకర్తలతో ప్రతిపక్ష పార్టీల నాయకులు, వారి కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. టిఆర్ఎస్ నేతలు ఇలాంటి పద్ధతులు మానుకోకపోతే మీ మాటాలను మా అభిమానులు చేసి చూపిస్తారని హెచ్చరించారు. చిన్న పాటి వ్యాఖ్యలను ఆధారంగా చేసుకుని చర్యలు తీసుకున్న ప్రభుత్వ పెద్దలు తమ పార్టీ నేతలు ఫిర్యాదు చేసినా పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తనకు అభిమానులు ఉన్నారని టిఆర్ఎస్ నేతలు అంటున్న మాటలను మా అభిమానులు చేసి చూపిస్తారు ఖబర్ధార్ అంటూ హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిలు మల్లురవి, రవీంద్రనాయక్, కాంగ్రెస్ నాయకులు కార్తీక్‌రెడ్డి, సూర్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్‌లో

## రైతుబజార్ ఏర్పాటుకు అనుమతి

**హైదరాబాద్ జనవరి 6, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలో మరో రైతు బజార్ ఏర్పాటు కానుంది. మేడ్చేల్ జిల్లా రామాంతపూర్ లో రైతుబజార్ ఏర్పాటుకు వ్యవసాయ శాఖ అనుమతించింది. గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో ఈ రైతుబజార్ నిర్వహించబడుతుంది. ఈ మేరకు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

# సిఎం కెసిఆర్‌కు

## ఎం.ఎస్.స్వామినాథన్ అభినందన

**హైదరాబాద్, జనవరి 6 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్‌కు ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, హరిత విప్లవ పితామహుడు ఎం.ఎస్. స్వామినాథన్ అభినందనలు తెలుపుతూ లేఖ రాశారు. రాష్ట్రంలో వ్యవసాయ పంటల సాగుకు రైతులందరికీ 24 గంటల పాటు నిరంతర విద్యుత్ ఇవ్వడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సాగునీటి భద్రత కల్పిస్తున్నందున రైతుల తరుపున సిఎం కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# అజ్ఞాతవాసి సినిమాకు మంత్రి తలసానిని ఆహ్వానించిన డైరెక్టర్ త్రివిక్రమ్

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** అజ్ఞాతవాసి సినిమాను చూసేందుకు రావాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆ చిత్ర దర్శకుడు త్రివిక్రమ్ ఆహ్వానించారు. ఈ నెల 10వ తేదీన ఈ సినిమా విడుదల కానుందని తెలిపారు. శని వారం మంత్రి తలసానిని సచివాలయంలో కలిశారు. డైరెక్టర్ త్రివిక్రమ్‌తో పాటు తెలంగాణ చలనచిత్ర అభివృధజ్‌ద సంస్థ ఛైర్మన్ రాంమోహన్‌రావు సైతం మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎంతో అనుభవం కలిగిన దర్శకుడన్నారు. అజ్ఞాతవాసి చిత్రం విజయవంతం అవుతుందన్న నమ్మకం తనకుందన్నారు. ఇప్పటికే ఈ చిత్రం విడుదల కోసం అభిమానులు ఎంతో ఎదురు చూస్తున్నారని మం త్రి తెలిపారు.

# అవాంఛిత రోమాలను తొలగించుకోండిలా...

**శరీరంపై అనవసరపు వెంట్రుకలతో బాధపడుతున్నారా. బాధపడవద్దు. వీటిని క్లీన్ చేసుకోవడానికి చాలా విధానాలు అందుబాటులో ఉన్నాయి. అందులో కొన్ని మీకోసం...**

### బాడీ షుగరింగ్

బాడీషుగరింగ్ అనే పద్ధతితో శరీరంపై ఉండే అనవసర వెంట్రుకలను తొలగించుకోవచ్చును. దీనికి కావలసినవి సగం చెక్క నిమ్మరసం, పంచదార ఒక చిన్నకప్పు, తేనె పావు కప్పు. మూడు బాగా కలిపి స్టవ్ మీద లేదా మైక్రోవోవెన్‌లో గాని బుడగలు వచ్చేవరకు వేడిచేసి పక్కన పెట్టుకోండి. శరీరంలో ఎక్కడయితే వెంట్రుకలు ఉన్నాయో ఆభాగాన్ని శుభ్రంగా కడిగి పొడిబట్టతో తుడుచుకోండి. కొద్దిగా మొక్కజొన్నపిండి, అదిగాని అందుబాటులో లేనట్లయితే ఇంట్లోని ఏదో ఒక పిండిని లేదా పౌడర్ తీసుకుని రాయండి. ఇలా చేయటం వల్ల ఆ భాగంలో నూనె లాగివేయ బడుతుంది.

ఆ తర్వాత వెంట్రుకలు పెరిగే దిశలో పలుచగా గోరువెచ్చని బాడీ షుగరింగ్ వ్రాయండి. ఆ పై పలుచటి గుడ్డ తీసుకొని కప్పివేయండి. ఆ గుడ్డపై చేతివేళ్లతో సుతారంగా రాయండి. క్షణం తరువాత వెంట్రుకలు పెరిగే దిశకు వ్యతిరేక దిశలోంచి చటుక్కున తీసివేయండి. కొద్దిపాటి నొప్పి వచ్చినా భరించి తీసివేయండి. అలా రెండు మూడుసార్లు చేయండి. మిగిలిన బాడీషుగరింగ్‌ని మళ్లీ వాడాలనుకున్నప్పుడు మళ్లీ వేడిచేసి వాడుకోవచ్చు. మీకేదయినా ఇబ్బంది. మరింత బాధ ఉంటే ఒక్కసారితో ఆపేసి బ్యూటీషియన్‌ని సంప్రదించండి.



### వ్యాక్సింగ్

చాలా తేలికగా, నిదానంగా చేసుకునే పద్ధతి. పై బాడీషుగరింగ్ పద్ధతి కంటే ఇది చేసుకోవటం చాలా తేలిక. ఈ పద్ధతిలో పైపొరలో వెంట్రుకలను లాగివేసి, చర్మాన్ని మామూలు పద్ధతిలో ఉంచుకోవచ్చు. మొదట వ్యాక్సింగ్‌ను సన్నటి సెగమీద వేడిచేయాలి. వేడి అయిన వ్యాక్సింగ్‌ను పల్చగా తయారైన తరువాత శరీరాన్ని పట్టగలిగే వేడి చూసుకుని అనవసర వెంట్రుకలు ఉన్న ప్రదేశంలో కింద నుండి పై వైపుగా రాసి దానిపై కాటన్ క్లాత్‌ను వేసి కొంచెంగా అదిమి వెంటనే కింద నుండి పై వైపుగా లాగివేయాలి. వ్యాక్సింగ్‌ను రాసేముందు తప్పనిసరిగా పౌడర్ అద్దడం మర వద్దు. చేసుకోవటం కష్టంగా ఉండదు. పైగా శ్రమ కూడా తక్కువ.

### ట్వీజింగ్ లేదా థ్రెడ్డింగ్

ట్వీజర్స్‌తో కనుబొమ్మలపై చిన్నచిన్న వెంట్రుకలను లాగివేసే పద్ధతి ట్వీజింగ్. సులభంగా చేయొచ్చు. కాని ఈ పద్ధతిలో మీరు చాలా సమయం వెచ్చించాల్సి వస్తుంది. శుభ్రమైనవి, పదునైన ఫ్రెష్ ట్వీజర్స్ సహాయంతో కనుబొమలపై ఉండే ఎక్స్‌ట్రా వెంట్రుకలను ట్వీజ్ చేసుకోవచ్చు. ట్వీజర్స్ ఉపయోగించే ముందు ఆ ప్రాంతాన్ని పది నుండి పదిహేను నిమిషాల సేపు తడిగుడ్డతో తడిపి మెత్తబడేలా చేయండి. తడిగుడ్డతో కప్పి ఉంచండి. షవర్‌బాత్ తర్వాత చేసుకోండి. ఏమాత్రం అనుభవం లేకుండా చేసుకోవద్దు. ఒకటి రెండు సార్లు బ్యూటీషియన్‌తో చేయించు కొని ఆపై మీకు బ్యూటీషియన్ వద్దకు వెళ్లే తీరికలేనపుడు మాత్రమే చేసుకోండి. ఇలాంటి విషయాల్లో డబ్బు కోసం చూసుకోకుండా బ్యూటీషియన్‌ని సంప్రదించండి.

### బ్లీచింగ్

కొంతమందికి వెంట్రుకలు నల్లగా ఉంటాయి. బావుంటాయి కాని దట్టంగా ఉండవు. చూడటానికి, చూసుకోవటానికి బావుండదు. అలాంటప్పుడు బ్లీచింగ్ చేసుకుంటే బాగుంటుంది. బ్లీచింగ్ సాధనాలు కావాలి. బైట అంటే బ్యూటీ ప్రొడక్ట్స్ అమ్మే ఏ షాపులోనయినా దొరుకుతాయి. అమ్మోనియా వాటర్‌తో ఆరుశాతం హైడ్రోజన్ పెరాక్సైడ్ కలపాలి. ప్రతి ఇరవై చుక్కల ఆమ్మోనియా ద్రావణానికి, 4పదిహేను గ్రాముల పెరాక్సైడ్ కలపాలి. కలపగానే ఆలస్యం చేయకుండా ఉపయోగించాలి సుమా. ఉపయోగించిన వెంటనే ఫలితం కనపడకపోయినా రెండు రోజులాగి ప్రయత్నించండి. ఇది బ్యూటీషియన్ ద్వారా మాత్రమే చేయించుకోవాలి. స్వంతంగా ప్రయోగం చేయకండి.



### షేవింగ్

కాళ్లపై, తొడలపై వెంట్రుకలు మనసులో ముల్లులల్లా గుచ్చుకుంటాయి. ఇలాంటి ఇబ్బంది ఉన్నవారు షేవింగ్ ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందుతారు. మళ్లీ ఇవి వచ్చి సమస్య మళ్లీ మొదటికి వస్తుంది. పైగా చర్మం షేవింగ్ వల్ల ఎర్రగా మారుతుంది. సున్నితత్వం పోతుంది. షేవింగ్ తర్వాత మళ్లీ పెరగటం మామూలే. షేవింగ్ విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఇబ్బందులను అధిగమించవచ్చు.

సున్నితమైన చర్మం గల వారు షేవింగ్‌జెల్‌లను ఉపయోగించండి. దీనివల్ల మీ సున్నిత చర్మం ఎర్రగా మారదు. పొడిగా చర్మం ఉన్నప్పుడు షేవింగ్ చేసుకోవద్దు. వెంట్రుకలు తడిగా మృదువుగా ఉంటే కత్తిరించుకోవటం సులభం. షేవింగ్ చేసుకోవటం వల్ల సమస్య మరింతగా పెరుగుతుందని కొంతమంది అనుకుంటారు. అది ఎట్టి పరిస్థితుల్లో నిజం కాదు. మీ చర్మం మృదుత్వం రంగు సౌందర్యం, వెంట్రుకలు పెరగటం లాంటివన్నీ హార్మోన్స్ ప్రభావాల వల్ల మాత్రమే. దానివల్ల మార్పులొస్తాయి.

### డిపిలేటరీస్

ఇందులో కాల్షియం, హైడ్రాక్సైడ్, సోడియం, థయోగ్లికోలేట్ లాంటివి ఉపయోగిస్తారు. ఈ పద్ధతి ఇబ్బందికరమైనది. చర్మం మండుతున్నట్లు అనిపిస్తుంది. ఒక్కోసారి కళ్లు కూడా మండటం చికాకు తెస్తాయి. కనుబొమల వెంట్రుకలపై, చిట్లిన చర్మంపై డిపిలేటరీస్‌ను వాడరాదు. ముందుగా మీ చర్మానికి పడుతుందో లేదో తెలుసుకోవాలంటే మోచేతుల మీద టెస్ట్ చేసి ఏ అలర్జీ లక్షణాలు లేవ నుకుంటేనే ఉపయోగించాలి దీన్ని సమర్థవంతంగా ఉపయోగించినా, మళ్లీ వెంట్రుకలు వస్తాయి. దానికి కారణం ఈ డిపిలేటరీస్ చర్మం పొరలపై మాత్రమే పనిచేస్తుంది. ఈ పద్ధతి బ్యూటీషియన్స్ మాత్రమే సరైన విధంగా పద్ధతిగా సమర్థవంతంగా చేయగలరు.



### ఎలక్ట్రాలసిస్

విద్యుత్తు ద్వారా వెంట్రుకలను తొలగించే పద్ధతి. ఈ పద్ధతిలో మళ్లీ వెంట్రుకలు రాకుండా శాశ్వతంగా తొలగించవచ్చు. ఈ ఎలక్ట్రాలసిస్ ద్వారా వెంట్రుకల సూక్ష్మ రంధ్రాలను పూర్తిగా నాశనం చేయవచ్చు. డబ్బుతో కూడిన విషయం. ఖరీదైన విషయం. ఈ ఎలక్ట్రాలిసిస్‌లో రెండు విధాలైన పద్ధతులున్నాయి. నీడిల్ ఎపిలేటర్‌ను ఉపయోగించడం, రెండు ట్వీజర్ ఎపిలేటర్, ఈ రెండు పద్ధతుల్లో కొన్ని ఇబ్బందులు, అపశ్రుతులు ఉన్నాయి. ఎలక్ట్రిక్ షాక్ తగలొచ్చు. వాడే సూదులు శుభ్రమైనవి, కొత్తవి కాకపోతే రకరకాల ఇన్‌ఫెక్షన్స్ రావచ్చు. చేసేవాళ్లకి పూర్తి పరిజ్ఞానం లేకపోతే మచ్చలు పడొచ్చు. ఇంకా చెడు ప్రభావాలు ఏవైనా రావొచ్చు. ఎలక్ట్రాలసిస్ కిట్‌లు మార్కెట్‌లో లభిస్తాయి. ఎక్స్‌పెర్ట్ బ్యూటీషియన్స్ మాత్రమే సరైన ఫలితాన్ని చూపగలరు.

### లేజర్ పద్ధతి ద్వారా వెంట్రుకలు తొలగించే విధానం

పైన చెప్పిన పద్ధతుల కంటే ఉత్తమమైనది. ఈ పద్ధతిలో శాశ్వతంగా సమస్యని పరిష్కరించలేం. ఈ పద్ధతిలో కూడా చర్మం రంగు కోల్పోవటం, వాపు, మంటగా అనిపించటం లాంటివి కూడా జరుగుతుంటాయి. హెయిర్ సూక్ష్మ రంధ్రాలు ఇన్‌ఫెక్షన్‌కు గురికావటం కూడా జరగొచ్చు.

### పిల్లల్లో వెంట్రుకలు తొలగించే పద్ధతి

పసుపు, ఉలవ పిండిని పేస్ట్‌లా కలిపి వెంట్రుకలున్న ప్రదేశంలో మృదువుగా రాయండి. పూర్తిగా ఆరిపోయాక నెమ్మదిగా తొలగించండి. ఆ ప్రదేశంలో రోజురోజుకి వెంట్రుకలు కన్పించకుండాపోతాయి. ఆల్మండ్ నూనెతో మసాజ్ చేయటం ద్వారా కూడా వెంట్రుకలను పోగొట్టుకోవచ్చు. రోజు విడచి రోజు చేస్తుంటే మంచి ఫలితం ఉంటుంది. ❐

# ఆహ్లాదకరంగా స్నానాల గది

**స్నానాలగదిలో ఉండేది తక్కువ స్థలమే అయినా పొందిగ్గా అలంకరిస్తేనే అందంగా ఉంటాయి. కృత్రిమంగా చేసిన అరలు ఏర్పాటు చేసుకోవడం, తాజా గాలి లోపలికి వచ్చేలా జాగ్రత్తలు తీసుకోవడం వంటి చిన్నచిన్న విషయాల మీద దృష్టి పెడితే చిందరవందరగా లేకుండా ఉంటుంది. మరి మీ స్నానాలగది ఆహ్లాదంగా ఉండాలంటే ఏంచేయాలో తెలుసుకుందామా!**

◆ స్నానాల గదిలో సబ్బులు, లోషన్లు మాయిశ్చరైజర్ క్రీములు, షాంపూ డబ్బాలు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉంటాయి. వీటన్నింటినీ పెట్టడానికి లోపల స్థలం లేనప్పుడు గది బయటపెట్టి ప్రతీసారీ తీసుకెళ్లాలంటే ఇబ్బందే కదా. అందుకే లోపలే వీటిని పెట్టేంత స్థలం లేనపుడు వీలును బట్టి హ్యాంగింగ్ అల్మరాలను ఏర్పాటు చేయాలి.

◆ వెంటిలేటరుకు దగ్గర్లో బయటవైపు వీలును బట్టి పచ్చని మొక్కలు నాటడం, కుండీలు ఏర్పాటు చేయడం వంటివి చేయాలి. అప్పుడే తాజా గాలి. పూల సువాసనలు లోపలికి వస్తాయి. స్నానాల గది తలుపుల ముందు ఉన్న కాళ్లు తుడుచుకొనే పట్టాలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి ఎండలో ఆరేయాలి. తువ్వాళ్లు, టిష్యూకాగితాలు, హెయిర్ డయ్యర్ ఒకచోట ఏర్పాటు చేయాలి. అలాగే మిగతా క్రీములు లోషన్లు వేరొక చోట పెట్టాలి. సింక్ పెద్దగా ఉంటే కింద స్థలం వృధా అవుతుంది. అలాకాకుండా కింది భాగంలో చెక్కతో అల్మరా ఏర్పాటు చేయించుకోవాలి. అందులో అరలు పెట్టించుకొని, సామగ్రిని పద్ధతి ప్రకారం సర్దుకొంటే అందంగా ఉంటుంది. వీలైతే షూ స్టాండ్‌ను మేకుల ఆధారంతో గోడకు తగిలించవచ్చు. ఈ అరల్లో కూడా సబ్బులు, క్రీములు వేటికవి విడిగా పెట్టుకోవచ్చు. అప్పటికప్పుడు వెతుక్కోకుండా సులువుగా దొరుకుతాయి. నీళ్లు తగిలినా పాడవకుండా రంగులు వేయాలి. అప్పుడే కలప పాడైపోకుండా ఉంటుంది. కావాలంటే గాజు అరలను కూడా వాడుకోవచ్చు. ప్రత్యేకంగా స్నానాల గదిలో కొవ్వొత్తులు, రూమ్ ఫ్రెష్‌నర్లు పెట్టుకోవడానికి కొంత స్థలం తప్పనిసరిగ్గా ఉండాలి. గది ఆహ్లాదంగా కనిపించడానికి అలంకరణ వస్తువులు, వాల్ పెయింటింగ్స్ వంటివి పెట్టొచ్చు. గోడకు అందుబాటులో ఉండేలా అద్దం. తలుపు వెనక భాగంలో చెత్త డబ్బాను వేలాడదీసుకోవచ్చు. పచ్చటి మొక్క అందించే తాజాగాలికి శరీరంలోని ప్రతికూల ఆలోచనలను దూరం చేసే శక్తి ఉంటుంది. అందుకే అరలో పూలకుండీని ఏర్పాటు చేయడం ఉత్తమం. ఒకవేళ దాన్ని పెట్టడానికి స్థలం లేకపోతే హ్యాంగింగ్ పాట్‌ను తలకు తగలకుండా వేలాడదీయాలి. ❐



# ఖీమా ఉండలు



**కావలసినవి**

మటన్‌ఖీమా -పావుకేజి
ఎండుకొబ్బరిపొడి-రెండు చెంచాలు
ఉప్పు-రుచికి తగినంత
పచ్చిమిర్చి-రెండు
ధనియాలపొడి-చెంచా, లవంగాలు-ఆరు
దాల్చినచెక్క-పెద్దముక్క
అనాసపువ్వు-కొద్దిగా
అల్లం,వెల్లుల్లి ముద్ద-ఒక చెంచా
ఉల్లిపాయ-ఒకటి
కొత్తిమీర తురుము-కొద్దిగా
పసుపు-చిటికెడు
బ్రెడ్‌పొడి-పావుకప్పు
నూనె-వేయించడానికి తగినంత

**తయారుచేసే విధానం**

ఖీమా కడిగి నీళ్లు వంపేసి పక్కన పెట్టుకోవాలి. ఉల్లిపాయను సన్నగా తరిగి పెట్టుకోవాలి. ఇప్పుడు నూనె తప్ప ఖీమాలో మిగిలిన పదార్థాలు కలిపి మిక్సీ పట్టుకోవాలి. నీళ్లు కలపకూడదు. మిశ్ర మంలో ఉల్లిపాయలు, అల్లం,వెల్లుల్లిలోని తేమ సరిపోతుంది. తరువాత బాణలిలో నూనె పోసి పొయ్యి మీద పెట్టాలి. వేడయ్యాక చేతిని తడి చేసుకుని ఖీమా మిశ్రమాన్ని ఉండగా చేసి బ్రెడ్‌పొడిలో దొర్లించి వేయాలి. బంగారు వర్ణంలోకి వచ్చాక తీయాలి. వేడివేడి ఖీమా ఉండల్ని కొత్తిమీర, ఉల్లిపాయ ముక్కలతో అలంకరించి టమాటా సాస్‌తో తింటే భలే రుచిగా ఉంటాయి. ❐

# లోపిస్తున్న మానవతా విలువలు

**నిత్యం ఎన్నో సమస్యలతో సత మతమయ్యే జీవితం ఓదార్పుకోసం తోడును కోరుకుంటుంది. ఆ తోడు తల్లి గర్భంలో పిండంగా ఆవిర్భవించినప్పటి నుంచి ఈ పుడమిపై కాలుమోపి పరుగులెత్తి తుదిశ్వాస విడిచే వరకు. అక్కడే ఉదయిస్తాయి మానవ సంబంధాలు. ప్రస్తుతం ఆ విలువలు ఏమౌతున్నాయో ఒక్క క్షణం... ఒకే ఒక్కక్షణం ఆలోచించండి.**

'నువ్వు ప్రేమించబడాలంటే... ముందుగా ఇతరులను ప్రేమించడం నేర్చుకోవాలి' అపుడే నీకు గౌరవం. తల్లి, తండ్రి, గురువు, భార్య, భర్త, పిల్లలు, సమాజం ప్రతీది మన ప్రవర్తన పైనే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం ప్రకృతిని, పశు పక్ష్యాదులను ప్రేమించినంతగా సాటి మనిషిని ప్రేమించలేని స్థితిలో ఉన్నాం. ఇది చాలా విచారకరం.

సంపాదన వ్యామోహంలో మనిషి నిలువెత్తు దహించుకుపోతున్నాడు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పుట్టిన ఊరును విడిచి పరదేశాల వెంటపడుతున్నాడు. ఈ వ్యామోహం ఎదుటి వాడిని గుర్తించలేనంతగా దిగజారిపోతేనే ప్రమాదం. ఇది మారాలి.

మనకోసం జీవితం ధారబోసిన కన్నవారిని వృద్ధాప్యంలో ఆదరించలేని స్థితిలో ఉన్నాం కాబట్టే ఎందరో వృద్ధులు యాచకులుగా మారుతున్నారు. వారి మలిసంధ్య బతుకులు కన్నీటిలో ఛిద్రమవుతున్నాయి.

దేశంలో నానాటికి వృద్ధుల జనాభా పెరిగి పోతుందని చెప్పే మనమే వారి ఆలనాపాలన గురించి ఒక్కక్షణం కూడా ఆలోచించలేక పోతున్నాం. వార్ధక్యంలో శరీరం సహకరించక ఎందరో రోడ్డున పడుతున్నారు. వారి అంతిమఘడియలు హృదయాన్ని దహించేలా మారుతున్నాయి. ఎందుకిలా జరుగుతుంది? బిడ్డలను కని, తమకంటే ఉన్నత స్థానంలో వారిని చూసుకోవాలనుకోవడం ఆ తల్లిదండ్రులు చేస్తున్న తప్పా? ఒక్కక్షణం.. ఒకే ఒక్కక్షణం ఆలోచించండి. రెక్కలు రాగానే ఎగిరిపోయే పక్షులమా మనం.

తన తనువు, మనస్సు కట్టుకున్న వాడికే అర్పించి పుట్టినింటి జ్ఞాపకాలను పక్కనబెట్టి మెట్టి నింటికి వచ్చే స్త్రీకి మనం ఇచ్చే గౌరవమేమిటి? అమ్మకాకుండా ఏ స్త్రీ అత్త కాలేదంటారు.

కోడలిపై అత్తల అధికారం, అత్తేకదా అని కోడళ్ల తిరస్కారం, దీనికి తోడు పురుషాధిక్యత, కట్నాల వేధింపులు, అత్యాచార పర్వాలు నానాటికి స్త్రీని సంఘంలో పీడిస్తూనే ఉన్నాయి. ఏమవుతున్నాయి విలువలు?.విలువలకు వలువలు వదిలేస్తున్న స్థితిలో అక్రమ సంబంధాలు. వాటికి ప్రతీకలే చెత్తకుప్పల్లో నేటి బాల్యం. ఎవరికి పుట్టారో, ఎక్కడ ఉన్నారో తెలియని ఆ పసిపిల్లలు సంఘం విసిరేసిన ఎంగిలి మెతుకులు తిని ఎలాంటి పరిస్థితుల్లో జీవిస్తున్నారో ఆలోచించండి. రేపటి వాళ్ల స్థితి ఏమిటి? బడిలో పలకా బలపం పట్టాల్సిన ఆ చేతులు పలుగు పార పట్టి భావితరాన్ని ప్రశ్నిస్తున్నాయి.



ఒకపక్క ఎదుటి మనిషిని కులాలు, మతాల పేరుతో చిన్నచూపు చూడటం, అధికార గర్వంతో అణగదొక్కడం వంటి చర్యలు వికృత రూపు దాలుస్తుంటే మరోపక్క యువత పాశ్చాత్య అల వాట్లకు బానిసలవుతున్నారు.

ఎక్కడ... ఎక్కడ చేస్తున్నాం తప్పు.

తనలో తాను ఆత్మపరిశీలన చేసుకోలేనప్పుడు ఎదుటివాడిని మార్చలేం. ఒక్క క్షణం ఆలోచించండి. మీ పిల్లలకు మీరు భారం కాకుండా ఉండాలంటే ముందు మీ తల్లిదండ్రులు మీకు భారం కాకుండా చూసుకోండి.

చిన్నప్పటి నుంచే మీ పిల్లలకు సత్ప్రవర్తన, సభ్యత, సంస్కారం నేర్పించండి. మానవీయ విలువలు వారికి బోధించండి. సమాజంలో మార్పు అనేది సహజం. అది మనిషికి మనిషికి మధ్య అంతరాలు పెంచకుండా చూసుకోండి. అప్పుడే సమాజంలో మనకూ విలువ, మన తరానికీ విలువ. ❐

# పాలపళ్లకు ప్రత్యేక రక్షణ

దంత సంరక్షణ గురించి చిన్నారుల్లోనూ అవగాహన కల్పిస్తే చక్కని దంతసిరితో పాటు భవిష్యత్తులోనూ వారికి పళ్ల సంబంధిత ఇబ్బం దులు రాకుండా ఉంటాయి.

అప్పడే పళ్లు వస్తోన్న పిల్లలకు తప్పనిసరిగా రోజుకు రెండుసార్లు బ్రష్ చేయమని చెప్పాలి. అలానే వారికోసం ప్రత్యేకంగా ఫ్లోరైడ్ మిళితంగా తయారయిన టూత్‌పేస్టును ఉపయోగించాలి.

కొందరు చిన్నారులు బ్రష్ మీద ఎక్కువ పేస్టు వేసుకుంటారు. కానీ ఒక్కోసారి వాళ్లు సరిగా పుక్కిలించక పేస్టు నోట్లోనే మిగిలిపోతుంది. దానివల్ల బ్యాక్టీరియా సమస్య బాధిస్తుంది. ఆ ప్రభావం పళ్లమీదా పడుతుంది. బఠాణీ పరిమాణంలో కొద్దిగా వేస్తే సరిపోతుంది.

బాగా పుల్లగా, తియ్యగా ఉండే పదార్థాలు అతిగా తిననివ్వకూడదు. దానివల్ల దంతాల మీద ఉన్న పూత తొలగిపోయే ప్రమాదం ఉంటుంది. మెత్తగా ఉండేవి నోట్లో వేసుకోగానే నలిగే వాటినే వారికి ఇవ్వాలి. దంతాలు దృఢంగా అయ్యాక కాస్త గట్టిగా ఉన్నవి ఇచ్చినా ఫర్వాలేదు.

బ్రష్‌లను రెండు మూడు వారాలకోసారి నిమ్మరసంలో అరగంటపాటు ఉంచి కడగాలి. పంపు కింద ఉంచి కడిగితే బ్రిసిల్స్ మీద చేరుకున్న దుమ్ము, హానికర క్రిములు దూరమైపోతాయి. దాని వల్ల బాధించే దంత సమస్యలూ దూరంగా ఉంటాయి.

కాల్షియం లభించే పదార్థాలను తరచూ ఇవ్వడం వల్ల దంతాలు దృఢపడతాయి. డైరీ ఉత్పత్తులు, క్యారెట్, గుమ్మడి, నువ్వులు వంటివి ఆహారంలో చేర్చితే సరిపోతుంది. దంత సమస్యలేమన్నా తలెత్తితే చిన్నారులే కదాని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల్ని సంప్రదించాలి. ❐




# ముత్యాల ముగ్గు





కట్టమూరి సుభాషిణి,
పిడుగురాళ్ల మండలం
బ్రాహ్మణపల్లి,
గుంటూరు జిల్లా

19 చుక్కలు 19 వరుసలు



శ్రీపాద శ్రీదేవి,
విజయవాడ

18 చుక్కలు
2 వరుసలు
2 వచ్చేవరకు
సరిచుక్క



# 23వ పాశురం

మారి మలై ముళంగల్ మన్నిక్కిడ
న్దుఅంగుమ్
శీరియశింగమఱివిత్తు త్తీ విళిత్తు
వేరిమయిర్ పొంగవెప్పాడుమ్
పేర్న్దుదఱి
మూరి నిమిర్న్దు ముళంగి ప్పఱప్పట్టు
పోదరుమాపోలే నీపూవై ప్పూవణ్ణా, ఉన్
కోయిల్ నిన్ఱింగనే పోందరుళి, కోప్పుడైయ
శీరియ శింగాననత్తిరున్దు, యామ్‌వన్ద
కారియ మారాయ్ న్దరుళే లో రెమ్బావాయ్॥

ఇరవై మూడవ పాట

కొండ గుహాయందు నిదురించు
కొదమసింగం



## తిరుప్పావై

రుద్రరూపము దాల్చి వడలు విరచి
భీకరంబుగ అఱచి కేశములు
నిగడపొడిచి
నిద్రమేల్కొంచి గుహవిడిచి వెడలినట్లు
ఠీవి, దర్పము, శౌర్యము పొంగునట్లు
లేచి రావలె శౌరి! నీవారాజసింగమట్లు
వచ్చి, జయము నిచ్చెడు
రత్న సింహాసనమున చేరి
అడగవలయును మా మంచి చెడ్డలన్ని
నీలిదేహము నిగనిగా మెరయుచుండ
మేము నోచిన మానోము పంట పండ

భావం: శౌర్యము గల సింహం పర్వత గుహలో నిదురించుచున్నది. అది మేల్కొన్నది. అటు ఇటు చూచింది. పరిమళము గల వెంట్రుకలను నిగుడుగా దులుపుకొంది. బాగుగా సాగింది. గర్జించింది. వెలుపలికి రా. శ్రేష్ఠమైన మనోహరమైన సింహాసనముపై కూర్చో. మేము వచ్చిన పనిని తెలుసుకో. మాపై దయచూపు.

ఫలం: అధికార ప్రాప్తి. ❐



# గ్యాంగ్..లైఫ్‌లో కీలకం



సూర్య, కీర్తి సురేష్ జంటగా నటించిన చిత్రం తానా సెంద కూట్టమ్.. ఈచిత్రాన్ని తెలుగులో యువి క్రియేషన్స్ గ్యాంగ్ అనే పేరుతో ఈనెల 12న విడుదల చేయనున్నారు.. విఘ్నేశ్ శివన్ దర్శకుడు. ప్రమోద్, వంశీ నిర్మాతలు. ఈసినిమా ప్రీ రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు.. హీరో సూర్య మాట్లాడుతూ, మన అందరికీ స్కూల్‌లో ఓ గ్యాంగ్, కాలేజ్‌లో ఓ గ్యాంగ్ ,పనిచేసుకుని దగ్గ ఓ గ్యాంగ్ ఉంటుంది.. అలాంటి గ్యాంగ్ మన లైఫ్‌లో చాలా కీలకమైన పాత్ర పోషిస్తుంది.. యువి క్రియేషన్స్ తెలుగులో గ్యాంగ్ అనే చాలా మంచి టైటిల్ పెట్టారు. ఇక ఈసినిమా విషయానికొస్తే.. అల్లు అరవింద్‌గారు మా గ్యాంగ్‌లో చాలాకీలకమైన వ్యక్తి. ఆయన సినిమా రిలీజ్‌కు ఎంతగానో సపోర్ట్‌చేశారన్నారు.. విఘ్నేశ్‌శివన్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు సినిమాను ఎంతగా ప్రేమిస్తారో జనవరి 10న మనం అంతా కలిసి అజ్ఞాతవాసి మూవీ చూస్తాం.. అలాగే జనవరి 12న మళ్లీ అందరం కలిసి గ్యాంగ్ సినిమా చూడాలన్నాడు.. అల్లు అరవింద్ మాట్లాడుతూ, గజిని సినిమా నుంచి నాకు, సూర్యగారికి మంచి అనుబంధం కొనసాగుతోందన్నారు. నాతో ఆయనసినిమా చేయాలని ప్రయత్నిస్తున్నారుకానీ, కుదరటం లేదని, త్వరలోనే ఆ సినిమా చేస్తామన్నారు.. కీర్తిసురేష్, మారుతి తదితరులు మాట్లాడారు.









భారీ అంచనాల మధ్య ఈనెల 10న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది అజ్ఞాతవాసి.. టీజర్ విడుదల చేసినప్పటి నుంచి సినిమాపై భారీ అంచనాలు పెరిగాయి.. అనిరుధ్ సంగీతం ఈ సినిమాకు మరోప్లస్ పాయింట్ కానుంది.. కీర్తి సురేష్ అను ఇమ్మాన్యుయేల్ గ్లామర్ సినిమాకు మరింత గ్లామర్ తెస్తుందనటంలో సందేహం లేదు. శనివారం ఉదయం దర్శకుడు త్రివిక్రమ్ నిర్మాత రాధాకృష్ణ తెలంగాణమత్రి తలసాని శ్రీనివాసయాదవ్‌ను సచివాలయంలో కలిసి ముచ్చటించారు.. అజ్ఞాతవాసి సినిమా చూడటానికి రావాలని శ్రీనివాస్ యాదవ్‌ను త్రివిక్రమ్ ఆహ్వానించారు.

# మధ్యతరగతి గృహిణి

డాక్టర్ ఎం.మోహన్‌బాబు ప్రధానపాత్రలో నటిస్తున్న గాయత్రి సినిమాను ఫిబ్రవరి 9న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈచిత్రంలో మొదటిసారిగా విష్ణు మంచు, శ్రియలు జంటగా నటిస్తున్నారు. వీరిద్దరూ ఆదర్శ దంపతులుగా కన్పిస్తూ కొత్తఏడాది రోజున విడుదలైన పోస్టర్ సందడి చేసింది.. తాజాగా ఈచిత్రం బృందం శ్రియ పోస్టర్‌నువ విడుదల చేసింది.. మధ్యతరగతి గృహిణిగా చక్కటి చీరకట్టుతో ఆక్షణీయంగా ఉన్న శ్రియకు కూడ మంచి స్పందన వచ్చింది.. నేనేదనుకుంటే అది చెప్పటం నాకు అలవాటు.. తర్వాత సంగతి తర్వాత ..అని పోస్టర్‌పై ఉన్న క్యాప్షన్ శ్రియ పాత్రకు ఉన్న ప్రాధాన్యతను వివరిస్తోంది.. మదన్ దర్శకత్వం వహించిన ఈచిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. నిఖిల విమర్, బ్రహ్మానందంఇతర ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈచిత్రాన్ని మోహన్ బాబు తన బా ్యనర్ శ్రీలక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ పై నిర్మించగా, ఆరియానా, వినియానా , విద్యా నిర్వాణ సమర్పిస్తున్నారు.

# 'అభిమన్యుడు' టీజర్

మాస్ హీరో విశాల్, విశాల్ ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై పిఎస్ మిత్రన్ దర్శకత్వంలో హీరోగా నటిస్తూ నిర్మిస్తున్న చిత్రం అభిమన్యుడు.. ఈచిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్ ఓ డిఫరెంట్ క్యారెక్టర్‌లో అలరిస్తారు.. మాస్ హీరో విశాల్ సరసన సమంత హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రానికి సంబంధించి టీజర్‌ను విడుదల చేశారు.. ఈకాలపు దొంగకి నీ ఇంటి తాళాలు అక్కర్లేదు. నీ గురించి ఓ చిన్న ఇన్ఫర్మేషన్ చాలు..అంటూ ప్రారంభమయ్యే టీజర్‌లో సినిమా ఏ ఫార్మాట్‌లో ఉండబోతోంది. టెక్నికల్‌గా ఎలాంటి స్టాండర్డ్స్‌లో ఈచిత్రాన్ని నిర్మించారు అనే విషయాలు స్పష్టంగా అర్థమవుతాయి.. యువన శంకర్‌రాజా అద్భుతమైన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వల్ల సినిమా ఏ రేంజ్‌లో ఉంటుందనేది టీజర్‌లోనే అర్థమవుతుంది.. విశాల్ న్యూలుక్, యాక్షన్ సీక్వెన్స్‌లు, యాక్షన్ కింగ్ అర్జున్ డిఫరెంట్ లుక్ , సమంత గ్లామర్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి.. విశాల్ కెరీర్‌లోనే మరోసూపర్‌హిట్‌గా నిలుస్తుందని టాక్.. ఈచిత్రాన్ని ఈనెలలోనే విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.



# జూన్ నుంచి కొత్త సినిమా



డైనమిక్ లేడీ డైరెక్టర్ జయ.బి. దర్శకత్వంలో ప్రేమలో పావని కల్యాణ్, చంటిగాడు, గుండమ్మగారి మనవడు, లవ్‌లీ వైశాఖం వంటి సూపర్‌హిట్‌చిత్రాలను నిర్మించి అభిరుచిగల నిర్మాతగా పేరుతెచ్చుకున్నారు నిర్మాత బిఎ రాజు.. జనవరి 7న బిఎ రాజు పుట్టినరోజు సందర్భంగా తమ ఆర్‌జె సినిమాస్ బేనర్‌పై మరో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను నిర్మించనున్నట్టు ప్రకటించారు. రాజు మాట్లాడుతూ, మా బేనర్‌లో నిర్మించిన మొదటి సినిమా ప్రేమలో పావని కల్యాణ్ , నిర్మాతగా ఎంటరై 15 సంవత్సరాలు పూర్తయింది.. మా బేనర్‌లో వచ్చిన ప్రేమలో పావని కల్యాణ్ చంటిగాడు, గుండమ్మగారి మనవడు, లవ్‌లీ, వైశాఖం చిత్రాలను ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు.. ఇపుడు మా ఆర్‌జె సినిమాస్ బేనర్‌లో జయ దర్శకత్వంలో మరో చక్కని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను నిర్మించబోతున్నామన్నారు. ప్రసుత్తం ఈసినిమాకు సంబంధించి స్టోరీ డిస్కషన్స్ జరుగుతున్నాయని, జూన్‌లో ఈసినిమాను స్టార్ట్‌చేస్తామన్నారు.

# ఖరీదైన ఫ్లాట్





ఈ మధ్య విపరీతంగా ఖరీదుపెట్టి ఆస్తులు కొనేయటం ఎక్కువగా కన్పిస్తోంది.. బాగా పోష్ ఏరియాలో కోట్లు ఖర్చుపెట్టి ఫ్లాట్‌స కొనేయటం, అంతకు అంత ఖర్చు చేసి ఇంటీరియర్స్ చేయించటం లాంటివి బాగానే చేస్తున్నారు సెలబ్రిటీలు.. 40ప్లస్‌లో సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చి ఐశ్వర్యరాయ్ మళ్లీ సత్తా చేస్తున్న సంగతి తెలిసిందే.. తన భర్త అభిషేక్ బచ్చన్‌తో కలిసి ఇపుడీ మాజీ మిస్ వరల్డ్ ఓ ఖరీదైన ఫ్లాట్ కొనుగోలు చేసిందట.. ముంబై లోని బాంద్రా, కుర్లాకాంప్లెక్స్‌లో ఉన్న ఈ ఫ్లాట్ విస్తీర్ణం ఏకంగా 5500 చ.అ. ఈ ఫ్లాట్ కోసం ఈ జంట ఏకంగా రూ.21 కోట్లు ఖర్చుపెట్టేశారని తెలిసింది.. ఇంత ఖరీదు చేసే అపార్ట్ మెంట్స్ అంటే ఆటోమేటిగ్గా చుట్టుపక్కల ఉండే వారంతా ఆ రేంజ్ వాళ్లే అని ఊహించుకోవచ్చు... ఇంతకీ ఐశ్వర్య పొరుగున ఉండేవాళ్లు ఎవరో తెలుసా.. మరో బాలీవుడ్ బ్యూటీ సోనమ్‌కపూర్ కూడ ఈ కాంప్లెక్సులోనే ఉంటుందట.

# రూమర్లకు చెక్



వరుణ్‌తేజ్ నటించిన ఫిదాసినిమా మంచి విజయంసాధించిన సంగతి తెలిసిందే.. ఈసినిమా తర్వాత వరుణ్ చేస్తున్న సినిమా తొలిప్రేమ.. వెంకీ అల్లూరి దర్శకత్వం వహిస్తున్నఈ సినిమాకు తమన్ సంగీత దర్శకుడు.. బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈసినిమాలో రాశీఖన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. ఫిబ్రవరి 9న ఈచిత్రం విడుదలకా నుంది.. ఆసినిమా తర్వాత వరుణ్ సంకల్ప్‌రెడ్డి దర్శకత్వంలో నటిస్తున్నారని టాక్ వచ్చింది.. అలాగే వెంకటేష్‌తో పాటు నటించబోతున్నారని చెప్పారు. కానీ తాజా ఈ హీరో ఏ సినిమా ఒప్పుకోలేదని, ప్రకటించారు.. ఒకవేళ సినిమా అంగీకరిస్తే తనే స్వయంగా ప్రకటిస్తానని తెలిపారు .

# ఎమ్మెల్యే.. ట్రైలర్




నందమూరి కల్యాణ్‌రామ్ తాజాగా చేస్తున్న సినిమాకు ఉపేంద్ర మాధవ్ దర్శకత్వం వహిస్తున్నారు. విశ్వప్రసాద్ , భరత్ చౌదరి ఈసినిమాను నిర్మిస్తున్నారు.. కాజల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమా దాదాపు షూటింగ్ పూర్తయింది.. కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈసినిమాకు సంబంధించి ఒక అప్‌డేట్ వచ్చింది.. ఈనెల10న పవన్ కల్యాణ్ నటించిన అజ్ఞాతవాసి విడుదల కాబోతోంది.. జనవరి 9న యుఎస్‌లో ప్రీమియర్స్ ప్రదర్శించనున్నారు.. తాజా సమాచారం ప్రకారం అజ్ఞాతవాసి సినిమా విరామ సమయంలో కళ్యాణ్‌రామ్ ఎమ్మెల్యే ట్రైలర్ ప్రదర్శించనున్నారట..మణిశర్మ సంగీత అందించిన ఎమె ్మల్యే సినిమాకు ప్రసాద్ మురెళ్ల సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.



సింగర్ మమ్తా శర్మ

# యువహీరో మూవీ డబ్బింగ్



సుశాంత్ హీరోగా నటిస్తున్న సినిమా పేరు చిలసౌ.. హీరోరాహుల్ రవీంద్రన్ ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నలభై రోజుల్లో ఈసినిమా షూటింగ్ పూర్తిచేశారు.. దర్శకుడిగా తొలిసినిమానే రాహుల్ ఇంత వేగంగా పూర్తి చేయటం విశేషం.. ప్రశాంత్ విహారి ఈసినిమాకు సంగీతం అందిస్తున్నారు. డిజె, ఎక్కడికి పోతావు చిన్న వాడా,..ఒక్క క్షణం సినిమాలకు ఎడిటర్‌గా పనిచేసిన చోటాకె.ప్రసాద్ ఈసినిమాకు ఎడిటర్.. తాజాగా ఈసినిమా డబ్బింగ్ పనులు ప్రారంభమయ్యాయి.. పోస్ట్ ప్రొడక్షన్ స్టేజ్‌లో ఉన్న ఈ సినిమాపై ఇండస్ట్రీలో పాజిటివ్ బజ్ ఉండటం విశేషం.

మెగాఫ్యామిలీనుంచి చ్చిన హీరోలు ప్రస్తుతం ఎవరి స్టైల్‌లో వారు సినిమాలను చేస్తోన్న సంగతి తెలి సిందే.. అయితే మొదటిసారి ఆ ఫ్యామిలీ నుంచి ఒక హీరోయిన వచ్చి అందరినీ ఆకట్టుకోవటానికి ప్రయత్నిస్తోంది.. ఆమె ఎవరో ఇప్పటికే అర్థమై ఉంటుంది.. నాగబాబు కుమార్తె నిహారిక కొణిదెల ఒక మనసు సినిమాతో తెలుగులో వెండి తెరకు పరిచయం అయ్యింది. ఇక వెబ్ సిరీస్ రియాలిటీ షోల్లోకూడ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇపుడు కోలీవుడ్‌లో కూడ ఈ మెగా డాటర్ మొదటి సినిమా వస్తోంది.. ఒరు నల్ల నాల్



# మలేసియాలో ఆడియో

పాతు పోత్రేలం అనే సినిమా షూటింగ్ రీసెంట్‌గా పూర్త యింది.. ఇక సినిమా యూనిట్ ప్రస్తుతం ప్రమోషన్స్ పనుల్లో బిజీ అయ్యింది.. సినిమా ఆడియో రిలీజ్ వేడుకను ఏకంగా మలేసియాలోప్లాన్ చేశారు. శనివారం అక్కడ తమిళ సినిమా ప్రొడ్యూసర్ల కమిటీ నడిఘర్ సంఘం నైట్ ఇన్ మలేసియా అనే కార్యక్రమం జరపనుంది.. దీంతో ఆమె చిత్రం ఆడియో రిలీజ్‌ను కూడ అక్కడే రిలీజ్ చేయాలని యూనిట్ స్పెషన్ ప్లాన్ చేసుకుంది. అరుముగ కుమార్ దర్శకుడు. చివరిగా ఈసినిమాను జనవరి చివరలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# పెద్దబ్యాంకులతోపాటు చిన్నవాటికీ తప్పని 'ఎన్‌సిఎల్‌టి'!

## మొండిబకాయిల వసూళ్లకు దివాలా పరిష్కారం



**న్యూఢిల్లీ, జనవరి 6:** ప్రభుత్వరంగంలోని పెద్ద బ్యాంకులతోపాటు చిన్న బ్యాంకులు కూడా రాని బాకీల రికవరీకి దివాల చట్టంపరిధిలో కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయిస్తున్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా 55 కేసులు ఎన్‌సిఎల్‌టికి దాఖలుచేసింది. మొత్తం దివాలా కేసులకింద దాఖలైన కేసుల విలువ లక్షకోట్లరూపాయలుగా ఉందని అంచనా. ఆర్‌టిఐ కార్యకర్త దాఖలుచేసిన దరఖాస్తుకు సమాధానంగా సెప్టెంబరు చివరినాటికి లక్ష కోట్లు రూపాయలుగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా, యుకోబ్యాంకు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, దేనాబ్యాంకులు కూడా ఎన్‌సిఎల్‌టికి పిటిషన్లు దాఖలుచేసాయి. ఇప్పటికే భారతీయస్టేట్‌బ్యాంకు, పంజాబ్‌నేషనల్ బ్యాంకులు దాఖలుచేసిన సంగతి తెలిసిందే. ఎస్‌బిఐ పరంగా మొత్తం 18 కేసుల్లో రూ.340.97 కోట్ల రూపాయల వాటాను రాబట్టుకోవాల్సి ఉంది. మొత్తం ఆస్తుల్లో ఈప్రొసీడింగ్స్ కింద సెప్టెంబరు 30 నాటికి రూ.1.07 లక్షల కోట్ల రూపాయలు ఉన్నట్లు అంచనా. మొత్తం కేసులు 330వరకూ ఉన్నాయి. ఒకబ్యాంకుకంటే ఎక్కువబ్యాంకులు ఇచ్చినరుణాలు కూడా వీటిలో ఉన్నాయి. మొత్తం 17 బ్యాంకులు ఆర్‌టిఐకింద వివరాలిచ్చాయి. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, ఐడిబిఐ బ్యాంకులు తిరస్కరించాయి. భారతీయ రిజర్వుబ్యాంకు ఇప్పటికే తమ వద్ద బ్యాంకుల వారీగా గణాంకాలు లేవని, చెపుతూ ఎన్‌సిఎల్‌టికి బ్యాంకులవారీ గణాంకాల జాబితా అందచేయాలని అన్నారు. బ్యాంక్‌ఆఫ్‌బరోడాకు 55కేసుల్లో రూ.123 కోట్లు రావాల్సిఉండగా బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 51కేసుల్లో 149 కోట్లురావాల్సిఉంది. అలాగే యుకో బ్యాంకుకు 30 కేసుల్లో రూ.73కోట్లు, పంజాబ్ నేషనల్‌బ్యాంకుపరంగా 23కేసులపరంగా 34 కోట్లు రావాల్సి ఉంది. దేనాబ్యాంకు కూడా 23 కేసుల్లో రూ.34కోట్లు రానిబాకీలు ఎన్‌సిఎల్‌టికి వెళుతోంది. ఎస్‌బిఐ పరంగా 18 కేసుల్లోరూ.341 కోట్ల రూపాయలు వసూలుకావాల్సి ఉంది. బ్యాంక్ ఆఫ్ బరోడా 0.53 మిలియన్ల ఎన్‌పిఎ ఖాతాలు న్నాయి. వీటి విలువ రూ.463 బిలియన్ రూపాయలున్నాయి. ఎన్‌సిఎల్‌టికి వీటిని నివేదించారు. సెప్టెంబరులో 55 కేసులు దాఖలుచేసింది. మొత్తం వసూలు కావాల్సింది రూ.122.94 బిలియన్‌రూపాయలుగా ఉంది. బ్యాంక్‌ఆఫ్‌ఇండియా 520 బిలియన్ రూపాయల ఎన్‌పిఎలలో 51కేసులను ఎన్‌సిఎల్‌టికి దాఖలుచేసింది. మొత్తం రూ.148.56 బిలియన్ రూపాయలు రావాల్సిఉంది. మొత్తంఆర్‌బిఐ దాఖలు చేసిన రెండోజాబితా ఎన్‌పిఎలపరంగా 16 కేసులు ఎన్‌సిఎల్‌టికి దాఖలుచేయాలని సూచించింది. బ్యాంకు మూడుకేసులు దాఖలుచేసామని, మిగిలినవి డిసెంబరు 31లోపు దాఖలుచేస్తామని వెల్లడించింది. గత ఏడాదిజూన్‌లోనే ఆర్‌బిఐ భారీ ఖాతాలు 12 ఎంపికచేసి వాటిని దివాలాకోర్టు కు లాగింది. ఆరునెలలక్రితమే ప్రారంభించినా మరో 90 రోజులు పొడిగించారు. బ్యాంకర్లు, రుణగ్రస్తులు, బిడ్డర్లు ఇతర చట్టపరమైన సంస్థలు ఈకేసులను అనుసరించాయి. జేపీఇన్‌ఫ్రాటెక్, ఎస్సార్ స్టీల్‌ల న్యాయపరమైన సవాల్ చేయడాలు కూడా కొంత జాప్యం చేసాయి. కెనరాబ్యాంకుపరంగా చూస్తే 66 కేసుల్లో 146 బిలియన్ రూపాయలు రావాల్సి ఉంది. ఇతర ప్రభుత్వరంగ చిన్నబ్యాంకులపరంగా చూస్తే యుకో బ్యాంకు 30కేసుల్లో రూ.72.65బిలియన్‌లు రావాల్సి ఉంది. బ్యాంక్‌ఆఫ్ మహారాష్ట్రపరంగా కమిటీ ఆఫ్‌క్రెడిటర్స్ సభ్యునిగా 28 కేసుల్లో ఉన్నట్లు వెల్లడించింది. వీటివిలువ రూ.52.96 బిలియన్‌లుగా అంచనా వేసింది. ఇక దేనాబ్యాంకుపరంగా 23కేసులను ఎన్‌సిఎల్‌టికి నివేదించింది. మొత్తం 33.6 బిలియన్ రూపాయలు రానిబాకీలు రావాల్సి ఉంది. పిఎన్‌బి పరంగా కూడా ఇదే మొత్తం రావాల్సి ఉంది. 23కేసుల్లో రూ.34 బిలియన్ రూపాయలు రావాల్సి ఉంది. ఆంధ్రాబ్యాంకుపరంగాచూస్తే రూ.57.66 బిలియన్ రూపాయఎన్‌పిఎలు ఎన్‌సిఎల్‌టి ప్రొసీడింగ్స్‌కు వెళ్లాయి. పునర్వ్యవస్థీకరించిన రుణాలపై కూడా ఎన్‌సిఎల్‌టికి నాలుగు కేసులు దాఖలు చేసింది. రూ.12.58 బిలి యన్ రూపాయలు రావాల్సిఉంది. అలహాబాద్ బ్యాంకు, ఇండియన్‌బ్యాంకు, కార్పొరేషన్ బ్యాంకు, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, పంజాబ్ సింద్‌బ్యాంకు, సిడ్బి వంటివి కూడా తక్కువ సంఖ్యలో ఎన్‌సిఎల్‌టి కేసులు దాఖలు చేసాయి.

## ఒక నెలలోనే 37% పెరిగిన పసిడి దిగుమతులు!

**న్యూఢిల్లీ, జనవరి 6:** పసిడి దిగుమతుల్లో మూడు నెలలపాటు మాంద్యంతర్వాత ఒక్కసారిగా డిసెంబరు నెలలో 37శాతం దిగుమతులు పెరిగాయి. ప్రపంచ పసిడి మండలి అంచనాలప్రకారం చూస్తే గత ఏడాది 650 నుంచి 750 టన్నుల బంగారం కొనుగోళ్లు జరిగినట్లు అంచనా. దిగుమతులపరంగా 77.7 మెట్రిక్‌టన్నులు వచ్చాయి. అంతకుముందు ఏడాది 56.9 టన్నులనుంచి భారీగా వృద్ధి నమోదు చేసింది. విలువలపరంగా కొనుగోళ్లు 39.8శాతం పెరిగి 176.7 బిలియన్ రూపాయలు అదే డాలర్లలో అయితే 2.8 బిలియన్ డాలర్లుగా ఉంటుందని ఆర్థికశాఖ అధికారప్రతినిధి ఒకరు వెల్లడించారు. జులైలో విధించిన జిఎస్‌టి తర్వాత పసిడి ఆభరణాలపై కూడా 3శాతం పన్నును చేర్చడంతో కొంత మేర కొనుగోళ్లు తగ్గాయి. దీనితో గడచిన మూడు నెలలపాటు బులియన్ మార్కెట్లలో మాంద్యంనెలకొంది. తదనంతరం క్రమేపీపెరిగాయి. ఆభరణాలపరంగా ఎగుమతుల్లో భారత్ టాప్‌స్థాయిలో ఉంది.



ఏప్రిల్‌నుంచి అక్టోబరువరకూ అమ్మకాల్లో 15శాతం ఎగుమతులకే కేటాయించింది. ఇక డిసెంబరు కొనుగోళ్లపరంగాచూస్తే మొత్తం దిగుమతులు 66శాతంపెరిగాయి. 2017లో దిగుమతులు 946.3 టన్నులకు పెరిగాయని ఆంగ్ల వార్తా సంస్థలు వెల్లడించాయి. భారతీయ వినియోగదారులు గత ఏడాది 650 నుంచి 750 టన్నుల వరకూ కొనుగోళ్లు జరిపి ఉండవచ్చని ప్రపంచ పసిడి మండలి అంచనావేస్తోంది. 2016నాటి స్థాయిల్లోనే ఉంది. 2009తర్వాత మార్కెట్‌లోకొంత మాంద్యం నెలకొని మూడునెలలపాటు కొనుగోళ్లు తగ్గినా తదనంతరం పెరిగాయి. కొనుగోలుదారులకు కొనుగోళ్లపై కఠినతరమైన ఆంక్షలు భర్తీచేయాల్సిరావడంతో వారి అధీకృత గుర్తింపును కొనుగోళ్లకుముందు చూపించాల్సిరావడంతో నగదురూపంలోకొనుగోళ్లు భారీగా తగ్గిపోయాయి. ఇక2018లో పసిడి మార్కెట్ పటిష్టంఅయింది. వరుసగా నాలుగోవారంలో బంగారంధరలు పెరిగాయి. జూన్‌తర్వాత పెరగడం ఇదేనని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు.

## రేపటి నుంచి మొబైల్ సర్వీసులు బంద్?

**న్యూఢిల్లీ, జనవరి 6:** కొత్త ఏడాది సంబురం ఇంకా పూర్తిగా తీరనేలేదు. అప్పుడు ప్రజల్లో కలవరపెట్టే మెసేజ్‌లు. టెలికాం సబ్‌స్క్రైబర్లను టార్గెట్‌గా చేస్తూ, ఎస్‌ఎంఎస్‌ల వెల్లువ కొనసాగుతోంది. ఈ మెసేజ్‌లోని సందేశం, జనవరి 7 నుంచి మీ నంబర్‌పై వాయిస్ సర్వీసులు ఆగిపోనున్నాయని, ఇతర నెట్‌వర్క్‌లోకి మీనంబర్‌ను మార్చుకుంటేనే పనిచేస్తాయంటూ ఆందోళనకర మెసేజ్‌లు వస్తున్నాయి. అన్ని టెలికాం ఆపరేటర్లకు ఈ మెసేజ్‌లు వెళ్తున్నాయి. దీంతో వెంటనే కస్టమర్లు ట్విట్టర్ వేదికగా టెలికాం కంపెనీలకు ఫిర్యాదు చేయడం



ప్రారంభించారు. అయితే ఈ మేసేజ్‌లను యూజర్లు పట్టించుకోవద్దంటూ క్లారిటీ ఇచ్చాయి. వాటిని తాము పంపడం లేదని కూడా పేర్కొన్నాయి. ఎయిర్‌టెల్ ప్రతినిధి ఆ మెసేజ్‌ను ఓ స్పామ్‌గా ధృవీకరించారు. టాటాడొకోమో, బిఎస్ఎన్ఎల్ సబ్‌స్క్రైబర్‌లకు కూడా ఈ మెసేజ్‌లు వస్తున్నట్లు తెలిసింది. ఆశ్చర్యకరంగా యుపిసిను జనరేట్ చేసి నంబర్‌ను వేరే నెట్‌వర్క్‌కు పోర్టు పెట్టుకోవాలంటూ యూజర్లను ఆదేశిస్తున్నాయి. అయితే ఏ ఆపరేటర్‌కు పోర్టు పెట్టుకోవాలో చెప్పడం లేదు. ఒక్క ఆపరేటర్ సబ్‌స్క్రైటర్‌కు మాత్రమే కాక, ప్రతి ఆపరేటర్ యూజర్లకు ఈ మేరకు ఎస్ఎంఎస్‌లు వస్తుండటం సబ్‌స్క్రైబర్లను ఆందోళనలో పడేసింది.

## టిసిఎస్, ఇన్ఫోసిస్‌లపైనే ఇన్వెస్టర్ల గురి

**ముంబై, జనవరి 6:** వచ్చే వారం నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రెండ్‌కు ప్రధానంగా ఫలితాల సీజన్ నిర్దేశించనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2017-18 మూడవ త్రైమాసికం అక్టోబర్- డిసెంబరు ఫలితాలను వచ్చే వారం నుంచీ దేశీయ కార్పొరేట్ సంస్థలు ప్రకటించనున్నాయి. అయితే ఫలితాలతో పాటు ఆర్థిక గణాంకాలు, బడ్జెట్ ప్రతిపాదనలు వంటి అంశాలు సైతం సెంటిమెంటును ప్రభావితం చేయనున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఈ సారి సార్వత్రిక బడ్జెట్‌ను కేంద్రప్రభుత్వం ఫిబ్రవరి 1న లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. ఇప్పటికే లిక్కర్ సంస్థ జిఎం బ్రూవరీస్ మూడవ త్రైమాసిక ఫలితాల ప్రకటనతో బోనీ కొట్టడం ద్వారా శుక్రవారం లిక్కర్ షేర్లకు లాభాల కిక్‌నిచ్చిన సంగతి తెలిసిందే. వచ్చే వారం ప్రధానంగా సాఫ్ట్‌వేర్ సేవల దిగ్గజాలు టిసిఎస్, ఇన్ఫోసిస్‌లతో పాటు ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ సంస్థ ఇండస్‌ఇండ్ బ్యాంకు మూడవ త్రైమాసికంలో పనితీరును వెల్లడించనున్నాయి. ఇక గతేడాది ఇన్వెస్టర్లను మురిపించిన ప్రైమరీ మార్కెట్‌సైతం ఈ ఏడాదిలోనూ జోరందుకోనుంది. హైదరాబాద్ సంస్థ అపోలో మైక్రోసిస్టమ్స్ పబ్లిక్ ఇష్యూ 10న మొదలుకానుంది. గురువారం టిసిఎస్, ఇండస్‌ఇండ్ బ్యాంకు, శుక్రవారం ఇన్ఫోసిస్ ఫలితాలు తెలియనున్నాయి. శుక్రవారం మార్కెట్లు ముగిశాక ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక పురోగతి వివరాలు ప్రకటించింది. 2017-18లో జిడిపి 6.5శాతం వృద్ధి సాధించవచ్చంటూ తొలి అంచనాలు విడుదల చేసింది. ఇది నాలుగేళ్ల కనిష్టంకాగా, 2016-17లో ఆర్థిక వ్యవస్థ 7.1శాతం వృద్ధిసాధించింది. పెద్దనోట్ల రద్దు, వస్తు, సేవల పన్ను అమలు వంటి అంశాలు జిడిపిపై ప్రతికూలప్రభావం చూపినట్లునిపుణులు పేర్కొంటున్నారు. దీంతో సోమవారం మార్కెట్లలో కొంతమేర అమ్మకాలకు అవకాశమున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అందుకు వారాంతాన మార్కెట్లు సరికొత్త గరిష్టాలను తాకిన నేపథ్యంలో ట్రేడర్లు లాభాల స్వీకరణకు ప్రాధాన్యమిచ్చే వీలున్నట్లు చెబుతున్నారు. నవంబర్ నెలకు పారిశ్రామికోత్పత్తి సూచి పురోగతి వివరాలను ప్రభుత్వం శు క్రవారం 12న విడుదల చేయనుంది. అక్టోబర్‌లో ఐఐపి 2.2శాతం వృద్ధి చూపింది. కాగా ఇదేరోజు డిసెంబరు నెలకు రిటైల్ ధరల వినియోగద్రవ్యోల్బణం గణాంకాలు వెల్లడికానున్నాయి. నవంబర్‌లో సిపిఐ 4.88శాతం పెరిగింది. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల పెట్టుబడుల తీరు, ముడిచమురు ధరలు, డాలరుతో మారకంలో రూపాయి కదలికలూ, విదేశీ మార్కెట్లలో నెలకొనే పరిస్థితులు వంటి అంశాలు సైతం దేశీయంగా ట్రెండ్‌ను ప్రభావితం చేయగలవని నిపుణులు పేర్కొంటున్నారు.



గడచిన వారం దేశీయ స్టాక్ మార్కెట్లు సరికొత్త గరిష్టాలను అందుకున్నప్పటికీ ప్రధానంగా చిన్న షేర్లు దూకుడు చూపాయి. శుక్రవారం 5తో ముగిసిన వారంతో సెన్సెక్స్, నిఫ్టీ రికార్డు గరిష్టాల వద్ద ముగిసాయి. మొదట మూడు రోజులూ కన్సాలిడేషన్ బాటలో సాగిన సెన్సెక్స్ 34,000 పాయింట్ల మైలురాయి దిగువకు చేరినప్పటికీ చివర్లో ఊపందుకుంది. వెరసి సెన్సెక్స్ నికరంగా 97 పాయింట్లు బలపడి 34,154వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 28 పాయింట్లు పెరిగి 10,559వద్ద స్థిరపడింది. గతవారం బిఎస్ఇ మిడ్ క్యాప్ సూచి మార్కెట్లను మించుతూ 248 పాయింట్లు ఎగసి 18,070వద్ద నిలవగా, స్మాల్‌క్యాప్ మరింతదూకుడుగా474పాయింట్లు పెరిగి 19,705 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ దిగ్గజాలలో కోల్‌ఇండియా, ఎస్‌బ్యాంకు 6శాతం చొప్పున దూసుకెళ్లగా, ఇండస్‌ఇండ్ బ్యాంకు 3శాతం ఎగసింది. అయితే ఆటో దిగ్గజం మారుతి సుజుకి 3శాతం, ఐటి బ్లూచిప్ ఇన్ఫోసిస్ 2.6శాతం చొప్పున క్షీణించాయి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 86 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 108 |
| విత్ స్కిన్ | (with skin) | 157 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 178 |

## గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (7 - 1 - 2018) NECC RATES

| వందకు, రూ.లలో | Rs.per 100 eggs | |
|---|---|---|
| హైదరాబాద్ | 395 | Hyderabad |
| (రిటైల్ ధర రూ.4.55 | | (Retail Price Rs.4.55) |
| విజయవాడ | 393 | Vijayawada |
| గోదావరి | 393 | Godavari |
| విశాఖపట్నం | 400 | Visakha |
| వరంగల్ | 397 | Warangal |
| చిత్తూరు | 398 | Chittoor |
| చెన్నై | 405 | Chennai |
| ముంబయి | 437 | Mumbai |
| న్యూఢిల్లీ | 443 | New Delhi |
| కోల్‌కతా | 427 | Kolkata |
| బెంగళూరు | 395 | Bangalore |
| నమక్కల్ | 395 | Namakkal |

## బులియన్ ధరలు

| | 6 న ముగింపు | క్రితం ముగింపు |
|---|---|---|
| **ఢిల్లీ** | | |
| 24 క్యారెట్లు (10గ్రా)99.9 | 29960 | 30080 |
| 22 క్యారెట్లు (10గ్రా)99.5 | 28080 | 28200 |
| వెండి .999 (కేజి) | 41915 | 41928 |
| **ముంబయి** | | |
| 24 క్యారెట్లు (10గ్రా)99.9 | 29950 | 30050 |
| 22 క్యారెట్లు (10గ్రా)99.5 | 28070 | 28170 |
| వెండి .999 (కేజి) | 41924 | 41915 |
| **చెన్నయ్** | | |
| 24 క్యారెట్లు10గ్రా) | 29940 | 30070 |
| 22 క్యారెట్లు | 28060 | 28190 |
| వెండి బార్ (కేజి) | 41912 | 41944 |
| **హైదరాబాద్** | | |
| 24 క్యారెట్లు (10గ్రా) | 29990 | 30100 |
| 22 క్యారెట్లు (10గ్రా) | 28110 | 28220 |
| వెండి (కేజి) | 41927 | 41956 |
| **విజయవాడ** | | |
| 24 క్యారెట్లు (10గ్రా)99.9 | 29940 | 30070 |
| 22 క్యారెట్లు (10గ్రా)99.5 | 28060 | 28190 |
| వెండి .999 (కేజి) | 41915 | 41928 |
| **విశాఖపట్నం** | | |
| 24 క్యారెట్లు10గ్రా) | 29940 | 30070 |
| 22 క్యారెట్లు | 28060 | 28190 |
| వెండి బార్ (కేజి) | 41915 | 41928 |

## సిఇఒ వేతన ప్యాకేజీపై నీలేకనికి మాజీ సిఎఫ్ఒ ప్రశంసలు

### ఇన్ఫోసిస్ సిఇఒ సలీల్‌పరేఖ్ వేతన నిర్ణయం సహేతుకమే

**బెంగళూరు,జనవరి 6:** ఇన్ఫోసిస్ సిఇఒ సలీల్ పరేఖ్‌కు వేతన ప్యాకేజిని ఫిక్స్‌చేయడంలో ఛైర్మన్ నందన్ నీలేకని సరైన చర్యలు తీసుకున్నారని సంస్థ మాజీ సిఎఫ్ఒ వి.బాలకృష్ణన్ ప్రశంసించారు. కంపెనీ ఇప్పటివరకూ చేసిన అవకతవకలను కోఛైర్మన్‌నందన్ నీలేకని సరిచేసారని గత బోర్డు చేసిన తప్పిదాలన్నింటినీ సరిచేసారని సిఇఒకు సహేతుకమైన జీతాన్ని నిర్ణయించారని అన్నారు. గతంలో జరిగిన అవకతవకలన్నింటినీ ప్రస్తుతం నందన్‌నీలేకని ఆధ్వర్యంలోని బోర్డు సరిచేసిందని, ప్రస్తుత సిఇఒ సలీల్‌పరేఖ్‌జీతం సహేతుకంగా ఉందని, దీర్ఘకాలికంగా కొనసాగేందుకువీలుగా ఎక్కువ మొత్తం వివిధ ప్రోత్సాహకాలు, వేరియబుల్ జీతం కింద లింక్‌చేసారని అన్నారు. పనితీరు గణాంకాల ఆధారంగా బోర్డు సరైన చర్యలు తీసుకుంటున్నదని బాలకృష్ణన్ వెల్లడించారు. మంచి వృద్ధిని సాధించడం ద్వారా వాటాదారుల విలువలు పరిరక్షించాలని కోరారు. బోర్డు ఏదేని ముందడుగు చర్యలు తీసుకున్నా వాటిని వాటాదారులకు సరైన కారణం చెపుతూ వివరించాల్సి ఉందని అన్నారు. ఇన్ఫోసిస్ సలీల్‌పరేఖ్ జీతం రూ.6.5 కోట్లుగా నిర్ణయించింది. వేరియబుల్ జీతం కింద మరో 9.75 కోట్లు కేటాయించినట్లు ప్రకటించింది. గతంలో ఉన్న బోర్డు చేసిన తప్పిదాలను వివరిస్తూ ఇన్ఫో



సిస్ వ్యవస్థాపకులు అనుసరించిన విలువల వ్యవస్థలను ఎప్పుడు అర్థంచేసుకోలేదని అన్నారు. దీనివల్ల సీనియర్ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లకు ఎక్కువ జాతాల చెల్లింపులకు కారణం అయిందని, సంస్థాపరంగా మిగిలినకేడర్‌ను వదిలివేసినట్లయిందని అన్నారు. మాజీ సిఇఒ విశాల్ సిక్కా జీతం భారీ మొత్తంలో పెంచారని, ఎలాంటి స్పష్టమైన కారణం లేకుండా పెంచడం జరిగిందన్నారు. అందువల్లనే మిగిలినసంస్థ అంతా కూడా స్వల్పమైన జీతాల పెంపు, వేరిబుల్ పరిహారాన్ని తగ్గించడం జరిగిందని ఆయన నిశిత విమర్శలుచేసారు. 2020 నాటికి 20 బిలియన్ డాలర్ల లక్ష్యాన్ని చేరుకునేదిశగా ముందు వేతనాలు పెంచినంతమాత్రాన లక్ష్యంనెరవేరదని అన్నారు. ఇన్ఫోసిస్ బోర్డును సైతం ప్రక్షాళన చేయాలని ఆయన సూచించారు. ఒక వాటాదారునిగా బోర్డు వెంటనే పునర్వ్యవస్థీకరణ జరగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. పాత ఛైర్మన్ రవివెంకటేశన్, ఆడిట్‌కమిటీ ఛైర్మన్ రూపాకుద్వాలను వెంటనే మార్చాలని కోరారు. సమర్ధవంతమైన బోర్డు పనితీరే తరచూ తనిఖీలు జరిపి సంతులనంచేస్తుందని, అంతకుముందు లేని పారదర్శకతను తీసుకువస్తుందని బాలకృష్ణన్ వెల్లడించారు.

## 'కాయకల్ప్'తో సస్యరక్షణ

**హైదరాబాద్, జనవరి 6:** సేంద్రీయ సస్యరక్షణ ఉత్పత్తిగా అందుబాటులో ఉన్న కాయకల్ప్‌ను వాడటం వల్ల మరింత దిగుబడిని సాధించడంతో పాటు రసాయనాల వాడకాన్ని తగ్గించుకోవచ్చని ఇన్సెక్టిసైడ్ ఇండియా లిమిటెడ్ ఏరియా మేనేజర్ శేఖర్‌రెడ్డి తెలిపారు. నాగర్ కర్నూలుజిల్లా కొండనాగులు గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గడిచిన ఆరునెలలుగా కాయకల్ప్ వాడుతున్న రైతులు తమ అనుభవాలనువివరించారు. తమ దిగుబడి పెరిగిందని, ఎరువులవాడకం తగ్గించామని వారు వెల్లడించారు.

## ఫ్లిప్‌కార్ట్‌తో వీడియోకాన్ టైఅప్

**హైదరాబాద్, జనవరి 6:** వీడియోకాన్ స్మార్ట్‌ఫోన్ విభాగం వీడియోకాన్ హై5 తాజాగా ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం వీడియోకాన్ స్మార్ట్‌ఫోన్ ఫ్లిప్‌కార్ట్ వేదికపై అందుబాటులోకిరానున్నాయి. ఈతొలిదశ భాగస్వామ్యంలో భాగంగా వీడియోకాన్ హై 5 తన ఉత్పత్తులైనయాక్సరీస్ అంటే స్మార్ట్‌ఫోన్ పవర్ బ్యాంకు, స్మార్ట్‌ఫోన్ ఛార్జర్ మొదలైనవి ఫ్లిప్‌కార్ట్‌లో లభ్యం కానున్నాయి. దీనితోపాటు స్మార్ట్‌ఫోన్ కేబుల్స్, హెడ్‌ఫోన్స్, బ్లుటూత్ స్పీకర్స్ కూడా వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వీడియోకాన్ తెలిపింది. వీడియోకాన్ ప్రతినెల సుమారు ఒక మిలియన్ పవర్‌బ్యాగ్స్ విక్రయిస్తుండగా, వాటిలో 50శాతం ఆన్‌లైన్‌లోనే విక్రయమవుతున్నాయని సంస్థ పేర్కొంది.

## హోమ్‌క్రెడిట్స్‌కు 50 లక్షల కస్టమర్లు!

**హైదరాబాద్, జనవరి 6:** దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నాన్‌బ్యాంకింగ్ ఆర్థిక సంస్థ హోమ్ క్రెడిట్స్ ఇండియా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ గడిచిన ఐదేళ్లలో ఐదు మిలియన్ కస్టమర్ మైలురాయిని దాటినట్లు వెల్లడించింది. 2012లో తొలిసారిగా భారత్‌లో ఆవిష్కృతమైన సంస్థ 2016 నాటికి ఒక మిలియన్ కస్టమర్ బెంచ్ మార్కును దాటింది. దీంతో వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న సంస్థగా పేరొందింది. ఈ సందర్భంగా హోమ్ క్రెడిట్స్ ఇండియా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పావెల్ మాకొ మాట్లాడుతూ దేశంలోని వినియోగదారులందరికీ అందుబాటులో సేవలు అందిస్తుండడంతో ఈవిజయాన్నిసాధించామని అన్నారు.

## 'డాక్స్‌యాప్'కు 7.2 మిలియన్ డాలర్ల నిధులు

**బెంగళూరు, జనవరి 6:** ఆన్‌లైన్‌లోనే డాక్టర్లను సంప్రదింపులు జరిపేందుకువీలుగా ఏర్పాటయిన యాప్ డాక్స్‌యాప్‌కు తాజాగా జపాన్ పెట్టుబడిదారుల నుంచి 7.2 మిలియన్ డాలర్ల పెట్టుబడులు అందాయి. వ్యాపార విస్తరణ, కంపెనీ సాంకేతికతను మరింతగా బలోపేతం చేసేందుక ఈనిధులు వినియోగిస్తామని వెల్లడించింది. సిరీస్ ఎ రౌండ్ కింద ఈ నిధులు సమీకరించామని బెస్మెఎర్ వెంచర్‌పార్టనర్స్(బిపిపి), జపనీస్ ఇన్వెస్టర్‌టెక్ మ్యాట్రిక్స్ కార్పొరేషన్ డిఎన్ఎ నెట్‌వర్క్స్‌నుంచి 7.2 మిలియన్ డాలర్లను సేకరించామని కంపెనీ వెల్లడించింది. ఇప్పటికే డాక్స్‌యాప్‌లో ఫేస్‌బుక్ ఏంజెల్ ఇన్వెస్టర్స్ ఆనంద్ రాజారామన్, వెంకీ హరినారాయణ్,జపాన్‌కు చెందిన వెంచర్ క్యాపిటలిస్టు రెబ్రైట్ భాగస్వాములుగా ఉన్నారు. మాస్టర్ కీ హోల్డింగ్స్‌బ్యాంకింగ్ సంస్థ లావాదేవీలపరంగా డాక్స్‌యాప్‌కు ఆర్థికసలహాదారునిగా వ్యవహరించింది. డాక్స్‌యాప్ సహ వ్యవస్థాపకులు సిఇఒ సతీష్ కన్నన్ మాట్లాడుతూ ఈ వేదికద్వారా రోగులు, ప్రత్యేక నిపుణులైన డాక్టర్స్‌కు కల దూరాన్ని భర్తీ చేయాలని సంకల్పించామన్నారు. రోగులు డాక్టర్ అపాయింట్‌మెంట్స్ బుక్‌చేసుకనవసరం లేకుండా యాప్‌ద్వారానే అన్నీ సమకూరతాయన్నారు. ప్రస్తుతం డాక్స్‌యాప్‌ను గ్రామీణ ప్రాంతాలనుంచి పట్టణాలవరకూ అందరూ వినియోగిస్తున్నారన్నారు. గ్రామీణప్రాంతాల్లోనే డాక్స్‌యాప్‌కు 40శాతం వృద్ధి నమోదయిందని సతీష్ కన్నన్ అన్నారు. నెలకు ఐదువేలమందికిపైబడి రోగులకు సేవలందిస్తున్నామని, వచ్చేఏడాదికల్లా నెలకు మూడులక్షల రోగులకు సేవలందించే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు సతీష్ వెల్లడించారు. ప్రస్తుతం గైనకాలజీ, సైకియాట్రీ, డెర్మటాలజీ, కార్డియాలజీ, ఆంకాలజీ, సెక్సాలజీ, జనరల్ మెడిసిన్ తదితర18 స్పెషాలిటీస్‌కు ఈ యాప్‌పై తోడ్పాటునిస్తున్నట్లు వెల్లడించారు. దక్షిణతూర్పు ఆసియాలోను భారత్‌లో కూడా డాక్స్‌యాప్ పదికోట్ల రోగులకు సేవలందించాలని లక్ష్యంతో ముందుకుసాగుతున్నట్లు అందుకే విస్తరణపథంలోనికి వెళుతున్నట్లు సతీష్ వివరించారు.

## ఏడునగరాల్లో రియాల్టీకి ఎక్కువ డిమాండ్!

**న్యూఢిల్లీ, జనవరి 6:** దేశంలోఎక్కువగా ఏడు ప్రాంతాలను ఇళ్లకొనుగోలుకు బయ్యర్లు ప్రాధాన్యతనిస్తున్నట్లు మేజిక్‌బ్రిక్స్ సర్వేలో వెల్లడయింది. ఆన్‌లైన్ ఇళ్లకొనుగోలు సంస్థ మేజిక్ బ్రిక్స్ సర్వేచేసిన వివరాలప్రకారం దేశంలో మహార్బా అగ్రస్థానంలో ఉంది. అద్దెఇళ్ల వాకబుపరంగా చూస్తే కొత్తఢిల్లీ అగ్రస్థానంలోఉంటే నవీముంబై ,హైదరాబాద్‌లు కొనుగోళ్లలో ముందంజలో ఉన్నాయని మేజిక్‌బ్రిక్స్ సర్వే ఉటంకించింది. సంస్థ మార్కెటింగ్ హెడ్‌ప్రసూన్‌కుమార్ మాట్లాడుతూ 2017లో భారత్‌లో ఇళ్ల అన్వేషణలో ప్రజల ఆసకుంతలు మారుతున్నాయన్నారు. వివిధ ప్రభుత్వ విధానాలు ప్రవేశంతర్వాత స్థిరాస్తులకోసం 15లక్షలమందికిపైగా చురుకుగా అన్వేషణ చేసారన్నారు. భారతీయులకు రియల్‌ఎస్టేట్ అనేది కోరుకునే ఆస్తిగానే నిలిచిందని, గత ఏడాది ధరలు తగ్గుముఖం పట్టడం, కొద్దిపాటి కొత్తప్రాజెక్టుల కారణంగా డిమాండ్ సరఫరా సమీకరణాలు సమానంగా ఉండటం వల్ల కొనుగోలుదారులు మరింతగా ముందుకువచ్చినట్లు కుమార్ వివరించారు. హైదరాబాద్,చెన్నై నగరాల్లో నివాసిత ఇళ్లు, ఫ్లాట్‌లను, విల్లాలను కోరుతుంటే, పూణె నవిముంబై నగరాలు బహుళఅంతస్తుల అపార్టుమెంట్లు, ఢిల్లీ, ఘజియాబాద్, చెన్నై నగరాలు బిల్డర్ అంతస్తులను కోరుతున్నాయన్నారు.

## ఇండస్‌ఇండ్ బ్యాంకుతో పేటిఎం టైఅప్

**న్యూఢిల్లీ, జనవరి 6:** పేటిఎం పేమెంట్స్‌బ్యాంకు శనివారం ప్రైవేటురంగంలోనిఇండస్ ఇండ్ బ్యాంకుతో ఫిక్సెడ్ డిపాజిట్లపరంగా టైఅప్ చేసుకుంది. ఆరోజుకు ఒక లక్ష రూపాయలు మించిన పక్షంలో రెండు బ్యాంకులు సంయుక్తంగా వీటిని నిర్వహిస్తాయి. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు కస్టమర్లు తమతమ డిపాజిట్లను అప్పటికప్పుడు తీసుకునే సౌకర్యంఉంది. ఎలాంటి చెల్లింపులు, ఎలాంటి డిపాజిట్‌రద్దు ఛార్జీలు లేకుండా సాలీనా





6.85శాతం వడ్డీని పొందుతారని కంపెనీ వెల్లడించింది. అదనంగా కస్టమరు సీనియర్ సిటిజన్‌గా మారినపక్షంలో వారి ఖాతా వాటంతట అదే సీనియర్ సిటిజన్ స్కీంకు మారిపోతుంది. దీనివల్ల ఎక్కువ వడ్డీ పొందుతారని కంపెనీ వెల్లడించింది. భారతీయుల్లో ఎక్కువ శాతం మంది భద్రతాపూర్వకమైన పెట్టుబడి స్కీంలను కోరుకుంటారని, అందులోను ఎక్కువ రిటర్నులు వచ్చే వాటికి ప్రాధాన్యతనిస్తారని పేటిఎం పేమెంట్స్ బ్యాంకు ఎండిసిఇఒ రేణు సత్తి పేర్కొన్నారు. అందువల్లనే తాము ఆఫర్‌చేస్తున్న విధానం పరంగాచూస్తే కాగిత రహితంగా ఉంటుందని, అప్పటికప్పుడు ఎలాంటి ఛార్జీలు లేకుండా డిపాజిట్లు తీసుకునే సౌకర్యంఉంటుందని అన్నారు.

## రూ.2కే ఆధార్ డేటా..!

### యుఐడిఎకు చిక్కులు

**న్యూఢిల్లీ, జనవరి 6:** ఆధార్ డేటా భద్రత ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశమైంది. వందల కోట్ల మంది యూజర్ల పేర్లను, చిరునామాలను, పిన్‌లు, ఫోటోలు, ఫోన్ నంబర్లు, ఇ-మెయిల్స్‌ను ఆన్‌లైన్ ఏజెంట్లు కేవలం రూ.500కే అమ్ముతున్నారనే గురువారమే ట్రిబ్యూన్ రిపోర్టు చేసింది. ఈ రిపోర్టు వచ్చిన రెండు రోజుల్లోనే మరో సంచలన ఇన్వెస్టిగేషన్ రిపోర్టు వెలుగులోకి వచ్చింది. కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే కాక, ఆధార్ డేటా దొంగతనం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఏజెన్సీల ద్వారా కూడా జరుగుతున్నట్లు ఇండియా టుడే ఇన్వెస్టిగేషన్ బహిర్గతం చేసింది. కేవలం రెండు రూపాయల నుంచి ఐదు రూపాయల్లో ఆధార్ అప్లికెంట్ల వివరాలను సేకరించుకోవచ్చని ఈ విచారణ పేర్కొంది. ఎన్‌రోల్‌మెంట్ ఏజెన్సీలను రిజిస్ట్రార్స్ ఫర్ ఎన్‌రోల్‌మెంట్ రెసిడెంట్లు నియమిస్తారు. యుఐడిఎఐ ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియలో భాగంగా వీరు డెమొగ్రాఫిక్, బయోమెట్రిక్ డేటాను సేకరిస్తారు. అయితే ఫరీదాబాద్‌లో ఉన్న అలంకిత్ అసైన్‌మెంట్స్ లిమిటెడ్ అనే ఎన్‌రోల్‌మెంట్‌ఏజెన్సీ ఆధార్ డేటాను విక్రయిస్తుందని తెలిసింది. 15 వేల అప్లికెంట్ల ఆధార్ డేటాను రూ.30వేలకు ఇస్తాం అని అలంకిత్ బ్రాంచ్ హెడ్ బ్రేజన్ సింగ్ అన్నట్లు ఇండియా టుడే రిపోర్టు చేసింది. కేవలం రూ.2కే అప్లికెంట్ల పేరు, చిరునామా, పుట్టిన తేదీ, మొబైల్ నెంబర్లు, ఇ-మెయిల్‌ను ఇచ్చేందుకు అతను సిద్ధమయ్యాడని కూడా పేర్కొంది. తమ వద్ద అప్లికెంట్ల రికార్డులున్నాయని, ఆ డేటా అంతా నోట్‌చేసుకోవచ్చని పేర్కొన్నట్లు కూడా చెప్పింది. ఈ సంచలన రిపోర్టులన్నీ




వెలుగులోకి వస్తుండటంతో ఆధార్ భద్రతపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డేటా వివరాలను సేకరిస్తున్న యుఐడిఎఐ టెక్నికల్, ఆర్గనైజేషన్‌పరంగా చర్యలు తీసుకోవాలని, ఏజెంట్లు, కన్సల్టెంట్లు, అడ్వైజర్లు, ఇతర వ్యక్తుల వద్ద ఒప్పందాలు కుదుర్చుకోవాలని ఆధార్ చట్టం సెక్షన్ 28 చెబుతోంది. కానీ ప్రస్తుతం ఇవి ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. మరోవైపు ఆధార్ డేటా హ్యాక్ అవడానికి వీలులేదని, మీడియాలో వస్తున్న రిపోర్టులన్నీ అవాస్తవమని యుఐడిఎఐ చెప్పుకొస్తోంది. అసలు ఆధార్‌డేటా దొంగతనానికి గురికాలేదని పేర్కొంటోంది. కానీ ఆధార్ డేటాకు కేవలం ఆన్‌లైన్‌లోనే కాక ఆఫ్‌లైన్‌లో కూడా భద్రత కరువైందని రిపోర్టుల ద్వారా వెల్లడవు తూనే ఉంది. మరోవైపు ప్రతిపక్ష పార్టీలు ఆధార్ డేటా భద్రతపై ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తున్నాయి.

# పంజాబ్‌లో రైతు రుణ మాఫీ అమలు


**ఛండీఘర్, జనవరి 6:** కాంగ్రెస్ పాలిత పంజాబ్‌లో రైతు రుణమాఫీ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు పంజాబ్ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్‌సింగ్ ప్రకటించారు. ఆదివారం నుంచి ఈ పథకం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. దీనివల్ల సుమారు 5.63 లక్షల మంది రైతులకు తొలి దశలో మేలు జరుగుతుంది. అదనపుముఖ్యకార్యదర్శులు డిపిరెడ్డి, విశ్వజిత్‌ఖన్నా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటివరకూ 5.63లక్షలమంది రైతులకు లబ్ధికలుగుతుందని అన్నారు. సుమారు ఈ రైతులందరూ రూ.2,700 కోట్లు వివిధ సహకార సంస్థల నుంచి రుణాలుగా తీసుకున్నారు. గత ఏడాది మార్చి 31 వరకూ ఉన్న రుణ మొత్తాలను రుణ మాఫీ కిందకు తెస్తున్నట్లు వెల్లడించారు. లబ్ధిదారులకు రుణమాఫీ పత్రాలను నాలుగు దశల్లో అందచేస్తామన్నారు. ఇప్పటివరకూ 3.20 లక్షల మంది రైతులను పరిశీలించడం పూర్తిచేసామని, 1.60 లక్షల కేసుల్లో రుణాలురూ.748 కోట్ల వరకూ ఉన్నట్లు తేలింది. ఈ రుణాలు పంజాబ్ వ్యాప్తంగా ఉన్నాయన్నారు.


పంజాబ్ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్‌సింగ్

సుమారు 47 వేల మందికిపైగా సన్నచిన్నకారు రైతులకు ఈ రుణమాఫీ సర్టిఫికేట్లను ఆదివారం లాంఛనంగా ప్రారంభిస్తారు. మన్సా పట్టణం నుంచి ప్రారంభిస్తున్నట్లు అదనపు కార్యదర్శులు వెల్లడించారు. మొదటిసారిగా 167.39 కోట్ల రుణమాఫీ జరుగుతుంది. వీరంతా 701 పిఎసిఎస్‌ల నుంచి రుణాలు తీసుకున్నారు. మన్సా, భటిండా, ఫరీద్ కోట్, ముక్తసర్, మోగా జిల్లాల పరిధిలోని రైతులకు తొలి విడత ధృవపత్రాలు అందచేస్తారు. డిపిరెడ్డి మాట్లాడుతూ ఇందుకోసం సమగ్ర ప్రణాళిక రూపొందించామని, వ్యవసాయం, రెవెన్యూశాఖలు సంయుక్తంగా రైతుల జాబితాను రూపొందించినట్లు వెల్లడించారు. సామాజిక ఆడిట్, సమగ్ర తనిఖీల అనంతరమే రైతు రుణమాఫీని అమలుచేస్తున్నట్లు వివరించారు. మొత్తం రుణమాఫీ పథకం నాలుగు దశల్లో పూర్తవుతుంది. మొదటి దశలో రైతుల పరిశీలనతో రైతులకు రుణమాఫీ సర్టిఫికేట్లు అందచేత జరుగుతుంది. తదనంతరం మరికొన్ని దశల్లో వీటిని అందిస్తారు. అర్హతకలిగిన రైతులు ఆధార్ కార్డులు, లేదా ఆధార్‌కార్డు మిస్‌మ్యాచ్ అయినా సరే బ్యాంకులు, రెవెన్యూరికార్డుల ఆధారంగా ఈ తనిఖీలు పూర్తిచేయాలని నిర్ణయించారు. వీరిని రెండో దశలో చేరుస్తారు. అయినా ఎవరైనా అర్హత కలిగిన రైతులు మిగిలిపోతే వారిని మూడో దశలో చేరుస్తారు. అంతేకాకుండా రుణమాఫీ కిందకు తీసుకు వచ్చేందుకు ఆ రైతులను మళ్లీ పరిశీలించడం జరుగుతుంది. రుణమాఫీ పథకం అందక సన్నచిన్నకారు రైతులు సతమతం అవుతున్న దశలో ఆరైతు సొసైటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లకు తమ విజ్ఞప్తిని పంపుకోవచ్చని రైతు సంతృప్తి మేరకు ఈ సమస్యను పరిష్కరిస్తారని అన్నారు. అలాగే మరో కార్యదర్శి ఖన్నా మాట్లాడుతూ వాణిజ్య, ప్రైవేటు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను 2017 రుణమాఫీ పథకం కింద పరిష్కరిస్తామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రం నోటిఫై చేసిందని, సన్నచిన్నకారు రైతులు 2.5 ఎకరాల లోపు ఉన్నవారు మెట్ట భూములు ఐదెకరాల లోపు ఉన్న వారికి వారు రూ.2 లక్షల రుణం తీసుకున్నట్లయితే రుణమాఫీ కింద ఊరట నిస్తామని వెల్లడించారు. మొత్తం రుణాలపరంగా ఊరటనిచ్చే మొత్తం రూ.2 లక్షల పరిమితికి మించకూడదని అదనపు కార్యదర్శులు వెల్లడించారు.

# సిఎల్‌పి నేతగా ముఖేష్ అగ్నిహోత్రి

**సిమ్లా, జనవరి 6:** పార్టీ పరిశీలకులు శాసనసభాపక్ష నాయకుని ఎంపికలో ఏకాభిప్రాయం సాధించలేకపోవడంతో ఎట్టకేలకు ఎఐసిసి అధ్యక్షుడు తన బాధ్యతగా హిమాచల్‌ప్రదేశ్ శాసనసభాపక్ష నాయకుడిని ఎంపిక చేసారు. గడచిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పనిచేసిన మాజీ పరిశ్రమల మంత్రి ముకేష్ అగ్నిహోత్రిని సిఎల్‌పి నేతగా ఎంపిక చేసారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి సుశీల్‌కుమార్ షిండే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జిగా ఉన్నారు. మహారాష్ట్ర మాజీవ ంత్రి బాలాసాహిబ్ తోరట్ గురువారం నుంచి ఏకాభిప్రాయ సాధనకోసం కృషిచేస్తున్నా కొలిక్కిరాకపోవడంతో ఎఐసిసి అధ్యక్షుడికి నివేదించారు. రాహుల్ నాలుగుపార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన పరిశ్రమల శాఖ మాజీ మంత్రిని ఎంపిక చేసారు. అగ్నిహోత్రి మాజీ ముఖ్యమంత్రి వీరభద్రసింగ్‌కు సన్నిహితులని పేరు. జర్నలిస్టుగా తన కెరీర్‌ను ప్రారంభించిన అగ్నిహోత్రి మొట్టమొదటిసారిగా 2003లో ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2007, 2012, 2017లలో కూడా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. హౌసింగ్ బోర్డుకు గత 2003 మార్చి నుంచి ఆగస్టు 2005 వరకూ ఛీఫ్ పార్లమెంటరీ కార్యదర్శి, ఛైర్మన్‌గా కూడా వ్యవహరించారు. మూడోసారి 2012లో


అగ్నిహోత్రి

ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఆయనను కేబినెట్ ర్యాంకు పరిశ్రమలశాఖ మంత్రి పదవి వరించింది. అదనంగా కార్మిక, ఉపాధి, పార్లమెంటరీ వ్యవహారాలు, ఐ అండ్ పిఆర్ మంత్రిత్వశాఖలు కూడా చూసారు. అంతకుముందు సిఎల్‌పి నేతగా వీరభద్రసింగ్ పేరు వస్తుందని భావించారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఈసారి ద్వితీయశ్రేణి నాయకత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ముకేష్ అగ్నిహోత్రిని సిఎల్‌పి నేతగా ఎంపిక చేసింది.

# రాహుల్‌పై హక్కుల ఉల్లంఘన నోటీసు

**న్యూఢిల్లీ, జనవరి 6:** ఎఐసిసి అధ్యక్షుడు, లోక్‌సభ ఎంపి రాహుల్ గాంధీపై వచ్చిన హక్కుల ఉల్లంఘన నోటీసును రాజ్యసభ ఛైర్మన్ ఎం.వెంకయ్యనాయుడు లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్‌కు పంపించారు. రాజ్యసభ సభ్యుడు భూపేంద్ర జాదవ్ ఇచ్చిన ఈ నోటీసులో ప్రాథమిక ఆధారాలు ఉన్నందున సభా ప్రతిష్టకు భంగం కలిగించే వ్యాఖ్యలున్నందున పరిశీలించాలని సూచించినట్లు సమాచారం. తదుపరి చర్యలకోసం ఈ నోటీసును లోక్‌సభ స్పీకర్‌కు బదలాయించారు. ఇప్పటికే లోక్‌సభ నైతిక విలువల కమిటీ వద్ద రాహుల్‌పై జారీ అయిన ఒక ఫిర్యాదు పెండింగ్‌లో ఉంది. భారతీయ జనతా పార్టీ వృద్ధనేత ఎల్‌ఎకె అద్వానీ అధ్యక్షతన ఈ కమిటీ పనిచేస్తోంది. ఈ ఫిర్యాదును కూడా స్పీకర్ కమిటీకి నివేదించారు. బిజెపి నాయకుడు, రాజ్యసభ ఎంపి భూపిందర్ యాదవ్ ఈ హక్కులనోటీసును ఇచ్చారు. రాహుల్‌గాంధీ తన ట్విట్టర్‌లో రాజ్యసభ అధికారాన్ని ప్రశ్నించారని, రాజ్యసభ నిర్ణయాలను ప్రశ్నించారని ఆంపించారు. పిటిషన్‌ను పరిశీలించిన పిదప ఇందులో ప్రతిష్టకు సంబంధించిన ప్రాథమిక సాక్ష్యాధారాలున్నాయని నాయుడు మాట్లాడుతూ


ఎఐసిసి అధ్యక్షుడు, లోక్‌సభ ఎంపి రాహుల్ గాంధీ

రాహుల్ లోక్‌సభ ఎంపి అయినందున నోటీసును లోక్‌సభ స్పీకర్‌కు బదలాయించినట్లు తెలిపారు. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీపై ఆయన అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసారని ఆయన పేరును ట్విస్ట్ చేసారని, డియర్ మిస్టర్ జైట్‌లై అన్న అర్థం వచ్చేటట్లు ట్వీట్ చేసారని అన్నారు. బిజెపి ఎల్లవేళలా అబద్దాలతో నిండి ఉంటుందన్న వ్యాఖ్యలు చేయడంపై జాదవ్ తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. అంతేకాకుండా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై మోడీ చేసిన వ్యాఖ్యలున్న వీడియోను ట్విట్టర్‌లో పోస్టుచేసిన రాహుల్ మన్మోహన్‌పై రాజ్యసభలో జైట్లీ ఇచ్చిన వివరణకు పైవిధంగా జైట్లీ పేరును ట్విస్ట్ చేస్తూ ఇచ్చారని, ఇది అమర్యాదకరమైన వైఖరి అంటూ యాదవ్ తన నోటీసులో పేర్కొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కావాలనే జైట్లీ పేరును ఉద్దేశ్యపూర్వకంగా మార్చారని, జైట్లీ ఇంటి పేరును జైట్‌లైగా పేర్కొంటూ ఇవ్వడం అత్యంత అభ్యంతరకరమన్నారు. రాజ్యసభ కార్యకలాపాలను కూడా కావాలనే రాహుల్ తప్పుగా పేర్కొన్నారని, ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలుచేయాలన్న లక్ష్యం కనిపిస్తోందన్నారు. సజావుగా కొనసాగుతున్న రాజకీయ వాతావరణాన్ని విచ్ఛిన్నం చేయడమేనని యాదవ్ పేర్కొన్నారు. తన హక్కుల ఉల్లంఘన నోటీసుపై రాహుల్ గాంధీపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సభా ఛైర్మన్ వెంకయ్యనాయుడు మాట్లాడుతూ సభ్యులందరూ తన పరిధిలో ఉన్నట్లయితే తాను పరిశీలిస్తానని, లోక్‌సభ సభ్యుడైనందున స్పీకర్ సుమిత్రా మహాజన్‌కు పంపించినట్లు వెల్లడించారు.

# ఆర్‌జెడిలో ఎలాంటి చీలిక రానేరాదు

## లాలూప్రసాద్ తనయుడు తేజస్వి యాదవ్


తేజస్వి యాదవ్

**పాట్నా, జనవరి 6:** దాణా కేసులో తన తండ్రి ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్ యాదవ్‌కు మూడున్నరేళ్ల జైలుశిక్ష పడినంతమాత్రాన పార్టీలో ఎలాంటి చీలిక రాదని తనయుడు మాజీ డిప్యూటి సిఎం తేజస్వి యాదవ్ వెల్లడించారు. జార్ఖండ్ హైకోర్టులో తన తండ్రికి విధించిన శిక్షపై అప్పీలు చేస్తున్నట్లు వెల్లడించారు. పార్టీలో ఈ శిక్ష ప్రభావం ఎంతమాత్రం ఉండదని, ఎలాంటి ప్రతికూలత లేదని అన్నారు. ఎన్ని కుట్రకేసులు బనాయించినా.. ఆర్‌జెడి సమర్థంగా ఎదుర్కొంటుందని అన్నారు. లాలూజీ అనేకసార్లు జైలుకు వెళ్లాల్సి వచ్చిందని, ప్రతిసారి ఆయన బైటకు వచ్చారన్నారు. ఆ సమయంలో కూడా అందరూ పార్టీలో చీలిక వస్తుందని భావించారని, అయితే పార్టీ మరింత పటిష్టంగా తయారైందని లాలూ తనయుడు వెల్లడించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, భారతీయ జనతా పార్టీలు రెండూ కలిసి తనపై కుట్రలు చేస్తున్నాయని, వీటికి వ్యతిరేకంగా భారీ ర్యాలీని నిర్వహిస్తాననికూడా ప్రకటించారు. లాలూకు దేశవ్యాప్తంగా ఆర్‌జెడి అభిమానుల నుంచి మద్దతు వస్తోంది. కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని బీహార్ ప్రతిపక్ష నేత తేజస్వి యాదవ్ అన్నారు. జనతాదళ్ యునైటెడ్ పార్టీ రెండుగా చీలిందని, ఆర్‌జెడికి ఆ పరిస్థితి ఎదురుకాదని అన్నారు. ప్రజలు ప్రతి అంశాన్నీ నిశితంగా గమనిస్తున్నారని, లల్లూజీని అణగదొక్కేందుకు నిరంతరం కుట్రలు చేస్తున్నారని తేజస్వి వెల్లడించారు. ప్రజలు సరైన సమయంలో తగు గుణపాఠం చెపుతారని అన్నారు. న్యాయవ్యవస్థపై తమకు ఎంతో నమ్మకం ఉందని, తమకు హైకోర్టులో న్యాయం జరుగుతుందన్నారు. లాలూజీ త్వరలోనే బైటకు వస్తారని ఎక్కడినుంచైతే తమకు అవమానం జరిగిందే అక్కడినుంచే తాము ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తామన్నారు. హైకోర్టులో అప్పీలు చేస్తామన్నారు. లాలూప్రసాద్‌కు సిబిఐ ప్రత్యేక కోర్టు మూడున్నరేళ్ల జైలుశిక్ష విధించింది. 1990 నుంచి 1997 మధ్యకాలంలో ఆయన సిఎంగా ఉన్న కాలంలో జరిగిన దాణా కేసులో ఆయన్ను దోషిగా కోర్టు తేల్చింది. సిబిఐ కోర్టు గత నెల 23వ తేదీనే లాలూ మరో 15 మంది దోషులని తేల్చింది.

# దళితుల భద్రతపై ప్రధాని స్పష్టత ఇవ్వాలి

## గుజరాత్ ఎమ్మెల్యే జిగ్నేష్ మేవానీ


జిగ్నేష్ మేవానీ

**న్యూఢిల్లీ, జనవరి 6:** అధికారంలోని బిజెపి తనను కావాలనే లక్ష్యంగా చేసుకుని వేధిస్తోందని గుజరాత్ ఎమ్మెల్యే జిగ్నేష్ మేవాని ఆరోపించారు. దళితుల భద్రతపై ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టమైన వివరణ ఇవ్వాలని పట్టుబట్టారు. ముంబై అల్లర్లపరంగా తర్వాతరోజు ముంబైలో ర్యాలీ తీసేందుకు ఆయనకు అనుమతి ఇవ్వకపోవడంపై ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. మనుస్మృతి, రాజ్యాంగం కాపీలను తీసుకుని ఈ నెల 9వ తేదీ ప్రధాన మంత్రివద్దకు వెళతానని మేవాని స్పష్టంచేశారు. ముంబై పోలీసులు గురువారం నగరంలో నిర్వహించ తలపెట్టిన ర్యాలీకి అనుమతులు ఇవ్వలేదు. ఈ ర్యాలీనుద్దేశించి గుజరాత్ ఎమ్మెల్యే మేవానీ, జెఎన్‌యు విద్యార్థి నాయకుడు ఉమర్ ఖలీద్‌లు ప్రసంగించాల్సి ఉంది. నలుగురికి మించి ఉన్న నాయకులను అదుపులోకి తీసుకోవడం, నిర్వాహకులను సమావేశం వేదికనుంచే అదుపులోకి తీసుకుని పోలీసులు కేసులు నమోదు చేయడాన్ని మేవానీ అగ్రహం వ్యక్తం చేసారు. నగర పోలీసులు వివక్ష చూపుతున్నారని విమర్శించారు. అంతకు ముందు మేవానీ, ఖలీద్‌లు ఉద్రేకపూర్తి ప్రసంగాలు చేసారని వారిపై కేసులు నమోదు చేసారు. దీని వల్ల మరాఠా, దళిత కులాలమధ్య చిచ్చు రేపుతున్నారని ఆరోపణలు చేసారు. తన ప్రసంగంలో ఎక్కడా ఉద్రేకపూరిత వ్యాఖ్యలు లేవని, కేవలం తనను లక్ష్యంగా చేసుకునేందుకే ఈ కేసులు బనాయించారని అన్నారు. సంఘ్ పరివార్ సభ్యులు, బిజెపిలు చిన్నపిల్లల చేష్టలు చేస్తున్నాయని, తన ప్రతిష్టను దిగజారుస్తున్నాయని మేవానీ వెల్లడించారు. గుజరాత్‌లో వెల్లడైన ఫలితాలే ఇందుకు కారణమని, 2019లో కూడా ఎక్కడ ప్రతికూలత వస్తుందోనని ముందు నుంచే జాగ్రత్తలు పడుతున్నారన్నారు. గుజరాత్‌లోని ఉనా ప్రాంతంలో చనిపోయిన ఆవు తోలును తీసారన్న అభియోగాలపై నలుగురు దళితుల్ని అగ్రవర్ణాలు తీవ్రంగా దాడిచేసి కొట్టిన సంఘటనలపై మేవానీ భారీ ఉద్యమాన్నే నడిపారు.

# ఇక టెరిటోరియల్ ఆర్మీలోకి మహిళలు?

- శుక్రవారం తీర్పుచెప్పిన ఢిల్లీ హైకోర్టు
- చట్టాలు, రాజ్యాంగం ప్రకారం మహిళలు అర్హులే
- పురుషుల మాత్రమే దరఖాస్తు చేయాలన్న ప్రకటన చెల్లదు


సిఆర్‌పిఎఫ్ మహిళా జవాన్లు

**న్యూఢిల్లీ, జనవరి 6, ప్రభాతవార్త:** కొత్త సంవత్సరంలో మహిళలకు శుభవార్త. వారిక టెరిటోరియల్ ఆర్మీలో సేవలందించవచ్చు. తదనుగుణంగా ఉద్యోగ నియామక ప్రకటనలు చేయవచ్చని, ప్రస్తుతమున్న చట్టాలు, రాజ్యాంగంలోని స్వేఛ్చను అనుసరించి మహిళలకు సైన్యంలో సేవందించే హక్కు ఉందని శుక్రవారం ఢిల్లీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం మహిళలపట్ల వివక్ష చూపిస్తోందని.. ఆర్మీ టెరిటోరియల్ నియామక ప్రకటనలలో పురుషులు మాత్రమే దరఖాస్తు చేయాలని ప్రకటనలో ఉందని ఆరోపిస్తూ ఢిల్లీకి చెందిన కష్ కార్లా ఢిలీ హైకోర్టులో పిల్ దాఖలు చేసారు. శుక్రవారం ఢిల్లీ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి గీతా మిట్టల్, న్యాయమూర్తి సి.హరిశంకర్ లతో కూడిన ద్విసభ్య ధరా ్మసనం పిల్‌ను విచారిస్తూ.. టెరిటోరియల్ ఆర్మీ చట్టం,1948లోని సెక్షన్6 ప్రకారం భారత పౌరులలో ఎవ్వరైనా అన్న పదానికి మహిళలు కూడా అని నిర్వచనం వస్తుందని.. అందువల్ల పురుషులు మాత్రమే దరఖాస్తు చేయాలన్న వాక్యాలున్న ప్రకటన చట్టబద్ధం కాదని వ్యాఖ్యానించింది. ప్రస్తుతమున్న చట్టం, రాజ్యాంగాన్ని అనుసరించి మహిళలు సైన్యంలో టెరిటోరియల్, నాన్-టెరిటోరియల్ సేవలందించటానికి పూర్తిగా అర్హులని తీర్పు చెప్పింది.

# ఎన్‌డి గుప్తా అభ్యర్థిత్వంపై

## ఢిల్లీ పిసిసి అజయ్ మకెన్ అభ్యంతరం

**న్యూఢిల్లీ, జనవరి 6:** ఆప్ రాజ్యసభా స్థానాలకు ఎంపిక చేసిన ముగ్గురు అభ్యర్థుల్లో ఒకరైన ఎన్‌డి గుప్తా అభ్యర్థిత్వాన్ని ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ మకెన్ వ్యతిరేకించారు. ఇప్పటికీ ఆయన ఒక లాభదాయక సంస్థకు ప్రతినిధిగా ఉన్నారని ఆయన వివరించారు. రిటర్నింగ్ అధికారికి లిఖిత పూర్వకమైన అభ్యంతరాన్ని తెలియజేసారు. గుప్తా ప్రస్తుతం నేషనల్ పెన్షన్ సిస్టమ్ ట్రస్ట్‌కు ఒక ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని ఆయన ఈ ట్రస్టుకు మార్చి 30వ తేదీ నియమితులయ్యారని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపిక చేసిన మిగిలిన ఇద్దరు సభ్యులతోపాటు గుప్తానుకూడా ఆప్ ఎంపిక చేసింది. సంజయ్‌సింగ్, సుశీల్‌గుప్తా జనవరి 4న నామినేషన్ పత్రాలను దాఖలుచేసారు. ఎన్‌డిగుప్తా నామి నేషన్‌ను ప్రజాప్రతినిధ్యం చట్టం 1951 ప్రకారం సెక్షన్ 36ను అనుసరించి తిరస్కరించేందుకు అన్ని అర్హతలు కలిగి ఉందని, రాజ్యాంగంలోని 102వ అధికరణం ఇందుకు దోహదం చేస్తోందని మాకెన్ వెల్లడించారు. అయితే ఆప్ మాత్రం మకెన్ తమ అభ్యర్థులపై అభ్యంతరాలు వ్యక్తం చేయడం ద్వారా చౌకబారు ప్రచారం పొందాలని చూస్తున్నారని, అర్థరహితమైన అభ్యంతరాలతో ఆయన ఫిర్యాదులు చేస్తున్నారని



అజయ్ మకెన్

విమర్శించింది. ట్రస్టీలను ఎన్నికల్లో పోటీచేయకూడదని న్యాయసూత్రాలు ఎక్కడా పొందుపరచలేదని పార్లమెంటు చట్టం 1959 సెక్షన్ 3 ప్రకారం చూస్తే ట్రస్టీలను అనర్హత వేటు నుంచి మినహాయించిందని ఆప్ నేత రాఘవ్ ఛడ్డా వెల్లడించారు. అలాగే రిటర్నింగ్ అధికారికి ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అంశంపై నిర్ధారించేందుకు అధికారాలు లేవని కేవలం ఇసి మాత్రమే నిర్ణయించాల్సి ఉంటుందని అన్నారు. అనాలోచిత అభ్యంతరాలు కేవలం కాంగ్రెస్ చౌకబారు ప్రచారం కోసమేనని రాఘవ్ ఛడ్డా వెల్లడించారు.

# పాక్ రక్షణ మంత్రి హాఫీజ్ సయీద్‌కి రూ.10 కోట్ల పరువు నష్టం నోటీసు


పాక్ రక్షణ మంత్రి హాఫీజ్ సయీద్

ఇస్లామాబాద్, జనవరి 6: నిషేధిత ఉగ్రవాద సంస్థ జెయుడి ఛీఫ్ హాఫీజ్‌సయీద్ పాకిస్తాన్ రక్షణ మంత్రికి పరువునష్టం కేసుకింద 100 మిలియన్ రూపాయలు అంటే రూ.10 కోట్లకు నోటీస్ జారీచేసారు. ప్రభుత్వం జమాత్ ఉద్‌దవాను విరాళాలు సేకరించడంపై నిషేధం విధించిందన్నప్రకటన ఇందుకు దారితీసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇస్లామాబాద్ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తుందన్న విమర్శలు చోటుచేసుకోవడంతో పాకిస్తాన్ ఈచర్యలు తీసుకోవడంపై జెయుడి ఛీఫ్ రక్షణమంత్రికి నోటీసులు జారీచేసారు. మంత్రి ఖుర్రం దస్తగిర్‌ను లిఖితపూర్వకమైన క్షమాపణ తమక్లయంట్ సయీద్‌కు 14రోజులలోపు ఇవ్వాలని ఆయన్నుంచి క్షమాపణలు పొందాలని, అలాగే భవిష్యత్తులో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తామన్న హామీ ఇవ్వాలని లేనిపక్షంలో పాకిస్తాన్ పీనల్‌కోడ్ సెక్షన్ 500 ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామని సయీద్ తరపు న్యాయవాది ఎకె దోగార్ నోటీసును జారీచేసారు. ముంబైదాడుల మాస్టర్ మైండ్‌గా హాఫీజ్‌సయీద్‌ను భారత్ అన్ని ప్రపంచ దేశాలదృష్టికి తెచ్చిన సంగతి తెలిసిందే. జెయుడి, ఎఫ్ఐఎఫ్ ఇతర సంస్థలు విరాళాలను సేకరించడాన్ని సోమవారం పాకిస్తాన్ ప్రభుత్వం నిషేధించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఇకపై పాకిస్తాన్‌కు నిధులు ఇచ్చేదిలేదని, అబద్దాలు చెపుతోందని, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తోందని ప్రకటించడంతో పాక్‌కు గుబులు పెరిగింది. రక్షణమంత్రి దస్తగిర్ మాట్లాడుతూ జెయుడి, ఫలాహ్ ఇ ఇన్‌సానియత్ ఫౌండేషన్(ఎఫ్ఐఎఫ్) ఇతర సంస్థలపై చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని, ఇకపై ఉగ్రవాదులు పాఠశాల విద్యార్థులపై కాల్పులు జరిపే వీలు ఎంతమాత్రంలేదన్నారు. లష్కరేతాయిబాతో జెయుడికి ఎలాంటి సంబంధాలు లేవని, ఐక్యరాజ్యసమితి తమపై చేసిన తీర్మానం అక్రమమని సయీద్ న్యాయవాది పేర్కొన్నారు. రక్షణమంత్రి సయీద్‌ప్రతిష్టకు భంగం వాటిల్లేలా చేసారని, బాధ్యతారహితమైన ప్రకటనలు జారీ చేయడాన్ని జెయుడితీవ్రంగా పరిగణిస్తోందన్నారు. దస్తగిర్ స్పందిస్తూ పాకిస్తాన్ జెయుడి, ఎఫ్ఐఎఫ్ సంస్థలపై అమెరికా ఒత్తిడిమేరకు చర్యలు తీసుకోలేదని, తీవ్రస్థాయి ఆరోపణలు వెల్లువెత్తినతర్వాతనే చర్యలు తీసుకున్నదని చెప్పారు. ప్రభుత్వం జెయుడి, ఎఫ్ఐఎఫ్ వంటి ఇతర సంస్థలకు విరాళాలిచ్చే కంపెనీలను ప్రభుత్వం నిషేధించిందని, ఐక్యరాజ్యసమితి భద్రతామండలి ఆంక్షలప్రకారమే నడుచుకున్నట్లు వెల్లడించారు. పాకిస్తాన్ సెక్యూరిటీ ఎక్ఛేంజ్ కమిషన్ (ఎస్ఇసిపి) కూడా నోటిఫికేషన్ జారీచేస్తూ లష్కరే తాయిబా ఉగ్రవాద సంస్థలకు కీలకసంస్థయిన జెయుడికి విరాళాలు వసూలు చేయడం నిషేధమని, ఐక్యరాజ్యసమితి భద్రతామండలి నిషేధిత జాబితాలో ఉన్న సంస్థలకు విరాళాలు వసూలు చేసే వీలులేదని ఎస్ఇసిపి ప్రకటించింది.

# ఐపిసి సెక్షన్ 497 రాజ్యాంగబద్ధతపై విచారణ

- రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించిన త్రిసభ్య ధర్మాసనం
- ఇరుపక్షాలకు న్యాయం జరిగేలా సెక్షన్‌పై లోతైన పరిశీలన
- మారిన సామాజిక పరిస్థితులలో అవసరమన్న సుప్రీం
- ప్రాసిక్యూషన్ నుండి మహిళలను తప్పించటంపై నిర్ణయం
- హక్కులకు నష్టంకాకుండా ఇరుపక్షాలకు న్యాయం జరగాలన్న బెంచ్

**న్యూఢిల్లీ, జనవరి 6, ప్రభాతవార్త:** భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షను497 ప్రకారం పురుషునితో సమానంగా మహిళకూడా నేరానికి పాల్పడిన కేసులలో మహిళలను అరెస్టు, విచారణ చేయకూడదన్న ప్రస్తుత నిబంధనలపై రాజ్యాంగబద్ధతను విచారించేందుకు శుక్రవారం సుప్రీంకోర్టు ఓ కేసును రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా, న్యాయమూర్తులు ఎ.యం.ఖన్విల్‌కర్, డి.వై.చంద్రచూడ్ లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం కేసును విచారిస్తూ రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని నిర్ణయించి ఆదేశాలను జారీచేసింది. ప్రస్తుతం మారిన సమాజ పరిస్థితులలో సెక్షన్497 పరిధిలో స్త్రీ, పురుషుల మధ్య సమత్వాన్ని పాటించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. అయితే అదే సమయంలో రాజ్యాంగంలోని అధికరణ15 ప్రకారం, ఇతర అధికరణల పరిధిలో స్త్రీ హక్కులకు ఏవిధంగానూ భంగం



వాటిల్లకూడదని వ్యాఖ్యానించింది. మారిన సామాజిక స్థితిలో సెక్షన్497 అమలులో రాజ్యాంగబద్ధ హక్కులకు భంగం వాటిల్లకుండా ఇరుపక్షాలకు సరైన న్యాయాన్ని అందించే విధానంకై ఈ సెక్షన్ పట్ల లోతైన పరిశీలన అవసరమని.. అందుకు కేసును పూర్తి స్థాయి రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని నిర్ణయించినట్లు బెంచ్ ఉత్తర్వులలో తెలిపింది. ఇప్పుడు అమవలవుతున్న చట్టం ప్రకారం భార్య,భర్త ఇరువురిలో భర్త సెక్షన్497 పరిధిలో మరో స్త్రీతో అక్రమ సంబంధానికి పాల్పడిన సందర్భాలలో నేరంలో సదరు స్త్రీ సహకరించనట్లు సాక్ష్యాలు ఉన్నప్పటికీ ఆమెను అరెస్టు, విచారణ చేయకూడదనని నిబంధనలపై వ్యతిరేకంగా అప్పీలు చేసిన కేసును విచారిస్తూ రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని బెంచ్ నిర్ణయించింది.

# అర్హులకు పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయరా?

- చిన్నముష్టూరు జన్మభూమి గ్రామసభలో అధికారుల నిలదీత
- గ్రామ మాజీ సర్పంచ్, గ్రామస్థులను అడ్డుకున్న పోలీసులు
- టిడిపి నాయకులు, ఆందోళనకారులకు మధ్య తోపులాట
- ఆద్యంతం నిరసనల మధ్య కొనసాగిన గ్రామసభ

**ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త:** గ్రామంలో వృద్ధాప్య, వితంతు పింఛన్లు తీసుకునే అర్హత కల్గిన వారు, నిలువ నీడలేక పక్కాగృహాల మంజూరు కోసం ఎదురు చూస్తున్న పేదలు పదుల సంఖ్యలో వుంటే వారిగోడు ఎందుకు పట్టించుకోరని గ్రామస్థులు కొందరు అధికారులను నిలదీయడంతో అనంతపురం జిల్లా ఉరవకొండ మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో శనివారం రచ్చకట్టవద్ద జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభ రసాభాసగా మారింది. వివరాల్లోకి వెళితే..ఎంపీడీఓ శివ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఎల్లమ్మ అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ఎంపీపీ సుంక రత్నమ్మతోపాటు మండల ప్రత్యేక అధికారిణి హిమశైల హాజరయ్యారు. గ్రామసభ ప్రారంభమైన కొద్ది సేపటి తరువాత గ్రామ మాజీ సర్పంచ్ రామన్న కొందరు వృద్ధులు, వితంతు మహిళలతో పాటు సభా వేదికవద్దకు చేరుకొని వీరు వృద్ధాప్య, వితంతు పింఛన్లు పొందేందుకు అర్హులుకారా వీరికి ఎందుకు పింఛన్లు మంజూరు చేయరని వేదికపైనున్న అధికారులను నిలదీశారు. అర్హులైన వీరు పింఛన్ల కోసం ఇంకెన్నాళ్లు ఎదురుచూడాలని పేదలతో రాజకీయం చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వేదికపైనున్న జన్మభూమి కమిటీ సభ్యులు నెట్టం రాంబాబు, బాషా తదితరులు కలుగజేసుకొని అర్హులైన వారికి పింఛన్ల మంజూరుకై ఇదివరకే ప్రతిపాదించామని చెప్పుకురాగా మాజీ సర్పంచ్ వారికి మధ్య కొద్దిసేపు వాగ్వివాదం చోటు చేసుకొంది. తాను అధికారులను ప్రశ్నిస్తుంటే మీరెందుకు కలుగజేసుకుంటారని నిలదీయడంతో గలాభా మొదలవ్వగా అక్కడే వున్న ఎస్ఐ నగేష్‌బాబు సిబ్బంది మాజీ సర్పంచ్‌ను నిలువరించారు. ఈక్రమంలోనే గ్రామానికి చెందిన పేద వ్యక్తి ఒకరు తనకు వుండటానికి ఇల్లులేదు.. పక్కా ఇళ్లు మంజూరు చేయాలని ఎన్నిమార్లు అర్జీలు పెట్టుకున్నా ఎందుకు మంజూరు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వేదికవద్దకు దూసుకుపోయే ప్రయత్నం చేయగా అతనికి కొందరు మద్దతు పలికారు. ఈ క్రమంలోనే జన్మభూమి కమిటీ సభ్యులకు బాధిత ఆందోళన కారుల మధ్య తోపులాట చోటుచేసుకోగా పోలీసులు ఆందోళనకారులను పక్కకు తీసుకెళ్లిపోయారు. దీంతో బాధితుడితో మాట్లాడిన ఎంపీపీ అర్హతున్నవారికి తప్పక ఇళ్లు మంజూరు అవుతుం దని సర్ది చెప్పారు. ఈక్రమంలోనే ఐసీడీఎస్, విద్యుత్ తదితర సమస్యలపై కూడా గ్రామస్థులు అధికారులను ప్రశ్నించారు. ఆద్యంతం నిరసనలతో గ్రామసభ కొనసాగింది. ఈ సందర్భంగా లబ్దిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, జాబ్ కార్డులు, స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సువర్ణమ్మ, డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, ఎంఈఓ ఈశ్వరప్ప, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, ఆయుర్వేద సీనియర్ వైద్యాధికారి నాగేశ్వరరావు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రకళ, ఏఈఓ రామన్న, వీఆర్ఓ నరసింహరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



●వారం ఉరవకొండలోని చిన్నముష్టూరులో అర్హులకు పింఛన్లు మంజూరు చేయరా అంటూ ప్రశ్నిస్తున్న మాజీ సర్పంచ్ రామన్న

**పెద్దముష్టూరు గ్రామసభలో:** పెద్దముష్టూరు గ్రామంలో తహశీల్దార్ అనీల్‌కుమార్ అధ్వర్యంలో సర్పంచ్ క్రిష్ణమూర్తి అధ్యక్షతన గ్రామసభ జరుగగా గ్రామానికి చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు ప్రభుత్వం అంధిస్తున్న పసుపు-కుంకుమ డబ్బు, పంటనష్టం, రుణమాఫీ మొత్తాల కోసం ఆయా శాఖల అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖల ఏఈలు జగ్గయ్య, మురళీకృష్ణ, వీఆర్ఓ అరుణ, జన్మభూమి కమిటీ సభ్యులు నెట్టం రామక్రిష్ణ, మాజీ సర్పంచ్ గుండ్రాయప్ప, ప్రభుత్వ వైద్యులు హరినాథరెడ్డి, పశువైద్యులు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.


శనివారం శ్రీ●ంలోని సిద్ధాపురంలో సిఎం పర్యటను ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఐజి మహ్మద్ ఇక్బాల్, డిఐజి శ్రీనివాస్, ఎస్పీ గోపినాథ్‌జెట్టి

# ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

## నేడు సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభించనున్న చంద్రబాబు

**కర్నూలు, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం శ్రీశైలం నియోజకవర్గంలోని సిద్ధాపురంలో రూ.120కోట్లతో నిర్మించిన సిద్ధాపురం ఎత్తిపోతల పథకానికి ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతంలో వేలాదిఎకరాల భూములు సస్యశ్యామలంగా మారనున్నాయి. చాలా ఏళ్లుగా ఈ పథకం కోసం ప్రజలు వేచి చూస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఉప ముఖ్యమంత్రి కెఇ కృష్ణమూర్తి, ఇన్‌చార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులు, ఎంఎల్‌సి కెఇ ప్రభాకర్, రాజ్యసభసభ్యుడు టిజి వెంకటేష్, శ్రీశైలం నియోజకవర్గ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆదివారం ఉదయం 10 గంటలకు సిద్ధాపురం చేరుకొని అక్కడ కార్యక్రమంలో పాల్గొంటారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ సత్యనారాయణ, రాయలసీమ ఐజీ మహ్మద్ ఇక్బాల్, డీఐజీ శ్రీనివాస్, ఎస్‌పి గోపినాథ్‌జెట్టి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అల్లర్లు జరుగకుండ అసాధారణ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# జన్మభూమి కార్యక్రమంలో రైతు ఆత్మహత్యా యత్నం..!

- అనంతపురం జిల్లా ఉదిరిపికొండ గ్రామసభలో కలకలం
- భూమి పంపకంలో రెవిన్యూ అధికారుల తీరుపై నిరసన


●వారం ఉరవకొండలోని ఉదిరిపికొండలో పురుగుల మందు డబ్బాను చేతబట్టి ఆత్మహత్యాయత్యానికి పాల్పడుతున్న బాధిత రైతు కురుబ ఆంజినేయులు

**ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో పేద రైతు కురుబ ఆంజినేయులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించడం తీవ్ర కలకలం రేపింది. గ్రామసభ ప్రారంభమైన కొద్ది సేపటికి వేదిక వద్దకు వచ్చిన శివరాంపేట గ్రామానికి చెందిన ఆంజినేయులు భూమి పంపిణీలో తనకు అన్యాయం చేశారని రెవిన్యూ అధికారుల తీరుపై ఆవేదన వ్యక్తం చేస్తూ తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు డబ్బును తెరిచి తాగేందుకు యత్నించాడు. దీంతో వెంటనే తేరుకున్న అక్కడున్నవారు, పోలీసులు రైతు చేతిలోంచి పురుగులమందు డబ్బాను లాగేసుకోవడంతో వేదికపై వున్న అధికారులందరూ ఊపిరి పీల్చుకున్నారు. శివరాంపేట గ్రామంలోని ఆంజినేయులు కొన్ని పదుల సంవత్సరాలుగా సాగు చేసుకొంటున్న భూమిని అతనికి తెలియకుండా రెవిన్యూ అధికారులు తమ్ముడి కొడుకు పేరుమీద మార్చడంతో న్యాయం కోసం అధికారులు చుట్టూ ప్రదీక్షిణలు చేసినా స్పందన లేకపోవడంతో అతను అధికారుల వైఖరిని నిరశిస్తూ ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు తెలిసింది.

తహశీల్దార్ ఏమన్నారంటే...ఆంజినేయులు, అతని అన్నదమ్ముల మధ్య 10 ఎకరాల సాగుభూమి వుండగా అందులో 7.5 ఎకరాల భూమిని అంజినేయులు తమ్ముడి కొడుకు శివయ్య పేరుపై ఇటీవలి కాలంలో మార్చారని ఆయన పిర్యాదు చేయడంతో వెంటనే సరిచేసి ఆన్‌లైన్ రికార్డు నుండి ఆ భూమి మార్పు వివరాలను తొలగించి సదరు భూమిని వివాదాస్పద భూమి రిజిస్టర్‌లో నమోదు చేయడం జరిగిందని కూడేరు తహశీల్దార్ వసంతలత 'ప్రభాతవార్త'కు తెలిపారు. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి అందరికీ న్యాయం చేస్తామని ఆమె పేర్కొన్నారు.

# గుండెపోటుతో అయ్యప్ప భక్తుడు మృతి

## ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చొరవతో మృతదేహం స్వగ్రామానికి తరలింపు

**రొద్దం, జనవరి 6 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా రొద్దం మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన అయ్యప్ప వెంకటేశ్వరరెడ్డి(42) మాలా ధారణ వేసుకుని 41 రోజులు దీక్షతో ఉండి ఈనెల 3వ తేదీన ఇరుముడిని ధరించి అయ్యప్పస్వామి సన్నిధానికి బయలుదేరి వెళ్లిన వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం సాయంత్రం అయ్యప్పస్వామి దర్శనానికి బయలుదేరి అల్దాన్ నది(పెద్ద పాదం) సమీపంలో గుండెపోటు రావడంతో మృతిచెందినట్లు తోటి అయ్యప్పలు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్పలు హనుమంతరాయుడు, హనుమప్ప తెలిపిన వివరాల మేరకు చెరుకూరు, ఉప్పరపల్లి గ్రామాల నుంచి 32 మంది అయ్యప్పలు బుధవారం 3వ తేదీన స్వగ్రామంలో ఇరుముడిని ధరించి బయలుదేరి వెళ్లామని వారు తెలిపారు. అందులో కొంతమంది చిన్నపాదం వైపు, మరికొంతమంది పెద్దపాదం వైపు వెళ్తుండగా అయ్యప్ప వెంకటేశ్వరరెడ్డికి ఛాతి నుండి నొప్పి ఎక్కువగా రావడంతో సమీపంలో ఉన్న కొట్టాయం జిల్లా కాంజనపల్లి ఆస్పత్రికి తరలించగా అక్కడ మరణించినట్లు వారు పేర్కొన్నారు. అయితే అయప్ప వెంకటేశ్వరరెడ్డి వెంట తన కుమారుడు శ్రీనివాసరెడ్డి(13) ఉన్నాడని వారు చెప్పారు. అయితే మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడానికి పెనుకొండ శాసనసభ్యులు బి.కె.పార్థసారథి, జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ కొట్టాయం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ప్రభుత్వ సాయంతో అంబులెన్స్‌లో స్వగ్రామం ఉప్పరపల్లి గ్రామానికి తీసుకొస్తున్నట్లు తోటి అయ్యప్పలు తెలియజేశారు. అదేవిధంగా అతని మరణవార్త తెలియగానే అతని బంధువులు, స్నేహితులతో గ్రామంతా విషాదంలో మునిగిపోయింది.

# 'స్టార్‌నైట్ షో' వేదికపై రజనీ, కమల్

**చెన్నై, జనవరి 6, ప్రభాతవార్త:** చలనచిత్ర పరిశ్రమలో వారిద్దరూ అసమాన నటులు. కానీ ఎవరి స్టైల్ వారిదే. ఒకరు పాత్ర కోసం ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉంటే...మరొకరు తన మేనరిజంతోనే ఆ పాత్రను రక్తి కట్టిస్తారు. వారే కమల్‌హాసన్, రజనీకాంత్. ఒకప్పుడు సినిమాల విషయంలో ఒకరిపై ఒకరు పోటీ పడిన వీరు, ఇప్పుడు రాజకీయంగా తమను తాము నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల రజనీకాంత్ తన రాజకీయ ప్రవేశంపై ప్రకటన చేసిన తర్వాత తొలిసారి ఓ వేడుకలో పాల్గొన్నారు. చెన్నైలోని నడిగర్ సంఘం మలేషియాలో ఏర్పాటు చేసిన స్టార్‌నైట్ షో'కు రజనీ, కమల్ శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి కమల్‌హాసన్‌తో కలిసి రజనీ వేదిక పంచుకున్నారు. మలేషియా వేదికగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పలువురు తమిళ నటులు కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరూ ఒకేసారి స్టేడియంకు చేరుకున్నారు. నిర్వాహకులు, అభిమానులు వారికి స్వాగతం పలికారు. తాను రాజకీయాల్లోకి రానున్నట్లు త్వరాలోనే పార్టీని స్థాపించి వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేయనున్నట్లు రజనీ ఇటీవల వెల్లడించారు. అయితే అంతకు ముందు రజనీ రాజకీయ ప్రవేశంపై కమల్ తనదైన శైలిలో విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. రాజకీయంగా రజనీకి సవాల్ విసిరే వారిలో కమల్‌హాసన్ కూడా ఒకరు కావడం గమనించవలసిన విషయం. అయితే కమల్, రజనీల మధ్య రాజకీయ పోరు తప్పదన్న నేపథ్యంలో కమల్‌కు వ్యతిరేకంగా కొన్ని హిందూ సంఘాలు ఉద్యమిస్తున్నాయి. రజనీకి కూడా వ్యతిరేకంగా సెగ రగులుతోంది. ఇటువంటి సమయంలో వీరిద్దరూ కలిసి ఓ వేడుకలో పాల్గొనడంపై పలు ఊహాగానాలు వెలువడుతున్నాయి. రాజకీయంగా ఇరువురి మధ్య చర్చలు జరగనున్నట్లు తెలుస్తోంది.

# కనువిందుచేసిన ఫల, పుష్పప్రదర్శన

## ప్రారంభించిన పుదుచ్చేరి సిఎం వి.నారాయణస్వామి

**యానాం, జనవరి 6,ప్రభాతవార్త:** యానాం జిఎంసీ బాలయోగి క్రీడామైదానాంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 19వ ఫల,పుష్పప్రదర్శన అందరినీ కనువిందు చేసింది. ఈ ప్రదర్శనను శనివారం సాయంత్రం పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి మంత్రి మల్లాడి కృష్ణారావు సమక్షంలో ప్రారంభించారు.అనంతరం ముఖ్యమంత్రి,మంత్రి మల్లాడితోపాటు మంత్రులు ఎం.కందసామి,పుదుచ్చేరి ప్రత్యేకప్రతినిధి ఎ.జాన్‌కుమార్,పుదుచ్చేరి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి అశ్వని కుమార్,ఆయా ప్రభుత్వశాఖల కార్యదర్శిలు, డైరెక్టర్‌లు తదితర ఉన్నతాధికారులు ఫల, పుష్ప ప్రదర్శనను తిలకించారు.ఈ ప్రదర్శన మంత్రులను, ఉన్నతాధికారులను ఎంతో ఆకట్టుకుంది.యానాం ప్రాంతానికి చెందిన ప్రజలతో పాటు జిల్లా,తదితర ప్రాంతాలకు చెందిన వందలాది మంది ప్రజలు సాయంత్రంనుంచి రాత్రి వరకు తిలకించారు.ఈ ప్రదర్శనలో వివిధ రకాలకు చెందిన సుమారు 25 వేల మొక్కలు కొలువుతీరాయి.రంగురంగుల పుష్పజాతి మొక్కలు,మహిళలను, ప్రకృతి ప్రేమికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అలాగే కూరగాయలు, ఫలాలు, అరిటిగెలలు, కొబ్బరిగెలలు, పలు రకాల ఆర్కిడ్స్,కూరగాయలు,పండ్లతో తయారుచేసిన వివిధరకాల ఆకృతులు సందర్శకులను కట్టిపడేశాయి.ప్రత్యేకంగా వివిధరకాల పుష్పాలతో వీణ ఆకృతిని సుందరంగా తీర్చిదిద్దారు.ఇది ఫల,పుష్పప్రదర్శనలో ఒక ప్రత్యేక ఆకర్షనగా నిలిచింది.అలాగే కాకరకాయలతో తయారు చేసిన డైనోసార్,ద్రాక్షపళ్లతో తయారుచేసిన రెండుఎద్దులతోపాటు రైతు నాగలి దున్నుతున్నట్టుగా ఉన్న ప్రతిమలు అందరినీ అబ్బురపరిచాయి. ఖాళీదారపుకండెలతో తయారుచేసిన షిప్,వివిధ పుష్పాలతో తీర్చిదిద్దినవాటర్ ఫౌంటైన్ తదితర అంశాల ప్రదర్శనలో సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.సందర్శకులు సెల్‌ఫోన్‌లో ఫొటోలు తీసుకుంటూ సందడిచేశారు.యానాం వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శివశంకర మురుగన్ ప్రదర్శనను పర్యవేక్షించారు. పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ ప్రదర్శన సోమవారం వరకు నిర్వహించనున్నారు.


యానాంలో పలపుష్ప ప్రదర్శన ప్రారంభిస్తున్న పుదుచ్చేరి సిఎం నారాయణస్వామి

**ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు:** పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి, మంత్రులు శనివారం యానాంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమాలలో పాల్గొన్నారు.తొలత భీమ్‌నగర్-యూకేవినగర్‌లో నూతనంగా నిర్మించిన కల్యాణమండపంను సిఎం నారాయణసామి మంత్రి మల్లాడి కృష్ణారావు సమక్షంలో ప్రారంభించారు. అలాగే యానాంలో ఏర్పాటు చేసిన జిఎన్ఎం నర్సింగ్ స్కూల్‌ను ప్రారంభించారు. జిప్‌మెర్ ఆసుపత్రి బ్రాంచి నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

# రాజ్‌భవన్ గౌరవాన్ని మంటగలిపారు

## గవర్నర్ భజన శాఖ, 30 లారీలను సీజ్ చేసిన కలెక్టర్‌ను సస్పెండ్ చేస్తారా?: నర్సింహన్‌పై మాజీ ఎంపి పొన్నం ఫైర్


●వారం కరీంనగర్‌లో మాట్లాడుతున్న మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

**ప్రభాతవార్త ప్రతినిధి / కరీంనగర్**

కాంగ్రెస్ డెలిగేషన్‌తో గవర్నర్ చేసిన వ్యాఖ్యలను మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తప్పుబట్టారు. ఈ అంశాలపై కూలంకుషంగా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని, ఒక దశలో గవర్నర్‌పై ఫైర్ అయ్యారు. నిబంధనలు పాటించడం లేదని తప్పుబట్టారు. శనివారం సాయంత్రం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాల్సిన గవర్నర్ రెండు రాష్ట్రాలకు భజన శాఖగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అనుకుంటున్నది నిజం చేశారు. రాజ్ భవన్ గౌరవాన్ని కాపాడాల్సిన నర్సింహన్ నైతికత ఏమిటో చెబుతారా... ఇది నా ప్రశ్న కాదు ప్రజల ప్రశ్నని సవాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే దానిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షం గవర్నర్‌ను కోరడం ఆనవాయితని, వినతి పత్రంపై ఎలాంటి విచారణ జరపకుండా వచ్చిన డెలిగేషన్‌తో అసందర్భ వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని అన్నారు. నాడు ఎన్డీ తివారీ రాసలీలల అంశంతో గవర్నర్ పదవీకి మచ్చ తీసుకు వస్తే... నర్సింహన్ అదే తరహాలో వ్యవహరించారని, ఈ ఇద్దరిని నియమించిన కాంగ్రెస్ తప్పు చేసేందని ఆయన మదన పడ్డారు. ఇక ముందు ప్రజల సమస్యలపై రాజ్ భవన్ ముందు గాడిదకు వినతి పత్రం ఇస్తామని అన్నారు. అసెంబ్లీలో లొల్లి చేసి మైకులు విరగొట్టిన హరీష్ రావుతో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించిన ఘనత మీదేనని అన్నారు. ఎన్డీఏ హయాంలో చిదంబరంను, సోనియాను పలు మార్లు కలిసిన నర్సింహన్ పదవీ కోసం నరేంద్ర మోడీ వద్ద పడిగాపులు పడుతున్నారని అన్నారు. రాజ్‌భవన్ గౌరవాన్ని మంట గలిపారని, గతంలో ఎంపీల బృందం వెళ్తే... తెలంగాణ కోసం ఎందుకు కొట్లాడుతున్నారని ప్రశ్నించే వారని, అలాంటి నర్సింహన్ ఇవ్వాళ్ల తప్పులు చేసిన వారిని వెనకేసుకు వస్తున్నారని అన్నారు. ఇసుక లారీలతో అనేక ప్రమాదాలు జరిపి మృత్యువాత పడుతుంటే నేరెళ్లలో దళితుడు మృతి చెందగా ఆయన తలపై రాసుందని కెసిఆర్, కామారెడ్డిలో విఆర్ఓ మృతి చెందితే ఆయన కాదని కెటిఆర్ అంటూ బావ హరీష్ రావు కోసం టెండర్లు మార్పించి తక్కువ ధరకు ఇసుక లోడింగ్ చేసే కాంట్రాక్టు రద్దు చేసి సిఎం రక్త సంబంధీకులకే ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. భూగర్భ జలాలు ఎండి పోవడంతో వ్యవసాయానికి నష్టం జరుగుతుండగా ఇసుక 400 కోట్ల రూపాయల లాభం వచ్చిందని కెటిఆర్ ప్రకటించడం, ప్రభుత్వం వ్యభిచార గృహం పెట్టుకోవాలని, ఇప్పటికే క్లబ్‌లు, బార్‌లు విచ్చలవిడిగా చేసి నడుపుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ డి.శంకర్, నాయకులు మేడిపల్లి సత్యం, కర్ర రాజశేఖర్ రెడ్డి, ఉయ్యాల శ్రీనివాస్, పొన్నాల సత్యం తదితరులున్నారు,

# ఆహార భద్రత చట్టం అమలు ప్రభుత్వం బాధ్యత

## రేషన్ డీలర్లకు ప్రతి క్వింటాలుపై రూ. 87 కమిషన్ అందజేయాలి

### ప్రతి గోదాం కేంద్రాల వద్ద వే బిడ్జిలు ఏర్పాటు చేయాలి: సిఎల్‌పి ఉపనేత జీవన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి / జగిత్యాల**


●వారం జగిత్యాలలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

నిరుపేద వర్గాలు ఆకలితో అలమటించకూడదని కేంద్రంలో యుపిఎ ప్రభుత్వ హయాంలో ఆహార భద్రత చట్టాన్ని అమలు చేసిందని రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని కొనసాగించి, నిరుపేద వర్గాలను ఆదుకోవాలని సిఎల్‌పి ఉపనేత జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సిఎం కెసిఆర్‌కు శనివారం లేఖ ద్వారా డిమాండ్ చేసినట్లు తెలిపారు. సందర్బంగా జగిత్యాల జిల్లాలో అయన మాట్లాడుతూ ఆహార భద్రత చట్టం అమలు చేయడంతోపాటు నిత్యవసర పంపిణి దారులకు ప్రతి క్వింటాలు పంపిణిపై రూ. 70 కమీషన్ లభించే విధంగా అందులో రూ. 35 కేంద్రం భరించుట మరియు 35 రాష్ట్ర ప్రభుత్వం భరించే విధంగా నిర్ణయించినప్పటికి తెలంగాణ రాష్ట్రంలో పంపిని దారులకు ప్రతి క్వింటాలు నిత్యవసర వస్తువుల పంపిణికీ చెల్లించాల్సిన రూ. 70లకు కేవలం 20 రూ.లు మాత్రమే లభించడంతో పంపిణికి కావాల్సిన మౌలిక సదుపాయాలు సమకూర్చు పంపిణి దారునికి ఆర్థిక భారం అవుతుందని పేర్కొన్నారు. నిత్యవసర సరుకులపై రావాల్సిన కమీషన్ లభించకపోవడంతోపాటు ప్రభుత్వం నిత్యావసర సరుకుల పంపిణీలో పారదృకత పాటించుటకు ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ సిస్టం అమలులో ఏర్పాడు ఆర్థిక వ్యాయాన్ని భర్తీ చేయుటకు కల్పించాల్సిన ప్రతి క్వింటాల్‌పై చెల్లించాల్సిన రూ. 17 కూడా చెల్లించకపోవడంతో ప్రస్తుతం ప్రతి క్వింటాలు నిత్యవసర వస్తువులు పంపిణి దారునికి లభించాల్సిన రూ. 70, 17 మొత్తం 87 రూ.ల గాను 20 రూ.లు మాత్రమే లభించకపోవడంతో ప్రతి క్వింటాల్‌పై 67 రూ.లు నష్టపోతున్నారని పేర్కొన్నారు. సరుకుల పంపిణీలో బియ్యం సరఫరాకు సంబందించి బధన్ కేంద్రంలో ఏవిదమైన తూకం యంత్రం (వే బ్రిడ్జ్) సదుపాయం లేకపోవడంతో ప్రభుత్వం కొనుగోలుకు చేరవేసిన సరుకు కేవలం బస్తాల సంఖ్యకు అనుగుణంగా మాత్రమే పరిగణలోకి తీసుకోవడంతో ప్రతి క్వింటాల్ బియ్యంపై కనీసం 2 నుండి 4 కిలోల వరకు తరుగు ఏర ్పడడంతో డీలర్‌పై భారం పడుతుందన్నారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల పంపిణి వారి కమీషన్ పెంపునకు మరియు వారి ప్రస్తుతం సరుకుల పంపిణికి కావలసిన మౌళిక సదుపాయాల కల్పనలో కలుగుతున్న ఆర్థిక భారాన్ని దృష్టిలో ఉంచుకొని వారు పలు పర్యాయాలు ప్రభుత్వ దృష్టికి వారి సమస్యలు తెలుపడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యను త్వరలోనే పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నప్పటికి ఇప్పటికి పరిష్కరించకపోవడం విడ్డూరం అన్నారు. కావున నిరుపేద వర్గాలకు నిత్యవసర వస్తువుల పంపిణీలో ప్రధాన పాత్ర పోషిస్తున్నప్పటికి పంపిణి దారులకు వారికి న్యాయంగా లభించాల్సిన కమీషన్ కేంద్ర రాష్ట్ర వాటాలు కలిపి ఇప్పుడు అందిస్తున్న క్వింటాల్‌పై రూ. 20 అందిచడమే కాకుండా 70 రూ.లు అందించే విధంగా అలాగే ఇట్టి 70 రూ.లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డనాటి నుండి ఇప్పటి వరకు బకాయిలతోపాటు చెల్లించాలని అలాగే బయోమెట్రిక్ సిస్టం అములుకు సంబందించి చెల్లించాల్సిన క్వింటాల్ కు రూ. 17 కూడాచెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టడంతోపాటు గోదాం కేంద్రంనుండి పంపిణి కేంద్రానికి చేర్చే బియ్యం ఏవిధమైన కరువు భారం పంపిణి దారులపై పడకుండా గోదాం కేంద్రాలన్నింటిలో ఆధునీక తూనికల కొరతల యంత్రం (వే బ్రిడ్జి) ఏర్పాటు చేసి పంపిణి దారులకు, తూకంతో సరుకులు అందించే చర్యలు చేపట్టాలని లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రతులను రాష్ట్ర ఆర్థిక, ఫుడ్ అండ్ సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఈటెల రాజేందర్, సివిల్ సప్లయ్ కమీషనర్ సి. ఆనంద్‌కు లేకపంపించినట్లు పేర్కొన్నారు.

# 8నుంచి 10వరకు శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం

**తిరుమల,జనవరి6 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈనెల 8వతేదీనుంచి 10వ తేదీవరకు మూడు రోజులపాటు శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవాలు నిర్వహించనున్నట్లు దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి పిఆర్ ఆనందతీర్థాచార్య తెలిపారు. మెట్లోత్సవ సంబరాలు తిరుపతిలోని రైల్వేస్టేషన్ వెనుక వున్న శ్రీగోవిందరాజస్వామి మూడవసత్రప్రాంగణంలో ప్రారంభమవుతాయి. ఈనెల8,9తేదీల్లో ఉదయం 5గంటలనుంచి 7గంటలవరకు భజనమండళ్ళతో సుప్రభాతం, ధ్యానం, సామూహిక భజనలు కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. ఉదయం 9.30గంటలనుంచి 12గంటలవరకు ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక ప్రాంతాల భజనమండళ్లలో సంకీర్తన నిర్వహిస్తారు. 10వతేదీ బుధవారం ఉదయం 4.30గంటలకు అధికార ప్రముఖులతో మెట్లపూజ అలిపిరి నుంచి ప్రారంభమవుతుంది.

## భక్తుల సేవలో టిటిడి కాల్‌సెంటర్, రౌండ్‌దిక్లాక్ విధానంలో పనివేళలు

**తిరుమల,జనవరి 6, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచం నలుమూలల నుంచి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు 24గంటలూ రౌండ్‌దిక్లాక్ విధానంలోటిటిడి కాల్‌సెంటర్ అందుబాటులో వుంది. తిరుపతిలోని టిటిడి పరిపాలనాభవనంలో ఈ కాల్‌సెంటర్ భక్తులకు అందుబాటులో వుంటూ అవసరమైన సమాచారాన్ని అందిస్తోంది. భక్తులు శ్రీవారి ఆలయం, ఇతర విభాగాలకు సంబంధించిన సమాచారాన్ని ఫోన్‌ద్వారా, ఈ మెయిల్‌ద్వారా సంప్రదించి తెలుసుకునేలా ఏర్పాట్లుచేశారు. కాల్‌సెంటర్‌లో ల్యాండ్‌లైన్లు, టోల్‌ఫ్రీనెంబర్లు, వాట్స్‌యాప్‌నెంబర్,ఈ మెయిల్ ఐడి అందుబాటులో వున్నాయి.

-ల్యాండ్‌లైన్ నంబర్లు: 0877-2233333,2277777, -టోల్‌ఫ్రీనెంబర్లు: 18004254141, 1800425333333, వాట్స్‌యాప్ నంబర్ : 9399399399, ఇ మెయిల్: హెల్ప్‌డెస్క్ అట్‌దిరేట్‌ఆఫ్ తిరుమల.ఆర్గ్

# 24న సప్తవాహనాలపై సప్తగిరీశుడు

**తిరుమల,జనవరి 6 ప్రభాతవార్తప్రతినిధి:** సూర్యజయంతిని పురస్కరించుకుని ఈనెల 24వతేదీ బుధవారం తిరుమలలో అత్యంతవైభవంగా రథ సప్తమి వేడుకలు జరుగుతాయి. ఆ రోజు సర్వాలంకారభూషితుడైన శ్రీమలయప్పస్వామి సప్తవాహనాలపై ఒకేరోజు తిరుమాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహిస్తాడు. సాధారణంగా 9 రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో స్వామివారు రోజుకు రెండువాహనాల్లో 16వాహనాలపై ఊరేగడం ఆనవాయితీ. అయితే ఒకేరోజు స్వామివారు రథసప్తమి రోజు 7వాహనాలపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహిస్తారు. రథసప్తమిరోజు ఏడుప్రధాన వాహనాలపై స్వామివారు ఊరేగేకారణంగా ఒకరోజు బ్రహ్మోత్సవాలు, ఉపబ్రహ్మోత్సవాలని వ్యవహరిస్తారు.

**ఆర్జితసేవలు రద్దు:** 24వతేదీ బుధవారం రథసప్తమి సందర్భంగా టిటిడి శ్రీవారి ఆలయంలో జరిగే ఆర్జితసేవలు సహస్రకళశాభిషేకం, కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ,వసంతోత్సవం, సహస్రదీపాలంకారసేవలను రద్దుచేసింది. అయితే సుప్రభాతం,తోమాల,అర్చనలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

**వాహనసేవల వివరాలు:** ఉదయం 5.30-8గం: సూర్యప్రభవాహనం, ఉదయం 9-10గం: చిన్నశేషవాహనం, ఉదయం 11-12గం: గరుడ వాహనం, మధ్యాహ్నం 1-2గం: హనుమంత వాహనం, మధ్యాహ్నం 2-3గం: చక్రస్నానం, సాయంత్రం 4-5గం: కల్పవృక్షవాహనం, సాయంత్రం 6-7గం: సర్వభూపాల వాహనం, రాత్రి 8-9గం: చంద్రప్రభవాహనం

## బాక్సింగ్ పోటీల్లో పాల్గొనలేను: మేరీ కోమ్


మేరీ కోమ్

**న్యూఢిల్లీ:** ఐదు సార్లు ప్రపంచ చాంపియన్ షిప్ విజేత మేరీ కోమ్ జాతీయ ఎలైట్ మహిళల బాక్సింగ్ చాంపియన్ షిప్‌లలో పాల్గొనలేదట. ప్రాక్టీస్ సెషన్‌లో ఆమెకు కలిగిన గాయమే ఇందుకు కారణమని ఆమె వివరించింది. ఆదివారం నుంచి మొదలు కాబోతున్న ఈ చాంపియన్ షిప్ వారం రోజులపాటు జరగనుంది. ఈ పోటీలు కామన్వెల్త్, ఆసియా క్రీడలకు సెలక్షన్ ట్రయల్స్‌గా భావిస్తున్నారు. సరితాదేవి, సర్జుబాలా సహా మొత్తం 300మందికిపైగా ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. కాగా, ఇప్పటికీ 36 మంది వరకు వ్యక్తిగతంగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ప్రపంచ మహిళల యూత్ చాంపి యన్‌షిప్ స్వర్ణ పతక విజేత శశి చోప్రా సైతం ఈ పోటీల్లో పాల్గొంటున్న నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇది నాకు సీనియర్ లెవల్స్‌లో మొదటి గేమ్. అందుకే కొంచెం బెరుకుగా ఉంది. కానీ,నేను ఎలైట్ లెవల్ గెలవగలననే నమ్మకంగానూ ఉందంటూ అభిప్రాయపడింది. మేరీ కోమ్ బాక్సింగ్ పరిశీలకురాలి పదవికి రాజీ నామా చేసి మళ్లీ క్రీడాకారిణిగా అడుగుపెట్టిన విషయం విధితమే. పరస్పర విరుద్ధ ప్రయోజనాల వివాదం నెలకొనడంతోనే మేరీ కోమ్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం కెరీర్ కొన సాగుతున్న క్రీడాకారులు ఎవరైనా ఇలాంటి పద వుల్లో ఉండకూడదన్న కేంద్ర క్రీడల మంత్రి రాజ్య వర్ధన్ సింగ్ రాథోడ్ ఆదేశాలతో మేరీ కోమ్ రాజీ నామా చేసినట్లు ప్రకటించింది.

## సింగపూర్‌లోనూ ధోనీ అకాడెమీ

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ మాజీ సారథి ధోని దుబాయ్ ఒక్కటే కాదు సింగపూర్‌లో కూడా పాగా వేసేందుకు సిద్ధమయ్యాడు. ఇటీవలే మహేంద్రసింగ్ ధోనీ దుబాయ్‌లో తన పేరిట క్రికెట్ అకాడమీని ప్రారంభించాడు. ఇప్పుడు దాంతో పాటుగా రెండో క్రికెట్ అకాడమీని సింగపూర్‌లో ప్రారంభించబోతున్నాడు. ఇందుకు ఇప్పటికే రంగం సిద్ధమైంది. సింగపూర్‌లోని సెయింట్ పాట్రిక్స్ పాఠశాలలో ఈనెల 20న ధోని అకా డమీని ప్రారం భించనున్నాడు. సింగపూర్‌కు చెం దిన ఇద్దరు క్రికెటర్లు చేతన్ సూర్యవంశీ, చమిందా రువాన్, సింగపూర్ మహిళల క్రికెట్ జట్టు సారథి జికె దివియాతో కలిపి ధోని ఈ ప్రాజెక్టు కోసం కలిసి పని చేస్తున్నాడు. 13 దేశాల్లో ధోని క్రికెట్ అకాడమీలను ప్రారంబించేందుకు అకాడమియా 7తో ఒప్పందం చేసుకున్నాడు. ఆసియాలో ఆర్కా స్పోర్ట్స్‌తో కలిసి ధోని 12 అకాడమీలను ప్రారంభించనున్నాడు. ఈ సందర్భంగా ధోని మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదలలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయి. నాయకత్వ లక్షణాలు, శరీర


మహేంద్రసింగ్ ధోనీ

దృఢత్వం వంటివి క్రీడల ద్వారా అలవడతాయి. ప్రతి చిన్నారి ఔట్ డోర్ గేమ్స్ ఆడాలి. ఎంఎస్ ధోని క్రికెట్ అకాడమీ ద్వారా చిన్నారుల్లో క్రికెట్ ప్రతిభను వెలికితీ యడానికే కాకుండా వారు క్రీడల ద్వారా జీవితంలో విజేతగా నిలిచేందుకు దోహద పడుతోందని ధోనీ తెలిపాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికాతో జరుగుతున్న భారత్ వర్సెస్ దక్షణాఫ్రికా తొలి టెస్టులో పాల్గొంటున్న ధోనీ ఇన్ని వ్యవహారాలను ఎలా చక్కబెడుతున్నాడో మరి..

## బిసిసిఐపై పాక్ క్రికెటర్ల ప్రశంసల వర్షం



**లాహోర్:** బిసిసిఐపై ప్రశంసల వర్షం కురుస్తోంది. అది ఎక్కడ నుంచో కాదు ప్రత్యర్థి దేశం పాకిస్తాన్ నుంచి మాజీ క్రికెటర్లు తెగపొగిడేస్తున్నారు. పాకిస్థాన్ మాజీ క్రికెటర్లు సల్మాన్ భట్, కమ్రాన్ అక్మల్ బిసిసిఐపై ప్రశంసల వర్షం కురిపించారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు సెలక్టర్లు చూసి నేర్చుకోవాలని కోరారు. ఆటగాళ్లకు వీలైనన్ని ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆటగాళ్ల ఆటతీరును విశ్లేషిస్తూ ఒకప్పుడు రోహిత్ శర్మ సగటు 25-30 మధ్య ఉండేది. బిసిసిఐ సెలెక్టర్లు రోహిత్ ఆడేందుకు వీలైనన్ని ఎక్కువ అవకాశాలు కల్పించారు. దీంతో అతడు ఇప్పుడు ప్రపంచ అగ్రశ్రేణి ఆటగాళ్లలో ఒకడిలా తయారయ్యాడు. దేశవాళీ క్రికెట్‌లో రాణించిన వాళ్లకు బిసిసిఐ అవకాశాలు కల్పిస్తోంది. దేశవాళీ క్రికెట్‌లో ఆడితే ఆటగాళ్లకు ఆత్మ విశ్వాసం పెరుగుతోంది. వీలైనంత ఎక్కువ సమయం వారు క్రీజులో ఉండగలరు. అందుకే ఆ దేశ ఆటగాళ్లు అద్భుత ప్రదర్శన చేయగలుగుతున్నారు. మన బోర్డు సెలక్టర్లు అలాగే చేయాలి. వారిని చూసి నేర్చుకో వాలని వారు అన్నారు. అయితే రెండ్రోజుల ముం దు పాక్ కోచ్ జావేద్ భారత్ అంత గొప్పేమి కాదన్నట్లు మాట్లాడాడు. భారత్‌తో మ్యాచ్‌లు ఆడకపోతే పాక్ క్రికెట్ ఏమి చచ్చిపోదు. భారత్ మనతో ఆడాలను కోవట్లేదు. ఇరు దేశాల 10 ఏళ్ల నుంచి ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదు. అయితే ఏంటి? మన క్రికెట్ ఏమీ చచ్చిపోలేదు కదాని అతను ఘాటుగా విమర్శించారు.

## 4లక్షలు ఇచ్చి మూడు మ్యాచ్‌ల వరకు కనిపించకు

న్యూఢిల్లీ: జట్టు కోచ్ అయినంత మాత్రాన తన ఇష్టం వచ్చినట్లు చేస్తే సరిపోతుందా. మరి అంత తలబిరుసు పనికి రాదనుకున్నారో ఏమో, తీసి పక్కన పడేశారు. అక్కడితో ఆగలేదు నాలుగు లక్షలు జరిమానా కూడా కట్టాలంటూ శిక్ష వేయించారు. చెన్నైయిన్ ఎఫ్‌సి జట్టు ప్రధాన కోచ్ ప్రస్తుతం ఇండియన్ సూపర్ లీగ్ యాజమాన్యంతో చివాట్లు తింటున్నారు. ఐఎస్ఎల్ (ఇండియన్ సూపర్ లీగ్) ఇచ్చిన నివేదిక ప్రకారం జట్టు అధికార ప్రతినిధులతో అసభ్య ప్రవర్తన చేసినందుకుగాను ఆర్టికల్ 50 ప్రకారం, ఆటలో సరైన తీరు ప్రదర్శన చూపించకపోవడంవల్ల ఆర్టికల్ 58 ప్రకారం మూడు మ్యాచ్‌ల వరకు బహిష్కరించారు. దీంతో పాటు నాలుగు లక్షల జరిమానా కూడా విధించారు. డిసెంబర్ 28న జంషెడ్ పూర్ ఎఫ్‌సితో చెన్నై ఎఫ్‌సి తలపడింది. కాగా ఈమ్యాచ్‌లో


కోచ్ జాన్ గ్రెగరీ


చెన్నైయిన్ ఎఫ్‌సి విజయం సాధించినప్పటికీ ఇరు జట్ల మధ్య కాస్త వివాదం చెలరేగింది. ఈ వివాదానికి పెద్దదవడానికి ప్రధాన కారణం కోచ్ జాన్ గ్రెగరీయేనని నిర్ధారించిన యాజమాన్యం ఇంత కఠిన నిర్ణయం తీసుకోకతప్పలేదు.

## అయ్యో పాపం...జయసూర్య
# కర్ర లేనిదే కాలు కదపలేడు

**ప్రభాతవార్త, స్పోర్ట్స్ ప్రతినిధి:** శ్రీలంక మాజీ క్రికెటర్ జయసూర్య ఎన్నో పరుగులను చేసిన అంతర్జాతీయ క్రికెటర్. అలాంటి వ్యక్తి ఇప్పుడు నడవలేకపోతున్నాడు. కర్రలను ఊతంగా తీసుకుని దైనందిక కార్యాకలాపాలు సాగిస్తున్నాడు. ఒకానొక సమయంలో అంతర్జాతీయ క్రికెట్‌లో బౌలర్లకు చుక్కలు చూపించిన జయసూర్య ఇప్పుడు అనారోగ్యంతో ఎవరూ ఊహించని రీతిలో బాదపడుతున్నారు. మోకాలి గాయం కారణంగా జయసూర్య నడవలేని స్థితిలో ఉన్నాడు. స్ట్రెచర్స్ లేనిదే జయసూర్య అడుగులు వేయలేని పరిస్థితి.

ఈ క్రమంలో చికిత్స నిమిత్తం జయసూర్య త్వరలో ఆస్ట్రేలియా వెళ్లనున్నాడు. మెల్‌బోర్న్‌లో ఆయన మోకాలికి ఆపరేషన్ చేయించుకోవాల్సిందే వైద్యులు చెప్పడంతో ఆయన ఆస్ట్రేలియా వెళ్లే ప్రయత్నంలో ఉన్నాడు. శస్త్రచికిత్స అనంతరం జయసూర్య కోలుకోవడానికి కనీసం నెలరోజుల సమయం పడుతుందని అప్పటి వరకు ఆయన డాక్టర్ల పర్యవేక్షణలో ఉండ నున్నారు. శ్రీలంక క్రికెట్‌లో అత్యంత సక్సెస్‌ఫుల్ ఆటగాడైన జయసూర్య...తన కెరీర్‌లో ఎన్నో విజయాలు అందుకున్నాడు. టెస్టుల్లో 6973 పరు గులు, 98 వికెట్లతో ఆల్ రౌండ్ ప్రదర్శన కన బర్చిన జయసూర్య వన్డేల్లో 13430 పరుగులు, 323 వికెట్లు పడగొట్టాడు. టీ20ల్లో అతను 629 పరుగులు చేసి 19 వికెట్లు తీసుకున్నాడు. 1996లో శ్రీలంక వరల్డ్ కప్ గెలవడంలో జయసూర్య కీలక పాత్ర వహించాడు. శ్రీలంక క్రికెట్ బోర్డుకు జయసూర్య రెండు సార్లు సెలెక్షన్ కమిటీ ఛైర్మన్‌గా కొనసాగాడు. అయితే 2017లో సౌతాఫ్రికా, భారత్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో లంక జట్టు పేలవమైన ప్రదర్శన కనబరచడంతో జయసూర్య సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ పదవికి గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే.




జయసూర్య

# భువనేశ్వర్ అండగా
# చెలరేగిన హార్దిక్ పాండ్యా

### పాండ్యా శతకం మిస్...భారత్ 209 ఆలౌట్.. రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 65/2

**కేప్ టౌన్:** దక్షిణాఫ్రికా-భారత్ తొలి టెస్టు రసవత్తరంగా సాగుతోంది. రెండో రోజు, శనివారం 28/3 ఓవర్ నైట్ స్కోరుతో ఆట ప్రారంభించిన భారత్ 208 పరుగులకు ఆలౌటైంది. హార్థిక్ పాండ్యా (93) అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. దూకుడుగా ఆడుతూ వరుసగ బౌండరీలు బాదేశాడు. అతడికి భువనేశ్వర్ కుమార్ (25) అండగా నిలిచాడు. వీరిద్దరూ 99 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. 77పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన ఆతిథ్య జట్టు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్ల నష్టానికి 65 పరుగులు చేసింది. మర్క్రమ్ (34), ఎల్గర్(25)రాణించారు. హాషీమ్‌ఆమ్లా(4 బ్యాటింగ్), రబాడ (2 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.

**భారత్ పరువు నిలిపిన పాండ్యా:** దక్షిణాఫ్రికా గడ్డపై యువ హిట్టర్ హార్థిక్ పాండ్యా భారత్ పరువు నిలిపాడు. కేప్‌టౌన్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో ఒకానొక దశలో వంద పరుగుల లోపే కుప్పకూలేలా కనిపించిన భారత జట్టు హార్థిక్ పాండ్యా (95బంతుల్లో 14ఫోర్లు, ఒక సిక్సర్‌తో 93 పరుగులు)కీలక ఇన్నింగ్స్ ఆడటంతో తొలి ఇన్నింగ్స్‌లో 209 పరుగులకి ఆలౌటైంది. సఫారీ బౌలర్లు ఫిలాండర్ (3/33), రబాడ (3/34), స్టెయిన్ (2/51), మోర్నీ మోర్కెల్ (2/57) క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో టీమిండియా 92/7తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో


హార్దిక్ పాండ్యా

టెయిలెండర్ భువనేశ్వర్ కుమార్ (86 బంతుల్లో 4ఫోర్లతో 25 పరుగులు)తో కలిసి 8వ వికెట్‌కి 99 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి హార్థిక్ పాండ్యా భారత్‌కు మెరుగైన స్కోరు అందించాడు. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 286 పరుగులకి



ఆలౌటై ఉండటంతో భారత్ ఇంకా 77 పరుగులు వెనుకబడి ఉంది. ఆటలో రెండో రోజైన శనివారం 28/3తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన టీమిండియాకి ఆదిలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రహానె స్థానంలో జట్టులోకి వచ్చిన రోహిత్ శర్మ (11)పేలవరీతిలో రబాడ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అయితే, మరో ఎండ్‌లో చతేశ్వర్ పుజారా (92 బంతుల్లో 5ఫోర్లతో 26పరుగులు) క్రీజులో పాతుకపోయినా పరుగులు మాత్రం రాబట్టలేక పోయాడు. లంచ్‌విరామం వరకు అశ్విన్(12) తో కలిసి భాంత్ ఇన్నింగ్స్‌ని నడిపించిన పుజారా బ్రేక్ అనంతరం తొలి బంతికే ఔటైపోయాడు. కొద్ది సేపటికే అశ్విన్, సాహా (0)కూడా పెవిలియన్ బాట పట్టడంతో భారత్92/7తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో హార్థిక్ పాండ్యా సమ యోచిత ఇన్నింగ్స్ ఆడాడు. అతనికి భువనేశ్వర్ కుమార్ చక్కటి సహకారం అందించాడు. పరుగు ఖాతా తెరవడానికి 34 బంతులు ఆడిన భువీ తర్వా త చక్కటి డిఫెన్స్‌తో ఆకట్టుకున్నాడు. అయితే, జట్టు స్కోరు 191 వద్ద భువీ ఔట వగా, శతకానికి చేరువైన హార్థిక్ పాండ్యా అప్పర్ కట్ కొట్టే ప్రయత్నంలో జట్టు స్కోరు 199 వద్ద వికెట్ చేజార్చుకున్నాడు. చివర్లో బుమ్రా (2), షమీ (4) కాసేపు సఫారీ బౌలర్లని ప్రతిఘటించే ప్రయత్నం చేశారు.

## యాషెస్ టెస్టు సిరీస్‌లో ఆసీస్ ఆధిక్యం

**సిడ్నీ:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా తిరుగులేని ప్రదర్శనను ఐదో టెస్టులోనూ కొనసాగిస్తోంది. ఉస్మాన్ ఖవాజా (381 బంతుల్లో 18ఫోర్లు, ఒక సిక్సర్‌తో 171 పరుగులు) భారీ శతకానికి తోడు షాన్ మార్ష్(207 బంతుల్లో 10ఫోర్లతో 98 బ్యాటింగ్), కెప్టెన్ స్టీవ్ స్మిత్ (158 బంతుల్లో 5ఫోర్లతో 83 పరుగులు), మిచెల్ మార్ష్ (87 బంతుల్లో 9ఫోర్లు, 2 సిక్స్‌లతో 63 బ్యాటింగ్) అర్థశతకాలు బాదడంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 479/4తో మెరుగైన స్థితిలో నిలిచింది. అంతకుముందు ఇంగ్లాండ్‌జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 346 పరుగులకు ఆలౌట వ్వడంతో ప్రస్తుతం ఆసీస్ 133 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. ఆటలో మూడో రోజైన శనివారం 193/2 తో తొలి ఇన్నింగ్స్‌ని కొనసాగించిన ఆస్ట్రేలియా జట్టు పూర్తిస్థాయిలో ఇంగ్లాండ్ బౌలర్లపై ఆధిపత్యం చెలాయించింది. ఓవర్ నైట్ వ్యక్తిగత స్కోరు 91నుంచి బ్యాటింగ్ కొనసాగించిన ఖవాజా కెప్టెన్ స్మిత్‌తో కలిసి బౌండరీల మోత మోగించాడు. మధ్యలో స్మిత్ వికెట్ చేజార్చుకున్నా ఖవాజా మాత్రం పేసర్లు, స్పిన్నర్లు అని తేడా లేకుండా దూకుడుగా ఆడటంతో ఆసీస్‌స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఖవాజా ఔట్ అనంతరం షాన్‌మార్ష్, మిచెల్‌మార్ష్ జోడి అజేయ శతక భాగస్వామ్యంతో మూడోరోజు ఆటని ముగించారు.



## మీ బహుమతులు వద్దు...తీసుకోండి



**రోహతక్:** గత ఏడాది నవంబర్‌లో జరిగిన నేషనల్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో గెలిచిన వారికి హరియాణా ప్రభుత్వం ఆవులను బహుమతులుగా ఇచ్చిన విషయం తెలిసిందే. ఆరుగురు మహిళా బాక్సింగ్ విజేతలకు ఈ బహుమతులు అం దాయి. అయితే, ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన బహు మతులు ముగ్గురు బాక్సర్లు వెనక్కి ఇచ్చేశారు. ఆవులు పాలు ఇవ్వడం లేదని, పైగా అవి కొమ్ములతో దాడి చేస్తున్నాయని మహిళా బాక్సర్లు అంటున్నారు. మా అమ్మ ఐదు రోజుల పాటు ఆవుకు సేవ చేసింది. కానీ అవి పాలు ఇవ్వలేదు. పైగా మా అమ్మని మూడుసార్లు కాళ్లతో తన్నాయి. దీంతో ఆమె తీవ్రంగా గాయాలపాలైంది. అందుకే వాటిని వెంటనే తిరిగి ఇచ్చే స్తున్నా. మాకు ఉన్న గేదెలతో మేము సంతోషంగా ఉన్నామని రోహ తక్‌కు చెందిన బాక్సర్ జ్యోతి గులియా చెప్పు కొచ్చాడు. గతేడాది నవంబర్ 19 నుంచి 26 వర కు గువాహటి జరిగిన నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో జ్యోతి విజే తగా నిలిచింది. నీతు గంఘాస్, భివానీకి చెందిన శశికుమార్, హిసార్‌కు చెందిన జ్యోతి, శశి చోప్రా తమ తమ విభాగాల్లో స్వర్ణపతకాలను గెలు చుకున్నారు. వీరిలో జ్యోతి, నీతు, సాక్షి తమకు హరియానా ప్రభుత్వం బహుమతులుగా ఇచ్చిన ఆవులను వెనక్కి తిరిగి ఇచ్చేశారు. ఆఆవులు పాలు ఇవ్వడం లేదని, వాటి కొమ్ములతో తమ కుటుంబసభ్యులను గాయపరు స్తున్నాయని వారు ఫిర్యాదు చేస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.